RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్ epaper.telanganapatrika.in

తెలంగాణ తల్లి

## తెలంగాణ ప్రయోజానాలపై రాజీపడం

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**హైదరాబాద్,జూలై4:** నాడైనా నేడైనా తెలంగాణ ప్రయోజనాల ముందు పదవులు బీఆర్ఎస్‌కు తృణప్రాయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బనకచర్లతో ఏపీ అప్పనంగా నీళ్ళు దోచుకుపోతా అంటే చూస్తూ ఊరుకోం అని ఆయన హెచ్చరించారు. పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20 ఏళ్ల క్రితం ఇదే రోజున మంత్రి పదవులకు రాజీనామాలు చేశాం. కేసీఆర్ ఆదేశానుసారం.. ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ నీటి హక్కుల కోసం పదవులను గడ్డి పోచలుగా భావించి వదులుకున్నం. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి : 17 సంచిక : 78 శనివారం , జూలై 05 , 2025 , పేజీలు -20 వెల : 5/-

## కేంద్రంలో అధికారంలోకి వస్తాం..

# దేశాన్ని రక్షిస్తాం

- అబద్ధాల ప్రచారంలో మోడీ సిద్ధహస్తుడు
- విదేశీలు చుట్టే మోడీకి..మణిపూర్ వెళ్లే తీరిక లేదు
- తెలంగాణకు 11 ఏళ్లలో చేసింది శూన్యం
- కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో ఖర్గే విమర్శలు



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక** :తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. దేశరక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు. విదేశాలు తిరుగుతున్న మోడీ, మణిపూర్‌కు మాత్రం ఇప్పటి వరకు వెళ్లలేదని అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్దాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్ళు ఈ దేశానికి, తెలంగాణకు చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి మిగతా 2లో...

## రైతు సంక్షేమంపై

# చర్చిద్దాం రండి



- ఢిల్లీలో ఉండే మోడీ...గల్లీలో ఉండే కెడీ అయినా చర్చకు సిద్ధం
- కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత తమదే
- ఎల్బీ స్టేడియం సామాజిక సదస్సులో సిఎం రేవంత్

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణమాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది కాదని నిరూపించగలరా అని సవాల్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ మిగతా 2లో...

## పాశమైలారంలో లెక్క తేలన మృతుల సంఖ్య

- జాడ తెలియని మరో 9మంది కార్మికులు
- ఆందోళనలో కుటుంబ సభ్యులు



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** పాశమైలారం సిగాచీ పరిశ్రమలో పేలుడు జరిగి 5 రోజులు గడుస్తున్నా మృతుల సంఖ్యపై సందిగ్ధత వీడటం లేదు. శిథిలాల తొలగింపు పూర్తికావొస్తున్నా.. మిగతా 2లో...



## నిలకడగా కెసిఆర్ ఆరోగ్యం

- అత్యుత్తమ వైద్యం అందించాలని సిఎం ఆదేశం

భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్వల్ప అనారోగ్యంతో సోమాజీగూడలోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

వివరాలు 2లో

## హైదరాబాద్‌లో మాజీ సెం రోశయ్య విగ్రహం

- లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే



వివరాలు 2లో




## ఈద్గాను వివాదాస్పద నిర్మాణంగా గుర్తించలేం

- శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై హైకోర్టు కీలక నిర్ణయం

**ప్రయాగ్‌రాజ్,జులై 4:** మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై అలహాబాద్ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ఆ జన్మభూమిలో షాహి ఈద్గా మసీదును భవిష్యత్తులో వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలంటూ దాఖలైన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు కొట్టివేసింది. ఈ మసీదును భవిష్యత్తులో మిగతా 2లో...




## రోశయ్య అరుదైన

# రాజకీయ వేత్త

- బడ్జెట్ సర్దుబాటులో ఆయనది అందెవేసిన చేయి
- 16సార్లు బడ్జెట్ సమర్పించిన ఘనత రోశయ్యది
- రోశయ్య జయంతి వేడుకల్లో స్పీకర్ ప్రసాద్ కుమార్

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** దేశంలో ఒక రాష్ట్ర ఆర్థికమంత్రిగా అత్యధికంగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యదని స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. అప్పులు చేయకుండా ఉన్నంతలో బ్జడెట్ ను సర్దుబాటు చేయడంలో రోశయ్యది అందెవేసిన చెయ్యని అన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధుల కొరత లేకుండా సర్దుబాటు చేసిన ఘనత రోశయ్య గారిదని అన్నారు. నిండైన తెలుగు తనానికి ప్రతిరూపం రోశయ్య అని,. పంచెకట్టు, భుజంపై పై పంచెతో ఆకట్టుకునే ఆహార్యం రోశయ్యదని అన్నారు. స్వర్గీయ కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆద్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన సభలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, మిగతా 2లో...




## సిబిల్ స్కోర్‌పై ఆర్బీఐ కీలక నిర్ణయం..!

వివరాలు 2లో



## గ్రూపులు కడితే

# సహించబోము

- మీనాక్షితో అంతా సమన్వయం చేసుకోవాలి
- పార్టీ వ్యవహారాలపై బయట మాట్లాడరాదు
- కాంగ్రెస్ నేతలకు మల్లికార్జున ఖర్గే హెచ్చరిక
- మంత్రుల సమన్వయ లోపంపై సిఎం అసహనం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపైనా నేతల చర్చ
- టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో వాడీవేడీగా చర్చ

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :**పార్టీలో అందరూ ఐక్యంగా ముందుకెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. కొత్తపాత తేడా వద్దని.. త్వరలో అన్ని కమిటీల నియామకం పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక ఎన్నికలపై గాంధీభవన్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమైంది. తొలుత పాశమైలారం ఘటనపై నేతలు సంతాపం తెలిపారు. అనంతరం బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చేపట్టిన చర్యలపై చర్చించారు. జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమాలపై సమాలోచనలు చేశారు. మిగతా 2లో...

## ఖమ్మం-వరంగల్ రహదారిపై ఘోర ప్రమాదం

- రెండు లారీలు ఢీకొని మంటల్లో ముగ్గురు దహనం

**మహబూబాబాద్,జూలై4 :** ఖమ్మం - వరంగల్ హైవేపై శుక్రవారం తెల్లవారుజామున జరిగి న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మరిపెడ శివా రు కుడియాతండా వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో లారీ క్యాబిన్‌లో ఒక్కసారిగా మిగతా 2లో...

## ఆగస్టు 21 నుంచి పార్లమెంట్

# సమావేశాలు

- నెలరోజులపాటు జరుగనున్న వర్షాకాల భేటీ



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఆగస్టు 21 వరకు నెల రోజుల పాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల షెడ్యూల్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దిన వేడుకలు ఉన్నందున 13, 14 తేదీల్లో సమావేశాలు ఉండవని తెలిపారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రవాద దాడిపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన మిగతా 2లో...




## ఆపరేషన్ సిందూర్...

# ముగ్గురితో యుద్ధం

- ఒక సరిహద్దు ఇద్దరు శత్రువులు
- పాక్‌కు మద్దతుగా చైనా, టర్కీల సాయం
- భారత్ బలగాల సమిష్టి విజయం ఇది
- డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్

వివరాలు 2లో

## తెలంగాణలో ఆ ముగ్గురు బిజెపి నేతలు డిఫరెంట్ మూడ్‌లో ఉన్నారట

- నేను ఫ్లవర్ కాదు ఫైర్ అంటున్న ఒక నేత
- ఇంకా ఏం చేస్తే పార్టీ గుర్తిస్తుంది అంటూ ఆవేదన చెందుతున్న మరో నేత
- నేనెందుకు అధ్యక్ష పదవికి అర్హుడిని కాదు అంటున్న మరో నేత



**తెలంగాణ పత్రిక బ్యూరో, హైదరాబాద్**
పదవి దక్కిందనే ఆనందం ఒకరిది. ఇంకొకాయనది అసంతృప్తి రాగం. అధ్యక్ష పోస్ట్ దక్కకపోవడంతో మరో నేత సైలెంట్ మోడ్.ఆ ముగ్గురు బిజెపి నేతలు డిఫరెంట్ మూడ్‌లో ఉన్నారట.ఇంతకు సంబరాలు చేసుకుంటున్న నేత ఎవరు? రచ్చ చేస్తున్న మరో నేత రూటెటు? మిగతా 2లో...

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



(మొదటి పేజీ తరువాయి)

# రోశయ్య అరుదైన రాజకీయ వేత్త

కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు, వైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సభా వేదికపై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని ప్రముఖులు సన్మానించారు. .ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషం. గొప్ప రాజకీయ నేతకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులకు నా అభినందనలు తెలుపుతున్నానని అన్నారు అదేవిధంగా ఈరోజు వారి విగ్రహాన్ని నెలకొల్పి ఆవిష్కరించడం ద్వారా రోశయ్య గారి గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు వారి తెలియజేయడం జరిగిందన్నారు. ఇక వాక్పటిమ, వాగ్దాటి, చతురతలో రోశయ్య గారితో ఇంకొకరిని పోల్చలేం. కాంగ్రెస్ ప్రభుత్వంలో గవర్నర్ గా నియామకం అయ్యి బిజేపి ప్రభుత్వంలో కూడా కొనసాగిన అరుదైన వ్యక్తులలో రోశయ్య గారు ఒకరు. రాజకీయ విభేదాలు ఉండవచ్చు కానీ వ్యక్తిగతంగా అందరికీ అజాత శత్రువు రోశయ్య గారని అన్నారు. రోశయ్య గారిది మన తెలంగాణ ప్రాంతం కాకపోయినా వారిని మనం గౌరవించడానికి కారణం మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయం ప్రకారం వారి పెద్దరికానికి గౌరవం ఇవ్వడమేనని అన్నారు. రోశయ్య గారు శాసనసభలో మాట్లాడుతుంటే స్వపక్షంతో పాటుగా విపక్షాలు కూడా ఏకాగ్రతతో వినేవాళ్ళు. యువ, నూతన శాసన సభ్యులకు రోశయ్య గారి ప్రసంగం ఒక పుస్తకం. 2008 ఉప
ఎన్నికలలో నేను మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికై అసెంబ్లీకి వచ్చినప్పుడు సమావేశాలో రోశయ్య గారి ప్రసంగాలను ప్రత్యేక్షంగా వినే భాగ్యం కలిగింది, వారి ప్రసంగాలకు నేను అభిమానిని.వారి నుండి నేను ఎన్నో విషయాలను నేర్చుకున్నాను. నేటి యువ రాజకీయ నాయకులు రోశయ్య గారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచిస్తున్నానని గడ్డం ప్రసాద్ అన్నారు.

# హైదరాబాద్‌లో మాజీ సెం రోశయ్య విగ్రహం

## లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గేం

**హైదరాబాద్,జూలై4:** నగరంలోని లక్డీకాపూల్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ మరణం తరవాత ఆయన సిఎంగా పనిచేశారు. తరవాత తమిళనాడు గవర్నర్‌గా వెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యకర్తలు కూడా భారీగా తరలివచ్చారు.

# ఆగస్టు 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

చేసింది. ఈ సమావేశాల్లోనే బీమా సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశముంది. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచుతున్నట్లు తెలుస్తోంది. బిల్లు ముసాయిదా సిద్ధంగా ఉంది. పహల్గాం ఉగ్రదాడి, ఆ తరువాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్-పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కూడా ఈ సందర్భంగా చర్చించాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో వర్షాకాలపు సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశముంది.

# పాశమైలారంలో లెక్క తేలన మృతుల సంఖ్య

గల్లంతైన వారి ఆచూకీ లభించకపోవడంతో బాధిత కార్మిక కుటుంబాల్లో రోదనలు మిన్నంటు తున్నాయి. ఈ దుర్ఘటనలో మొత్తం 40 మంది ప్రాణాలు కోల్పోగా.. 9 మంది ఆచూకీ గల్లంతైనట్టు-గా యాజమాన్యం ప్రకటించింది. దుర్ఘటన జరిగిన ప్రాంతంలో శిథిలాల ఏరివేత దాదాపుగా పూర్తికావచ్చింది. అణువణువూ జల్లెడ పట్టినప్పటికీ 9 మంది కార్మికుల జాడలు ఇంకా తెలియడంలేదు. ప్రమాదంలో గల్లంతైన వారి సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని తెలంగాణ రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు నేతృత్వంలోని కమిటీ- గుర్తించినట్లు- సమాచారం. దీంతో బాధిత కుటు-ంబాల్లో ఆగ్రహావేశాలు మిన్నంటాయి. ఈ క్రమంలోనే ఇలా భవనంలో బాధిత కుటుంబాలతో సీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మా పరిస్థితి ఏంటని.. తమవారిపై ఆశలు వదులు కోవాల్సిందే నా అంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆయనను నిలదీశారు. చాలామంది కాలిపోయినట్టు-గా గుర్తించాం. కచ్చితంగా అందరికీ న్యాయం చేస్తామంటూ సీఎస్ హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం బాధితుల కుటు-ంబీకులు కొందరు జిల్లా కలెక్టర్ కాళ్లపై పడి తమకు న్యాయం చేయాలని ప్రాధేయపడ్డారు. గల్లంతైన కార్మికుల మృతదేహాల ఆచూకీ తెలియకపోవడంతో ప్రమాదంలో వారు పూర్తిగా దగ్ధమైనట్లు- సమాచారం. లాకర్ రూంలో లభించిన సెల్ ఫోన్లు కాంట్రాక్టు కార్మికులవేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టు కార్మికుల గురించి యాజమాన్యమూ ఎలాంటి ప్రకటనా చేయలేదు. దీంతో మృతదేహాలు లభ్యం కాకపోతే బాధిత కుటు-ంబాలకు నష్టపరిహారం వచ్చే అవకాశం లేనట్టేనని తెలుస్తోంది. ఈ విషయమై సీఎస్ క్లారిటీ- ఇవ్వకపోవడమే కారణంగా భావిస్తున్నారు. అంతేగాక, ఇప్పటివరకూ ప్రభుత్వం గల్లంతైన కార్మికుల విషయంలో ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు.

# ఖమ్మం-వరంగల్ రహదారిపై ఘోర ప్రమాదం

మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. రెండు లారీల డ్రైవర్లు, క్లీనర్ మృతి చెందారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌తో మంటలు ఆర్పివేశారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఘటన వివరాల్లోకి వెళితే రెప్పపాటులో మూడు నిండు ప్రాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొని మంటలు చెలరేగి ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ మృత్యువాత పడ్డారు. ఈ హృదయ విదారక ఘటన మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజి సమీపంలోని జాతీయ రహదారి 563పై శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం, జోద్‌పూర్, కేజర్ల ప్రాంతానికి చెందిన రాజురాం చౌదరికి ఇద్దరు కుమారులు. లారీ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు.
అందులో భాగంగానే చేపల దాణా కోసం విజయవాడ వెళ్లిన తండ్రి, చిన్న కుమారుడు సర్వణ్ రాం (23) రెండు లారీలతో విజయవాడ నుంచి రాజస్థాన్‌కు లారీలతో బయల్దేరారు. కుమారుడు లారీ ముందు వస్తుండగా పది నిమిషాల వ్యవధిలో తండ్రి లారీ వెనుక నుంచి వస్తోంది. అదే క్రమంలో వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి పరిధిలోని రాంనాథ్ తండాకు చెందిన గుగులోత్ గణేష్ (30) కరీంనగర్ నుంచి గ్రానైట్ లోడుతో కాకినాడకు వెళు తున్నాడు.మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజీ సమీపంలో సర్వణ్ రాం నడుపుతున్న లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కరీంనగర్ నుంచి కాకినాడకు గ్రానైట్ లోడుతో వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాళ్లు క్యాబిన్లపైకి దూసుకు రావటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి డ్రైవర్లు గుగులోత్ గణేష్, సర్వణ్, రాం క్లీనర్ బర్గత్ ఖాన్ (23) సజీవ దహనమయ్యారు. స్థానికులు స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఫైర్ సిబ్బంది ఘటనా ÷-ధస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో కొడుకు లారీ వెనకాలే వస్తున్న తండ్రి రాజురాం చౌదరి తన కుమారుడి వాహనం ప్రమాదానికి గురైనట్లు- గుర్తించాడు. మృతుడు గణేష్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. క్లీనర్ బర్గత్ ఖాన్‌కు కూడా ఇటీవలే వివాహమైనట్లు- తెలుస్తోంది. జాతీయ రహదారిపై లారీలు దహనమవుతుండటంతో రెండు వైపులా భారీగా వాహనాలు నిలిపోయాయి.

# నిలకడగా కెసిఆర్ ఆరోగ్యం

**హైదరాబాద్,జూలై4:** భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్వల్ప అనారోగ్యంతో సోమాజీగూడలోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తాజాగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి వైద్యులు బులిటెన్ విడుదల చేశారు. కేసీఆర్ నీరసంగా ఉండటంతో ఈ సాయంత్రం ఆస్పత్రిలో చేరారు. ఆయన శరీరంలో బ్లడ్ షుగర్ అధికంగా, సోడియం మోతాదు తక్కువగా ఉన్నట్లు- ప్రాథమిక పరీక్షల్లో వెల్లడైంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని పేర్కొన్నారు. మరోవైపు, కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీశారు.

# కేంద్రంలో అధికారంలోకి వస్తాం..దేశాన్ని రక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించార న్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. పలహ్గాం ఘటన తరవాత ఆపరేషన్ సింధూర్‌కు కాంగ్రెస్ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. మణిపూర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపూర్ వాసులు భారతీయులు కాదా?అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు' అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీలాగా ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల పని అంటూ ఆయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు. ÷ాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్దాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందన్నారు.

## రైతు సంక్షేమంపై చర్చిద్దాం రండి

(మొదటి పేజీ తరువాయి)

సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.
ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. రైతుల కోసం 18 నెలల్లో రూ.1.04లక్షల కోట్లు ఖర్చు చేశాం. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనని గత సీఎం చెప్పారు.. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచాం. రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు.. కానీ వారి ఆశ నెరవేరలేదు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో.. ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం. చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి.. ఇలా ఎవరొచ్చినా సరే. కేసీఆ ర్‌ను ప్రశ్నిస్తున్నా.. పేదలు ఎప్పుడూ బర్రెలు, గొర్రెలు మేపుతూనే బతకాలా?కేసీఆర్, మోదీకి సవాల్ విసురుతున్నా. లెక్క కావాలంటే చెప్పండి.. అందర్నీ తీసుకొచ్చి స్టేడియంలో నిలబెట్టి లెక్కవేయిస్తా. 60వేలకు ఒక్కరు తక్కువ వచ్చినా కాళ్లు మొక్కి తప్పుకొంటా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోం దన్నారు. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిలబడి, సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణా లను అందించే దిశగా పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో తెలంగా ణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల రైస్‌ను ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ. 9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూడు రంగుల జెండా చేతబూని కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని.. మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయని చెప్పారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని.. దాని కంటే ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యతని చెప్పారు. 'కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని.. ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని కొందరు అన్నారు. కానీ.. పార్టీ నేతలంతా ఐకమత్యంతో పనిచేస్తూ ఆ అపోహలను పటాపంచలు చేశారు. జనగణనతో పాటు కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాటిచ్చారు. హామీ ఇచ్చినట్టుగానే ఏడా దిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించాం. కష్టాలు, ఒడిదొడుకులు వచ్చాయి.. అన్నీ అధిగమించి ముందుకెళ్తున్నాం. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## గ్రూపులు కడితే సహించబోము

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి , కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ పార్టీకి సంబంధించిన అంశాలపై బయట ఎలాంటి విమర్శలు చేయొద్దని.. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సమన్వయం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై సీరియస్ అయ్యారు. నలుగు రైదుగురు గ్రూపులు కడితే భయపడతారు అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను రాహుల్ గాంధీ.. నేను పట్టించుకోమని తేల్చి చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులపై మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా మంత్రులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని సీఎం వ్యాఖ్యానించారు. సీనియర్ నేత వి.హనుమంతరావు



మాట్లాడుతూ కొత్త, పాత నేతల మధ్య సమన్వయం లేదన్నారు. కొత్తగా వచ్చినవారు పాతవారితో కలిసి వెళ్తే పార్టీ బలం పెరుగుతుందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఉప ఎన్నికలో మూడు పార్టీలు కలిసి బరిలోకి దిగుతాయని చెప్పుకొచ్చారు.

## సిబిల్ స్కోర్‌పై ఆర్బీఐ కీలక నిర్ణయం..!

**హైదరాబాద్,జూలై4 తెలంగాణ పత్రిక బ్యూరో** గృహ రుణాలు,వ్యక్తిగత రుణాలు, వాహనాల రుణాలు తీసుకునే వారికి రిజర్వ్ బ్యాంక్ అనుకూలమైన నిర్ణయం తీసుకుంది.ఇప్పటివరకు కంపెనీలు 15 రోజులకు ఒకసారి అప్‌డేట్ చేసే సిబిల్ స్కోర్ సమాచారాన్ని ఇప్పుడు రియల్ టైమ్‌లో ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌బిఐ తన ఇటీవలి ఉత్తర్వులో పేర్కొంది.ఆర్‌బిఐ ఈ నిర్ణయం వల్ల రుణం తీసుకునేవారికి పెద్ద ప్రయోజనం లభిస్తుందని భావిస్తున్నారు.ట్రాన్స్‌యూనియన్ సిబిల్ వంటి క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు (సిఐసిలు) 15రోజులకు ఒకసారి కాకుండా నిజ సమయంలో డేటాను అందించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) డిప్యూటీ గవర్నర్ కోరారు. ద్వారా డేటాను సిబిల్ వేగంగా పంపడం వల్ల అందరికీ వ్యవస్థపై నమ్మకం, సామర్థ్యం,పారదర్శకత పెరుగుతుందని సిఐబిల్ కార్యక్రమంలో ఆయన అన్నారు. ఆర్‌బిఐ తన వెబ్‌సైట్‌లో ఈ చిరునామాను విడుదల చేసింది.

## ఈద్గాను వివాదాస్పద

వివాదాస్పద నిర్మాణంగా పేర్కొనాలంటూ హిందువాదులు దాఖలు చేసిన ఈ పిటిష న్‌ను అలహాబాద్ హైకోర్టు తొసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ధర్మాసనం ఈ పిటిష న్‌ను కొట్టేసింది. పూర్తి విచారణకు ముందు మసీదును వివాదాస్పద నిర్మాణంగా ప్రకటి ంచడం తుది తీర్పుపై ప్రభావం చూపిస్తు ందని ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే ఈ మసీదు వివాదాస్పద నిర్మాణమంటూ మహేందర్ ప్రతాప్ సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ముస్లింలు రాత పూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో ముస్లిం పక్షానికి భారీ ఊరట లభించినట్లయింది. ప్రస్తుతం ఈ కేసును సింగిల్ జడ్జి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ధర్మాసనం విచారిస్తుంది. ఈ కేసులో హిందువుల వైపు నుంచి ప్రస్తుతం 18 పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే.

# ఆపరేషన్ సిందూర్...ముగ్గురితో యుద్ధం

**ఒక సరిహద్దు ఇద్దరు శత్రువులు**
**పాక్‌కు మద్దతుగా చైనా, టర్కీల సాయం**
**భారత్ బలగాల సమిష్టి విజయం ఇది**
**డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్**

**న్యూఢిల్లీ,జులై 4:** ఆపరేషన్ సిందూర్ సమయంలో ఒకేసారి మేడు దేశాలతో యుద్ధం చేయాల్సి వచ్చిందని భారత డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌కు చైనా, టర్కీలు మద్దతుగా నిలిచాయన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఏజ్ మిలటరీ టెక్నాలజీస్ అనే అంశంపై లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌ను చైనా ఎప్పటికప్పుడు సమాయత్తం చేసిందన్నారు. భారత్‌కు ఒక సరిహద్దు.. ఇద్దరు శుత్రువులు ఉన్నారన్నారు. కానీ నిజానికి ముగ్గురు శత్రువులు అని ఆయన వివరించారు. అందులో పాకిస్థాన్ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందన్నారు. పాకిస్థాన్ మిలటరీ వినియోగిస్తున్న హార్డ్‌వేర్‌లో 81 శాతం చైనాకు చెందినవేనని ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నడుమ భారత్‌పై పాక్ నిర్వహించిన దాడుల్లో చైనా తన ఆయుధాలను పరీక్షించుకుందని చెప్పారు.

# తెలంగాణలో ఆ ముగ్గురు బిజెపి నేతలు

సైలెంట్ అయిన ఇంకో నేత ఏం చేయబోతున్నారు?బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటించడంతో కమలం పార్టీలో,ఆ ముగ్గురు లీడర్ల చుట్టూ రాజకీయం నడుస్తోంది.బీజేపీలో ఇప్పుడు ఆ ముగ్గురు లీడర్లు అనగా రాష్ట్ర అధ్యక్ష పదవి ఆశించిన రామచంద్రరావు ఒకరైతే,ఈటల రాజేందర్,రాజాసింగ్ మరో ఇద్దరు నేతలు.ఇప్పుడు ఏ ఇద్దరు బీజేపీ నేతలు కలిసినా ఈ ముగ్గురు నేతల గురించే చర్చించు కుంటున్నారట.ఈటల రాజేందర్ ఎవరిని కలుస్తున్నారు? ఏం మాట్లాడుతున్నారు? ఆయన భవిష్యత్ అడుగులు ఏ విధంగా ఉండబోతున్నాయని దానిపైన రాష్ట్ర పార్టీ ఆఫీస్‌లో పెద్ద చర్చే జరుగుతో ందట.అధ్యక్ష ఎన్నిక వేళ పార్టీకి రాజీనామా చేసిన రాజాసింగ్‌పైనా పార్టీ నేతలు ఆరా తీస్తున్నా రట.రాజాసింగ్ పార్టీకి ఎందుకు రాజీనామా చేశారు? ఆయన రాజీనామాతో జరిగే నష్టం ఎంత? అని లెక్కలు వేసుకుంటున్నారట కమలనాథులు.రాష్ట్ర అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన రాంచందర్‌రావు సంబరాలు చేసుకుంటున్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి దక్కడంతో బీజేపీలోని పాత నేతలు అంతా తమకే అధ్యక్ష పదవి దక్కినంత ఆనందంలో ఉన్నారట.ఏబీవీపీ నుంచి ఎదిగి,నక్సలైట తో,రాడికల్ స్టూడెంట్ యూనియన్‌తో కొట్లాడిన తమలో ఒకడికి పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని ఫీలవుతున్నారట.ఇందులో కిషన్ రెడ్డి,బండి సంజయ్,లక్ష్మణ్ లాంటి నేతలున్నారు.
**నేను ఫ్లవర్ కాదు ఫైర్..!** ఇలా ఓవైపు రాంచందర్‌రావు ఆయన అనుచరులు సంబరాలు చేసుకుంటుండగా మరికొంతమంది మాత్రం అసంతృప్తితో రగిలిపోతున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు ఆయనకు అధ్యక్ష పదవి ఇవ్వడం వల్ల పార్టీ నష్టపోతుంది,అగ్రెసివ్‌గా ఉండే వారికి ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాల్సిందని కొందరు మాట్లాడుకుంటున్నారట.ఈ విషయంలో రామచందర్‌రావు కూడా కౌంటర్ ఇచ్చారు.అధ్యక్షుడు అయిన తర్వాత ఇచ్చిన మొదటి ప్రసంగంలో తాను ఫ్లవర్ కాదు ఫైర్ అనే చెప్పుకునే ప్రయత్నం చేశారు.
**ఇంకా ఏం చేస్తే పార్టీ గుర్తిస్తుంది అంటూ ఆవేదన..!** అధ్యక్ష పదవి ఆశించిన ఈటల రాజేందర్ రెండు రోజులుగా సైలెంట్ అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష మార్పు అనే చర్చ మొదలైనప్పటి నుంచి ఈటల రాజేందర్‌కే పదవి దక్కడం ఖాయమనే చర్చ సాగింది. ఇక ఏం జరిగినా ఈటలనే అధ్యక్షుడు,ప్రకటన మాత్రమే మిగిలి ఉందన్న లీకులు వచ్చాయి. సోషల్ మీడియాలో కూడా ఆయన అనుచరులు ఇదే అంశాన్ని పదే పదే పోస్ట్ చేస్తూ వచ్చారు.అంతా అనుకున్నట్లు జరిగి ఉంటే ఈటల తెలంగాణ బీజేపీ ప్రెసిడెంట్ అయ్యే వారు.కానీ బీజేపీలో మొదటి నుంచి ఉన్న కొంతమంది నేతలు అడ్డుపడటం వల్లే,రాష్ట్ర అధ్యక్ష పదవి చేతి దాకా వచ్చి జారిపోయిందని బాధపడుతున్నారంట.ఇంకేం చేస్తే పార్టీ తనను గుర్తిస్తుందంటూ సన్నిహితుల దగ్గర చెప్పుకుంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట ఈటల రాజేందర్.
**నాకు ఏం తక్కువ నేనెందుకు అధ్యక్ష పదవికి అర్హుడిని కాదు..!**
ఇక మరో నేత రాజా సింగ్ పార్టీలో రచ్చ రచ్చ చేస్తున్నారు.చివరి నిమిషంలో తాను రాష్ట్ర అధ్యక్ష రేసులో ఉన్నానంటూ ప్రకటించారు. పార్టీలో హైట్రిక్ ఎమ్మెల్యేగా ఉన్న నాకు ఏం తక్కువ నేనెందుకు అధ్యక్ష పదవికి అర్హుడిని కాదంటూ తెరపైకి వచ్చారాయన.అయితే తనకు అధ్యక్ష పదవి రాలేదన్న బాధ కంటే,రాంచందర్‌రావుకు ఎందుకిచ్చారన్నది ఆయన కోపమట.గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా ఉంటూ రామచందర్‌రావు తనను ఇబ్బంది పెట్టారని,రాష్ట్ర అధ్యక్షుడైతే ఆయన మరోసారి తను ఇబ్బందులు పెడతారనే ఉద్దేశంతో,ఆయనకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారట గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్.ఇలా ఆ ముగ్గురు నేతలు,తలా ఒక పరిస్థితిలో ఉన్నారన్న చర్చ జరుగుతోంది. రామ్ చంద్రరావుది సంబరమైతే,ఈటల రాజేందర్ మదనపడుతున్నారట,ఇక ఇంకో నేత రాజాసింగ్,ఆల్‌మోస్ట్ పార్టీకి దూరమైనంత పని చేస్తున్నారు. ఓవరాల్‌గా ఇప్పుడు బీజేపీలో ఆ ముగ్గురు లీడర్ల చుట్టూ రాజకీయ చర్చ నడుస్తోంది.పదవి దక్కిందనే ఆనందం ఒకరిది. ఇంకొకాయనది అసంతృప్తి రాగం. అధ్యక్ష పోస్ట్ దక్కకపోవడంతో మరో నేత సైలెంట్ మోడ్.ఆ ముగ్గురు బిజెపి నేతలు డిఫరెంట్ మూడ్‌లో ఉన్నారట.ఇంతకు సంబరాలు చేసుకుంటున్న నేత ఎవరు? రచ్చ చేస్తున్న మరో నేత రూటెటు? సైలెంట్ అయిన ఇంకో నేత ఏం చేయబోతున్నారు?బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటించడంతో కమలం పార్టీలో,ఆ ముగ్గురు లీడర్ల చుట్టూ రాజకీయం నడుస్తోంది.బీజేపీలో ఇప్పుడు ఆ ముగ్గురు లీడర్లు అనగా రాష్ట్ర అధ్యక్ష పదవి ఆశించిన రామచంద్రరావు ఒకరైతే,ఈటల రాజేందర్,రాజాసింగ్ మరో ఇద్దరు నేతలు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 04 ( తెలంగాణ పత్రిక ) :శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి ,కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హెూమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు





అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్ , ఇతర జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి జంపన ప్రతాప్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 04 తెలంగాణ పత్రిక : సాయుధపోరాటం ద్వారానే దేశానికి స్వాత్యంత్రం సిద్దిస్తుందని నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యన్నే గడగడలాధించి దేశం కోసం ప్రాణాలను అర్పించిన ధీరుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయినపల్లి వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద భారత స్వాతంత్ర్య సమరయోధుడు,మన్నెం వీరుడుగా అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జంపన ప్రతాప్ హాజరైన అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో బ్రిటిష్ వారి



దురాగతాలను,అత్యాచారాలు ఎదుర్కోని గిరిజనులకు అండగా నిలిచి సాయుధా పోరాటం చేసి బ్రిటిష్ వారిని కూడా ఎదుర్కొని,దేశ స్వాతంత్రం కోసం 27 యేండ్ల వయస్సులోనే ప్రాణాలు అర్పించాడని అన్నారు.నేటి యువత అల్లూరి ఆశయాలను కొనసాగిస్తూ,దేశ భక్తిని పెంపొందించుకోవాలని కోరారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్,



బిస్కేట్స్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది భాస్కర్ రెడ్డి,సెక్రెటరీ శశిరాజ్ యాదవ్,మల్లేశ్ యాదవ్,దాదారావు,గడ్డం సామ్యూల్,కృష్ణ,మహావీర్ చంద, ముత్యాలు, వరప్రసాద్,బండి శ్రీను,యాదగిరి, సాయిబాబా యాదవ్,నర్సింగ్,రాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

సదాశివపేట, జూలై 4, (తెలంగాణ పత్రిక ) :2025 జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గోడ పత్రిక ఆవిష్కరణ.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్.బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని , పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గానికి బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని , పాలకవర్గాల శ్రామిక ప్రజానీకం పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలు విడనాడాలని ఈ నెల తొమ్మిదో తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈరోజు సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సదాశివపేట ఆఫీసులో సమ్మె గోడ పత్రికను విడుదల చేయడం జరిగిందిఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అత్యంత దారుణంగా లేబర్ కోడుల అమలు




ముందుకు తీసుకెళ్లింది దేశమంతా పూర్తిస్థాయిలో లేబర్ కోడులు అమల్లోకి రాకముందే జమ్మూ కాశ్మీర్లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్ ను ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసింది కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడులను అమలు చేస్తామని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ సమావేశంలో ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటల పని దినంగా మార్చింది రాత్రి షిఫ్ట్ లలో మహిళలను పని చేయాలని నిర్ణయించింది కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బరితెగిస్తున్నారు కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ముందుకు తెచ్చింది ఈ కోడలు అమల్లోకి వస్తే ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటన శక్తిని బలహీన పరుస్తుంది పరమ రెంటు సిస్టం అనేది ఉండదు పని గంటలు పెంచుకునే అవకాశం ఉంది అన్నారు కార్మిక వర్గం చైతన్యవంతయుతమై ఈనెల తొమ్మిదో తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేశం శ్రీనివాస్ మూర్తి రవి మోహన్ చారి బొబ్బిలి రాజయ్య విజయవీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వన మహెూత్సవాన్ని విజయవంతం చేయండి

♦ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 4 :జగిత్యాల జిల్లా కేంద్రంలో వన మహెూత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు.శుక్ర వారం నాడు జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో కలెక్టర్ ప్రారంభించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని సహకార సంఘాల పరిధిలో శుక్రవారం నాడు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జగిత్యాల పాక్స్ లో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి ప్రారంభించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహెూత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహకార





శాఖ భాగస్వామ్యం కావడం ప్రశంసనీయం అన్నారు. అనంతరం జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఒకే రోజు 2500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.సహకార సంఘాల పరిధి లోని అన్ని కార్యాలయాలు,గోదాముల పరిధి లో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొక్కల సంరక్షణ ను జియో ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, అర్బన్ తహశీల్దార్ రామ్ మోహన్,ప్యాక్ జగిత్యాల అధ్యక్షుడు పత్తి మహిపాల్ రెడ్డి, కల్లెడ పాక్స్ చైర్మన్ సందీప్ రావు సహకార శాఖ అధికారులు సాయి కుమార్, సుజాత జగిత్యాల పీఏసీఎస్ కార్యదర్శి వేణు జగిత్యాల అర్బన్ మండల వ్యవసాయ అధికారి వినీల తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

♦ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 4 :జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొణిజెటి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి ,కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ,వైయస్సార్



హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హెూమ్ మినిస్టర్ ,వైద్య ఆరోగ్యం,విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని ,అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో,ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత.బీసీ సంక్షేమ అధికారి జి సునీత ,జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి రవి, డిఆర్డిఏ పిడి రఘువరన్ ఇతర జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పత్రిక వార్తకు స్పందన

## 24 గంటల్లోపు సమస్యను పరిష్కరించిన పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి






గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 04 : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలి గాంధీ చౌక్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ దుర్వాసన వెదజల్లుతున్నది అందులోకి పోవాలి అనుకుంటే ముక్కు మూసు కోవాల్సిందే రోగాలు కొని తెచ్చుకోవడమే అం టూ తెలంగాణ పత్రికలో నిన్నటి రోజున వచ్చిన వార్తకు గ్రామపంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి తక్షణమే స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ ను శు భ్రపరచి అందులో నీటి సౌకర్యం కల్పించడం పట్ల స్థానికులు

హర్షం వ్యక్తం చేస్తూ అధి కారులకు కృతజ్ఞతలు తెలుపుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి 24 గంటల్లోపు సమస్య పరిష్కారం కోసం కృషిచేసిన తెలంగాణ పత్రిక (తెలుగు దిన పత్రిక)ను స్థానికులు అభినందిస్తున్నారు

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

## నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్

నర్సంపేట జులై 03 తెలంగాణ పత్రిక :నిరుద్యోగ సమస్యలపై ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని ఛలో సెక్రటేరియట్ కార్యక్రమంలో భాగంగా ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు..ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని..మొదటి 2 సంవత్సరాల్లోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ..నేటికీ 20 నెలలు కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్ లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు.యూత్ డిక్లరేషన్ లో 5 అంశాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు.నిరుద్యోగులకు ప్రతి నెల 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని..మహిళ స్టూడెంట్స్ కి స్కూటీలు ఇస్తామని..యువ వికాసం పేరిట విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు అందజేస్తాం అని అనేక రకాలు హామీలు ఇచ్చి యువతను మోసం చేశారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల్లో తెలంగాణ యువత కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పబోతుంది..యువతకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్వీ నిలదీస్తూనే ఉంటుంది అని అన్నారు



# మహనీయుల సేవలు చిరస్మరణీయం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

♦ ఘనంగా రోశయ్య జయంతి,దొడ్డి కొమురయ్య వర్ధంతి



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూలై 04 :మహనీయుల సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతి, వేడుకలను దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ మరియు జిల్లా యువజన క్రీడల శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాల్లో డి.వై ఎస్ ఓ రాందాస్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి రాజ మనోహర్ రావు,జిల్లా అధికారులు , సిబ్బంది, ఆయా కుల సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో బోరు పనులను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ చింతా గోపాల్

సదాశివపేట, జులై 4, ( తెలంగాణ పత్రిక ) :ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వార్డులోని ప్రజల దాహార్తిని తీర్చడానికి జనరల్ ఫండ్ ద్వారా 1,60,000లతో బోరు పన్నులను ప్రారంభించడం జరిగిందన్నారు. తమ వార్డులోని ప్రజలకు ఈ బోరు వేయడం ద్వారా నీటి సమస్యను కొంతమేరకు తీర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, ప్రకాష్, ఇంద్రమోహన్ గౌడ్, ఆకుల శివ, నాయకులు కొత్త గొల్ల కృష్ణ, పిల్లిగుండ్ల వీరేశం,ముబీన్,నసీర్ , నాగుల విజయకుమార్, బరాడి శివ, శమీ, కిరణ్, కాజా తదితరులు పాల్గొన్నారు.



# ఓదెలలో బిఆర్ఎస్ యూత్ నాయకుల ముందస్తు అరెస్ట్




పెద్దపల్లి, ప్రతినిధి జూలై 4 ( తెలంగాణ పత్రిక ) : ఓదెల మండలంలో బిఆం ఎస్, యూత్,విద్యార్థి నాయ కులను చలో హైదరాబాద్ సెక్రట ేరియట్ పిలుపులో భాగంగా పోత్కపల్లి పోలీసులు ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడం జరిగిందని యువత మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ తీవ్రంగా ఖండించారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే పెట్టుకొని విద్యార్థులను విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా ప్రజా పాలన అంటూ ప్రశ్నించారు విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోవడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు,విద్యార్థుల పట్ల పోరాటాలు చేస్తున్న విద్యార్థి,యువజన నాయకులను అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల హామీలతో గద్దెన్నెక్కి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా జాబ్ క్యాలెండర్ ను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. విద్యార్థులకు నిరుద్యోగులకు ఇస్తా అన్నటువంటి హామీలను ప్రభుత్వం అమలు చేస్తే ఇలా అక్రమ అరెస్టు లు చేయాల్సిన అవసరం ఉండదని ఇకనైనా మేనిఫెస్టో లో పెట్టిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకోవాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని కోరారు.అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ యూత్ నాయకులు,మేర్గ మణికంఠ,గడ్డం అజయ్,కుమార్,చెరుకు సాగర్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి ని పురస్కరించుకొని ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 4 :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి ఎస్పీ అశోక్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్య మంత్రిగా,ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఆయన సేవలను స్మరించుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని తెలిపారు. ఆయన ప్రజాసేవా నిబద్ధత, పరిపాలనలో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ సిబ్బంది ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్,వేణు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## సిమెంట్ లారీ డీ ఒకరు మృతి







పెద్దపల్లి, ప్రతినిధి జూలై 4 ( తెలంగాణ పత్రిక ) : సి మెంట్ లారీ రూపంలో ఒకర్ని మృత్యువు కబళించింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. లారీ బైక్‌ను ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్క పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితులు,పోలీసుల కథనం మేరకు ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామానికి చెందిన రాపర్తి రాజు యాదవ్ సుమారు 38 సం. కావేరి సీడ్స్ అగ్రి ఎంప్లాయ్ గా పని చేస్తున్నాడు. ఉద్యోగ రీత్య ఓదెల నుండి పెగడపల్లి కి వెళ్లే క్రమంలో ఉదయం 10:30 సుమారు లో ఓదెల మల్లికార్జున స్వామి టెంపుల్ సమీపంలో బైక్ పై వెళ్తుండగా సిమెంట్ లారీ వెనుక నుండి ఢీ కొట్టింది. దీంతో తలకు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య శిరీష, ఇద్దరు కుమార్ లు రిషి కుమార్,లడ్డు ఉన్నారు. పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. మిగతా వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వహాస్పత్రి కి తరలించారు

## మంచి వ్యక్తిత్వం గల మహోన్నతమైన వ్యక్తి మాజీ సీఎం స్వర్గీయ కొణిజేటి రోశయ్య

- కలెక్టర్ హరి చందన దాసరి
- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జయంతి వేడుకలు





సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 04 తెలంగాణ పత్రిక : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారంఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్య ంలో అధికారికంగా 92 వ జయంతి వేడుకలను జరిపారు. మాజీ సీఎం రోశయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పూల మాలలు వేసి ఘన ంగా నివాళు లుఅర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను ఉద్యోగంలోకి రావటం జరిగిందని,మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య చేపట్టిన ప్రతి పదవికి కూడా ఎంతో వన్నె తెచ్చారని,ఆర్థిక మంత్రిగా 16 సార్లు శాసనసభలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకి దక్కుతుందని,అలాగే ఆరు దశాబ్దాలు ప్రజాసేవ అందించారని,
మంచి వ్యక్తిత్వం గల మహోన్నతమైన వ్యక్తి అని ఆయన సేవలుఈ సందర్భంగా కొనియాడారు. అదనపు కలెక్టర్ జి.ముకుంద రెడ్డి,డిఆర్వో ఇంచార్జ్ శ్రీధర్,వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సమర భేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



రాయికల్ జూలై 4(తెలంగాణ ప్రతిక) :క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు శుక్రవారం హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తలతో తలపెట్టిన భారీ బహిరంగ సమర భేరికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో తరలిన రాయికల్ పట్టణ,మండల కాంగ్రెస్ శ్రేణులు. బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు పార్టీ నిర్మాణంపై దిశ నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. గ్రామ,మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,క్రియాశీల కార్యకర్తలు హైదరాబాద్ తరలి వెళ్తున్న బస్సులను రాయికల్ లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి అల్లీపూర్ గ్రామంలో జెండా ఊపి కార్యకర్తల బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, అత్తినేని గంగారెడ్డి,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమ య్య,దాసరి గంగాధర్, వాసం దిలీప్,షాకీర్, పొన్నం శ్రీకాంత్,కోడిపెల్లి ఆంజనే యులు,కడకుంట్ల నరేష్, మంద రమేష్,రాకేష్ నాయక్,తలారి రాజేష్, బొంగోని భూమా గౌడ్, సింగని రమేష్,కొత్తపెల్లి గోపాల్,బత్తిని నాగరాజు,శివ,రాంకీ,సంతోష్, రాజేష్,రాజారెడ్డి, అశోక్ ,రమేష్,రాంరెడ్డి, నర్స య్య,సుధాకర్, వెంకటేష్ గౌడ్, రాజశేఖర్, శంకర్,ప్రసాద్, మాజీ సర్పం చులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్మాల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో వినోద్ కుమార్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 4 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం రోజున జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతుల తోపాటు సదుపాయాలను పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు అనంతరం మండల వనరుల కేంద్రాన్ని సందర్శించారు వీరి వెంట మండల విద్యాధికారి ఎస్ గంగారామ్, డీఈఓ సిసి మధు తో పాటు తదితరులు ఉన్నారు

## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 04 (తెలంగాణ పత్రిక) :మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం రోజు జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి,కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య,కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని,ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని,ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్





శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్ వైద్య



ఆరోగ్యం,విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని,వైయస్సార్ హఠాన్మరణం తర్వాత
ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని, అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో,ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి యాద య్య,ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్యామ్ సుందర్,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్ మోహన్ ప్రసాద్,కలెక్టరెట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ ,డ్రగ్స్ పై అవగాహన సదస్సు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 4 : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలుపుతూ సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించారు మంచి ప్రణాళికతో చదివితే మంచి ఉద్యోగాలు సాధించవచ్చని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, సైనిక్ గ్రూప్ అకాడమీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇర్రిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

- బోథ్ నియోజకవర్గంలో గల రిజర్వాయర్, చెక్ డ్యాంల పనుల పురోగతిపై ఆరా
- దేగామ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలపై సమీక్ష
- 19 కొత్త చెరువులకు ప్రతిపాదనలు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 04 :-ఆదిలాబాద్ పట్టణంలో గల పెన్ గంగ భవన్ లో శుక్రవారం రోజు ఇరిగేషన్ శాఖ అధికారులతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గంలోని ఇరిగేషన్ శాఖ అధికారులతో సంబంధిత సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ పిప్పలకోటి రిజర్వాయర్, దేగామ రిజర్వాయర్ భూ నిర్వాసితుల సమస్యలపై ఆరా తీశారు. అనంతరం తేజపూర్, బుగ్గారం, పిప్రి, లిఫ్ట్ ఇరిగేషన్లపై సమీక్ష అదేవిధంగా ఆడిగామ, కజ్జర్ల, మత్తడి వాగు, చింతలబోరి, పురుషోత్తం పూర్, సీతాగొంది కేనాల్ల మరమ్మతులపై సమీక్ష, అదేవిధంగా సిరిచేల్మా దేవాలయం వద్ద అలాగే మత్తడివాగు బ్రిడ్జిల నిర్మాణం, అదేవిధంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న 11 చెక్ డ్యాంల పనుల పురోగతులపై ఆరా, పిప్పల కోటి మరియు చనక కొరట ప్రాజెక్టుల భూ సేకరణపై ఆరా తీశారు. బోథ్ నియోజకవర్గంలో ఉన్న అన్ని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. నియోజకవర్గంలో నూతనంగా కావలసిన అవసరాలపై ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన రాయికోడ్ కాంగ్రెస్ శ్రేణులు



రాయికోడ్ జూలై,04, తెలంగాణ పత్రిక : హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నేడు నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ బహిరంగ సభకు రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరారు. గ్రామస్థాయి నుండి అభివృద్ధి చెందే విధంగా కాంగ్రెస్ నిర్ణయాలు తీసుకుంటూ సభను ఏర్పాటు చేసిందని, నేడు గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి సభకు బయలుదేరుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో . జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు మండల యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి మాజీ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ పంతులు వైస్ చైర్మన్ భీమన్న. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసప్ప మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహంకాళి ఆత్మ కమిటీ డైరెక్టర్ శీను శివకుమార్ రవి పటేల్ జ్ఞానేశ్వర్ ప్రవీణ్ పటేల్ రఫీక్ రాజు ఉమర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష సమ్మేళనానికి తరలి వెళ్ళిన మండల నాయకులు



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 4 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నాడు నిర్వహించ తలపెట్టిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతుండటంతో అధిష్టానం పిలుపు మేరకు ముధోల్ నియోజకవర్గ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశంతో మండలంలోని ముఖ్య నాయకులు ప్రత్యేక వాహనాలలో హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో మండల ఇంచార్జీ సుదర్శన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లలిత భోజన్న, మాజీ వైస్ ఎంపీపీ మామిడి నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ షఫీ, అర్స ప్రసాద్, మాజీ సర్పంచులు సౌజన్యకపిల్,భుజంగ్ రావు, ముత్తా గౌడ్, నాగేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ హామీలను అమలు చేయాలి డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు




సూర్యాపేట జిల్లా బ్యూరో జూలై04 (తెలంగాణ పత్రిక): డి వై ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ మరియు నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన పిలుపు మేరకు ఉద్యోగాల సాధన కోసం శుక్రవారం హలో నిరుద్యోగి - సెక్రటేరియట్ ఛలో ముట్టడి" కార్యక్రమానికి వెళ్లనీయకుండా గురువారం అర్ధరాత్రి నుండి రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాల వ్యాప్తంగా డి వై ఎఫ్ ఐ నాయకులను, కార్యకర్తల ఇళ్లకు వెళ్ళి అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడాని డి వై ఎఫ్ ఐ సూర్యాపేట జిల్లాఉపాధ్యక్షులు మీసాల వీరబాబు తీవ్రంగా ఖండించాడు నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను,నిరుద్యోగ హామీలను అమలు చేయాలని నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడికార్యక్రమానికి వెళ్లకుండా శుక్రవారం నాడు అక్రమంగా హుజూర్ నగర్ డివైఎఫ్ఐ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ, నిరుద్యోగ జేఏసీ ఛలో సెక్రటేరియట్ డిమాండ్స్ అయిన1) కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి. 2)అన్ని ఉద్యోగాల ఖాళీల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ లను విడుదల చేయాలి. 3)నిరుద్యోగ భృతి నెలకు రూ.4000 వేలు ఇవ్వాలి. 4)రాజీవ్ యువ వికాస్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలన్నారు పట్టణ కమిటీ ని ముందస్తు అరెస్టు చేయడం ఖండిస్తు న్నామ న్నారుఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొబ్బి రాము, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు రామాల అనిల్,కమిటీ సభ్యులు నక్కిన బోయిన శంకర్, , సాయి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాన్ని దర్శించుకున్న గౌడ సంఘం నాయకులు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 4 (తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు పిడిసిల్ల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శివాలయాన్ని దర్శించుకుని మొక్కులను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు నాగపూరి సదయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు దుర్గం రాజయ్య గౌడ్, మాట్లాడుతూ మొట్లపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఇలవేల్పు..ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మిస్తున్న క్రమంలో..ఎలాంటి ఆటంకాలు లేకుండా దేవాలయ నిర్మాణ పనులు త్వరగా పూర్తి కావాలని ఆ శివున్ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దుర్గం సురేష్. దుర్గం శ్రీకాంత్ గౌడ్, దుర్గం సదయ్య గౌడ్, దుర్గం అశోక్ గౌడ్, దుర్గం రాజు గౌడ్, దుర్గం శ్రీను గౌడ్, నాగపూరి రాములు గౌడ్, నాగపూరి శ్రీను గౌడ్, నాగపూరి రాజు గౌడ్, తాళ్లపల్లి సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9 న జరగబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని






మందమర్రి టౌన్ జులై 4 (తెలంగాణ పత్రిక ) :కాసిపేట-1 మైన్ లో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్ సమావేశానికి హాజరైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ నల్ల చట్టాలుగా మార్పు చేయడన్ని జేఏసీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ నల్ల చట్టాలు కార్మికుల హక్కులను హరించేలా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమ్మెతో కేంద్రానికి కనువిప్పు కలగాలని జేఏసీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్ కుమార్ సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ బెల్లం అశోక్ ఏరియా నాయకుడు సొలంగి శ్రీనివాస్ ,ఫిట్ కార్యదర్శి బైరి శంకర్,మాజీ ఫిట్ కార్యదర్శి భిక్షపతి ,సీనియర్ నాయకులు అఫ్జల్ ఉద్దీన్,బండారి రమేష్ ,దొమ్మటి రమేష్ ,మైకల్ మాణిక్యం,ఆర్మూల కృష్ణ ,గద్దె సంపత్, యువ నాయకులు సతీష్ వర్మ ,
సతీష్ యాదవ్ ,బెల్లం అరుణ్,సింగతి రాజేంద, పుప్పాల తిరుపతి ,కుమార్ నాయకులు,జేఏసీ నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ హామీలపై ఆటో డ్రైవర్ల అసంతృప్తి

- మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లు
- హామీలు నెరవేర్చకపోతే ప్రభుత్వానికి గుణపాఠం
- ఆటో యూనియన్ జేఏసీ హెచ్చరిక




పెద్దపల్లి,ప్రతినిధి జూలై 04 ( తెలంగాణ పత్రిక) :తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆటో డ్రైవర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్,రాష్ట్ర చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో పెద్దపల్లి జిల్లా ఆటో యూనియన్ జేఏసీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంద రవికుమార్,గాజుల ముఖేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించడం వల్ల తమ జీవితాలు అగమ్యగోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, నెలకు రూ.12 వేల ఆర్థిక సహాయం,
ఇళ్లు లేని వారికి ఇళ్ల నిర్మాణం వంటి అనేక వాగ్దానాలు చేశారని,ఈ హామీలను నమ్మి ఆటో డ్రైవర్లు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు

# దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం

♦ రజక వృత్తిదారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య



**పాలకుర్తి, తొర్రూరు (తెలంగాణ పత్రిక):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, రైతాంగ పోరాటంలో తొలి అమరులు దొడ్డి కొమురయ్యకు నివాళులర్పించారు. మహబూబాబాద్ జిల్లా రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య శుక్రవారం( జూలై4) న దొడ్డికొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....1946 జూలై 4న తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన తొలి రైతాంగ పోరాట అమరులు దొడ్డి కొమురయ్య అని పున్నం సారయ్య గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజం వేసిన చారిత్రక పోరాటాల్లో రైతాంగ పోరాటానికి ఊపిరి పోసిన దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం అన్నారు రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య. 1946–51 మధ్య కాలంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో దొడ్డి కొమురయ్య తొలి అమరవీరుడిగా నిలిచారు. భూస్వాముల దోపిడీ, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్యది కీలక పాత్ర. కొమురయ్య నల్లగొండ జిల్లా, సూర్యాపేట తాలూకా, కడివెండి గ్రామంలో దొడ్డి కొమురయ్య భూస్వామి ఆగడాలకు వ్యతిరేకంగా రైతులను సమీకరించారు. 1946 జూలై 4న ఈ పోరాటంలో కొమురయ్యను హత్య చేశారు. కొమురయ్య త్యాగం తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీక. ఆయనను గుర్తుచేసుకుంటూ వర్ధంతి పేరుతో అనేక కార్యక్రమాలు, ఉద్యమాలు కొనసాగుతున్నయన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం (జి.ఎం.పి ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, నూకల హరీష్, జిఎంపిఎస్ తోరూర్ మండల కార్యదర్శి మద్దెల రాజు, ఉపాధ్యక్షులు సర్వి నాగరాజు, ఎర్రం రాజు, సహాయ కార్యదర్శి పెద్దబోయిన కుమార్, గిరిజన సంఘం నాయకులు భీమా నాయక్, బహుజన సమాజ్క కార్యకర్త మాలోత్ సురేష్ బాబు, ఎస్సీ సామాజిక కార్యకర్త జర్నలిస్టు వెల్తూరి పూర్ణచందర్, ముదిరాజ్ సంఘం నాయకులు కొండా వెంకన్న, వృత్తి ప్రజా, కుల గొల్ల కురుమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు 18 వేల కనీస వేతనం ఇవ్వాలి

♦ డి ఎం హెచ్ ఓ కు సమ్మె నోటీసు.
♦ 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.
♦ బి ఆర్ టి యు వరంగల్ అధ్యక్షుడు గోనె యువరాజు.



**నర్సంపేట జూలై 04 తెలంగాణ పత్రిక :** ఆశా కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం రోజు తెలంగాణ గ్రామీణ ఆశా కార్యకర్తలు సంఘం బి ఆర్ టి యు అనుబంధం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి ఎం హెచ్ ఓ సాంబశివ రావు కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలా రాస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశా కార్యకర్తకు 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసీ ,పల్స్ పోలియో డబ్బులు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, జాబ్ చార్ట్ ప్రకారమే ఆశ వర్కర్లతో పనులు చేపించాలని, ప్రతి సబ్ సెంటర్ ముందు జాబ్ చాట్ ను డిస్ప్లే పెట్టాలని డిమాండ్ చేశారు. భాషా కార్యకర్తలతో పారితోషకము లేని అనేక పనులను చేపిస్తున్నారని పారితోషికములు లేని పనులు మేము చేయమని ఆశలు ప్రశ్నిస్తే కొద్దిమంది అధికారులు ఆశాలను బెదిరింపులు చేస్తున్నారని అలాంటి వారి పైన పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు
ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కల్వల లలిత, జిల్లా కార్యదర్శి జి సంధ్య, జిల్లా నాయకులు అనిత, షామా, రమా, సరిత తదితరులు పాల్గొన్నారు

# కొండా దంపతుల ఆదేశం..గోపాల నవీన్ రాజ్ నేతృత్వం..నారగోని స్వప్న మురళీ గౌడ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు భారీగా తరలిన మహిళా శ్రేణులు



**జయ శంకర్ భూపాల పల్లి జిల్లా ప్రతినిధి, జూలై 4,(తెలంగాణ పత్రిక):** సామాజిక న్యాయ పరిరక్షణే లక్ష్యంగా జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా శుక్రవారం హైద్రాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు కొండా దంపతుల ఆదేశాల మేరకు..గోపాల నవీన్ రాజ్ నేతృత్వంలో..మహిళా కాంగ్రెస్ పార్టీ వరంగల్ నగర అధ్యక్షురాలు నారగోని స్వప్న–మురళీ గౌడ్ ల ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి 100 వెహికిల్స్ లలో మహిళా కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నారగోని స్వప్న–మురళీ గౌడ్ లు మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం ఈ భారీ బహిరంగ సభను నిర్వహిస్తుందన్నారు. అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీల వర్గీకరణలాంటి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటూ..ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా..ప్రజా పాలనను అందిస్తూ...రైతు రుణమాఫీ..రైతు భరోసా..యువ వికాసం..మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ వరంగల్ ఓసిటీ క్యాంపు కార్యాలయం నుండి హైద్రాబాద్ కు తరలి వెళ్లే భారీ కాన్వాయ్ కి జెండా ఊపి ప్రారంభించారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లబ్ధిదారుల ఇంటికే నేరుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

♦ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 04) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో ఈరోజు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కు లబ్ధిదారులైన కళ్యాణం భారతమ్మ, కుటుంబ సభ్యులకు నలభై ఐదు వేల రూపాయల (45000) చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఒంటెల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి, సంధి శ్రీనివాస్ రెడ్డి, కొంకటి మధుకర్, ఒంటెల లక్ష్మరెడ్డి,గోపు బాపు రెడ్డి, లక్ష్మన్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీం జై సంవిధన్ కార్యక్రమం

♦ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 04) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జై బాపు జై భీం జై సంవిధన్ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, విచ్చేస్తున్నారు కావున చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, పిలుపు మేరకు బోయినిపల్లి మండలంలోని 23 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు భారీ బహిరంగ సభ కు తరలి వెళ్లడం జరిగింది.
ఈ కార్యక్రమనికి బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుడి శేఖర్ రెడ్డి, మెరుపుల మహేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉయ్యాలా శ్రీనివాస్ గౌడ్, పిట్టల రమేష్, మాజీ సర్పంచ్ కోరేపు నరేష్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల నగేష్, శ్రీనివాస్ రెడ్డి, ఎండీ హుస్సేన్,నల్ల మోహన్, అమ్మిగల్ల గోపాల్, మంద వెంకటేష్, ఎండీ రఫీ,జాగిరి వెంకటేష్, ధర్మయ్య మరియు బోయినిపల్లి మండలంలోని 23 గ్రామాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తిచేసుకుని ప్రభుత్వ సాయం పొందండి

♦ గోరింటాల చెక్ డ్యాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
♦ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 4 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యటించారు మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిస్తూ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా నిర్మించు కోవాలని నిర్ణీత స్థానంలో ఇల్లు నిర్మించుకోవాలని సూచిస్తూ విడుదలవారీగా మొత్తం ఐదు లక్షల ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు గోరంటాలలో ఇందిరమ్మ ఇండ్ల పనులు జాప్యం అవుతుండడంపై అసహనం వ్యక్తం చేశారు గోరంటాలలో లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి సర్వే చేసి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈ పర్యటన లో డీఆర్డీఓ శేషాద్రి, ఎంపీడీవో రాజేందర్ తహసిల్దార్ మారుతిరెడ్డి తో పాటు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అకడామిక్ అంశాలపై ఒక రోజు కార్యశాల



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 4:** స్థానిక గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల నిజామాబాద్ నందు ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో గురువారం రోజు" విద్యా రచనలు మరియు ప్రాజెక్ట్ నివేదికలు" అనే అంశంపై ఒకరోజు కార్యశాలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. పి రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ మరియు పీజీ విద్యార్థులు ఇటువంటి పరిశోధన అంశాల పైన అవగాహన పెంపొందించుకుంటే, ఉన్నత చదువులలో పరిశోధన పత్రాలను, పీహెచ్డీ థీసిస్ లను రూపొందించడం సులువవుతుందని అన్నారు. ముఖ్య వక్తలుగా విచ్చేసిన డా. జాన్ సుకుమార్ పరిశోధన పద్ధతులపై అద్భుతమైన ప్రసంగం చేశారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. మరో ముఖ్య వక్త డా. శ్యాం కుమార్ పరిశోధన నివేదికలు రూపొందించడంలో మెలకువలపై అవగాహన కలిగించారు. ఈ కార్యశాలకు కన్వీనర్ డా. ఇందూరు గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. దండు స్వామి, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం , ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. రాజేశ్, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డా. రామస్వామి, గ్రంథ పాలకుడు పూర్ణచంద్రరావు,
సీనియర్ అసిస్టెంట్ ఉదయ భాస్కర్, అధ్యాపకులు ప్రతిభ, డా. నాగజ్యోతి, లావణ్య, రాజశేఖర్, దస్తప్ప, నిఖత్ ఫాతిమా, వసంత్ జాదవ్, స్థితప్రజ్ఞ, ఎం.ఏ ఇంగ్లీష్ విద్యార్థులు, మరియు డిగ్రీ విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

# తోటి విద్యుత్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం 2,05,000



**ఆమనగల్లు జూలై 4 తెలంగాణ పత్రిక :** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ప్రైవేటు విద్యుత్ కార్మికుడు నారమోని మల్లేష్ గత నెల రోజుల క్రిందట వెల్దండ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది. వారి కుటుంబానికి విద్యుత్ శాఖలో పనిచేయు ఉద్యోగులు మరియు ఇంజనీర్లు తోటి కార్మికులు కాంట్రాక్టర్లు అందరు కలిసి మొత్తం 2 లక్షల 5000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆమన గల్లు సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడి బాలకృష్ణ, ఏఈ కడ్తల్ నరేందర్, ఆమనగల్లు ఏఈ శంకర్ నాయక్, విద్యుత్ కార్మికులు నరేందర్ రెడ్డి, లక్ష్మణ్, అశోక్, రాజశేఖర్, భానుప్రకాష్, మల్లేష్, శ్రీనివాసులు, మహేష్, మణికంఠ, మౌజం, అజీమ్, పురుషోత్తం, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన వేములవాడ అర్బన్ కాంగ్రెస్ శ్రేణులు



**వేములవాడ, జూలై,04, తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నేడు నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బహిరంగ సభకు వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరారు. గ్రామస్థాయి నుండి అభివృద్ధి చెందే విధంగా కాంగ్రెస్ నిర్ణయాలు తీసుకుంటూ సభను ఏర్పాటు చేసిందని, నేడు గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి సభకు బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కత్తి కనకయ్య, గుర్రం విద్య సాగర్, మాజీ సర్పంచ్ లు పండుగ ప్రదీప్, ఊరడి రాంరెడ్డి, నాయకులు రగుడు పరుశురాములు, వనపర్తి దేవరాజ్, ఇటిక్యాల లింగయ్య, రాజిరెడ్డి, సుదర్శన్, వంకాయల భూమయ్య, ఎర్రం ఆగయ్య, ఎర్రం సత్తయ్య, బొమ్మ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# దొంగలించిన వాహనంపై పోలీస్ అని రాసుకుని ఉన్న వ్యక్తి అరెస్టు రిమాండ్

♦ పోలీసుల విచారణలో మొబైల్ ఫోన్లో పోలీసు యూనిఫామ్ తో ఉన్న ఫోటోలు లభ్యం.
♦ గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు
♦ ఇచ్చోడ సీఐ బండారి రాజు


ichoda ci B raju



**తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– షేక్.షాకీర్ జులై 04 :–** గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి అనుమానాస్పదంగా కనిపించిన ఒక వ్యక్తిని విచారించగా, ఆ వ్యక్తి నార్నూర్ కు చెందిన నిందితుడు కుడ్మెతే నాగ రావ్(30) అని, అతనిని విచారించగా అతని మొబైల్ ఫోన్ లో పోలీసు యూనిఫామ్ ధరించి ఉన్నటువంటి తన ఫోటోలను ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశాడని అతనిపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్కు పంపడం జరిగిందని ఇచ్చోడా సిఐ బండారి రాజు తెలిపారు. గురువారం గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడిహత్నూర్ ఎక్స్ రోడ్ వద్ద నిందితుడు అనుమానాస్పదంగా ఉండగా అతనిని అరెస్టు చేసి విచారించగా, విచారణలో నిందితుడు తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ డ్రెస్ ఉన్నటువంటి యూనిఫామ్ లో ఉన్న ఫోటోను జేబులో ఉంచుకొని మరియు వాట్సాప్ నందు ఆ ఫోటోని కనబడే విధంగా ఉంచుకొని, ప్రజల వద్ద డబ్బులు వసూలు చేశానని పేర్కొన్నాడని తెలిపారు. నకిలీ పోలీసుగా ప్రవర్తిస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇతని వద్ద నుండి మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ ఎస్సై మధు కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సీతల, తీజ్ పండుగలను రాష్ట్ర పండుగ గా గుర్తించాలి



**మఠంపల్లి, జూలై4(తెలంగాణ పత్రిక) :** గిరిజనుల తరతరాలుగా , పవిత్రంగా, జరుపుకునే, శీతల, తీజ్ పండుగలను రాష్ట్ర పండుగ గుర్తించాలని సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు నాగేశ్వరావు నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమెరకు తహసీల్దార్ మంగకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ గిరిజనులు లంబాడీలు అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రంగా జరుపుకునే శీతల, తీజ్, పండుగలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర పండుగ గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు..ఈ సమావేశంలో గిరిజన నాయకులు భూక్య తులసినాయక్, రమవత్ చాందు నాయక్, మాలతు వెంకటేష్ నాయక్, మూడవత్ వి భాయ్ , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని మృతి పై విచారణ జరిపించాలి



**వర్ధన్నపేట, జూలై 4 (తెలంగాణ పత్రిక) :** పరకాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకుని మరణించిన పదవ తరగతి విద్యార్థిని శ్రావణి మృతి పై విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ డిమాండ్ చేశారు. పర్వతగిరి మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థిని యొక్క తండ్రి ఉపాధ్యాయుల వేధింపుల కారణంగానే తన కూతురు మరణించిందని ఫిర్యాదు చేసిన నేపథ్యంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు గారె జయరాజ్ జంగిలి యాకయ్య లు మాట్లాడుతూ విద్యార్థిని మృతి చెందిన అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని తరలించే ప్రయత్నం ప్రిన్సిపల్ ఎందుకు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు? విద్యార్థిని మృతిపట్ల అనేక అనుమానాలు ఉన్నాయని, విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. స్వేరోస్ వరంగల్ జిల్లా కమిటీ పక్షాన వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

# శెట్టిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉచిత డైరీల పంపిణీ



**ఆమనగల్లు జూలై 4 తెలంగాణ పత్రిక :** రంగారెడ్డి జిల్లా శెట్టిపల్లి ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కొమ్ము సాయికుమార్ తండ్రి నరసింహ గారిచేత ఉచితంగా డైరీల పంపిణీ చేయడం జరిగింది. ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు అందరూ గవర్నమెంట్ పాఠశాలలో చదవలనే ఉద్దేశంతో ఈ చిన్న సహాయం చేయడం జరిగిందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యం. శ్రీను (మాజీ సర్పంచ్), కొమ్ము నరసింహ, కొమ్ము శ్రీను మరియు జలగం మహేష్ తదితరులు పాల్గొన్నారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## సైనిక సంక్షేమ నిధికి గల్ఫ్ వారధి సంఘం విరాళం



**రాయికల్ జూలై 4 (తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన దుబాయ్ వారధి సంఘం సభ్యులు సైనిక సంక్షేమ నిధికి రూ. 20,000 విరాళంగా అందజేశారు. రామాజీపేట గ్రామానికి చెందిన పలువురు యువకులు ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశానికి వెళ్లి కూలి పనులు చేస్తూ ఒక పక్క కుటుంబానికి చేయూతనందిస్తూ సామాజిక సేవకు తమ వంతు కృషి చేస్తున్నారు దీనిలో భాగంగానే ఇటీవల గ్రామానికి చెందిన పలువురు పేద కుటుంబాలకు ఆర్థిక చేతను అందజేశారు కాదా శుక్రవారం వారధి సంఘ సభ్యులు కలిసి సైనిక సంక్షేమ నిధికి రూ. 20,000 జమ చేసి వాటి డిడిని రాయికల్ తహసిల్దార్ నాగార్జున కు వారధి సంఘం సభ్యులు అందజేశారు .ఈ కార్యక్రమంలో దుబాయ్ వారధి సంఘం సభ్యులు మాజీ సర్పంచ్ దశమంద వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ ఆర్మూరీ నరేందర్, ఆకుల సత్యం,పల్లికొండ రాజేందర్,పల్లికొండ రాజేష్,రాజు,కనికరపు రాజేష్, గ్రామ నాయకులు కోల రాజు, ఏనుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమానలు విధిస్తాం కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 04 ( తెలంగాణ పత్రిక ) :**పెద్దపల్లి పట్టణ ప్రజలు దుకాణ యజమానులు రోడ్లపై చెత్త వేస్తే జరిమానలు తప్పవన్నారు మున్సిపల్ కమిషనర్ ఆదేశాలమేరకు శుక్రవారం రోడ్డు పైన చెత్త వేసినందుకు గాను దుకాణ యజమానికి 3,000 రూపాయల జరిమాన విధించడముజరిగిందన్నారు ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, ప్రదీప్ వార్డ్ ఆఫీసర్ అరవింద్ సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి



**తెలంగాణ పత్రిక ( ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):**మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలో ని మెడికల్ కళాశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కాలేజీ ప్రిన్సిపల్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన వాతావరణాన్ని అందించేందుకు, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగస్వాములై మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని అన్నారు . వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా కాలుష్యాన్ని నియంత్రించేందుకు చెట్లను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ కళాశాల సూపర్టెండేట్ పాషా, శ్యాంబాబు, సుమంత్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ లలిత ఏపీవో బుచ్చన్న వైద్య విద్యార్థులు మెడికల్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకోవడానికి దారి ఇవ్వండి

- 15 పిట్ల దారి ఇవ్వండి గంగపుత్రులు
- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన గంగపుత్రులు



**వేములవాడ, జూలై,04, తెలంగాణ పత్రిక :**వేములవాడ పట్టణంలోని మూల వాగు బ్రిడ్జి వద్ద నెలకొన్న గంగమ్మ తల్లిని దర్శించుకోవడానికి దారి లేదని శుక్రవారం రోజున గంగపుత్రులు మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల సంవత్సరాల నుండి మేము కుల దైవంగా భావించే గంగమ్మ గుడికి నిత్యం పూజలు జరుపుకుంటూ వస్తున్నాము. అయితే మున్సిపల్ అధికారులు కూరగాయలు అమ్మే విక్రయదారులకు స్టాల్స్ ఏర్పాటు చేసే క్రమంలో గంగమ్మ గుడికి వెళ్లే మార్గాన దారి చిన్నదిగా వదిలేసినారు. అక్కడికి వచ్చే భక్తులకు ఇరుకుగా మారి ఇబ్బందికరంగా ఉందని 15 ఫీట్ల దారి కావాలని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం ఇవ్వగా వారు స్పందిస్తూ తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు కూర పర్షయ్య, పంపరి దేవయ్య, కూర జంపయ్య కూర ఎల్లయ్య, పంపరి గోపాల్, పూస రమేష్, కూర దేవేందర్, దివిటీ గణేష్, కూర అనిల్ తదితరులు గంగపుత్ర సభ్యులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా

### నివాళులర్పించిన మాజీ జెడ్పి చైర్ పర్సన్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జులై 4 :**తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప మహానీయుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.గొల్ల కుర్మల అభ్యున్నతి కి కేసీఆర్ ఎంతో కృషి చేశారు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గొల్ల కుర్మలకు గొర్రెలు ఇస్తామని ఇంకా ఎందుకు ఇవ్వడం లేదు అని ప్రశ్నించారు.తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం.నేడు ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము.దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి ని పుణికి పుచ్చుకొని సాధించుకున్న తెలంగాణ లో వారి ఆశయ సాధనలకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు దయాల మల్లారెడ్డి వొళ్ళేం మల్లేశం బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు

- ఆపధకాలంలో కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజు కి కృతజ్ఞతలు తెలిపిన సింగారపు ప్రియాంజలి కుటుంబ సభ్యుల



**వర్ధన్నపేట జులై 4 (తెలంగాణ పత్రిక) :**వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండల పరిధిలోని వనమాలకనపర్తి చెందిన సింగారపు మొండయ్య కుమార్తె సింగారపు ప్రియాంజలి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న క్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో బాధిత కుటుంబానికి రూ. 2,25,000 రూపాయల ఎల్ఓసి కాపీని బాధిత కుటుంబ సభ్యులు అందజేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసన సభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.

## తొలి అంతర్జాతీయ వలస కార్మికుల మలేషియా సదస్సు



**గొల్లపల్లి జూలై 04 తెలంగాణ పత్రిక :**బి డబ్ల్యు .ఐ, సంస్థ ద్వారా అంతర్జాతీయ వలస కార్మికుల సదస్సు ,రాయల్ సిగ్నేచర్ హోటల్ లో, స్వాగతం పాటతో ప్రారంభించబడిన
ఇట్టి అంతర్జాతీయ సదస్సులో ఇండోనేషియా, పిలిపిని, ఇండియా, బంగ్లాదేశ్, నేపాల్, మలేషియా, కతర్ ,బెహరాన్, క్రోసియా, దేశాలు పాల్గొన్నవి, మొదటగా బి డబ్ల్యు, ఐ, ఏషియన్ ఇన్చార్జి రాజీవ్ శర్మ ఆసియన్ కార్మికుల హక్కుల తరఫున మాట్లాడగా,గల్ఫ్ దేశాల తరుపునఇండియా నుండి కతర్ దేశానికి వలస వెళ్లిన సుందరగిరి శంకర్ గౌడ్ దేశాల హక్కుల గురించి మాట్లాడారు ఈ తొమ్మిది దేశాల నుండి నాలుగు గ్రూపులుగా, విభజించి తమ తమ దేశాల కార్మికుల చట్టాలను వివరించారు అనంతరం భారతీయ కార్మికుల హక్కుల గురించి ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైడ్ల రాజిరెడ్డి వివరించారు
ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుండి 30 పైగా మంది ప్రతినిధులు పాల్గొన్నారు

## " ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గాంధారి మండల కమిటీ ఎన్నిక"

- మండల అధ్యక్షులుగా తేజవత్ మోతిరంనాయక్
- ప్రధాన కార్యదర్శిగా బాధవత్ దశరత్



**ఎల్లారెడ్డి, జులై4(తెలంగాణ పత్రిక):**ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గ్రామీణ స్థాయిలో విస్తృతంగా బలోపేతం చేయడానికి జిల్లాలో ఈనెల ఆఖరిలోపు మండలా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసేందుకు కమిటీలు నిర్మించడం జరిగిందని కామారెడ్డి జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ సురేందర్ పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం గాంధారి మండలంలో ఆల్ ఇండియా బంజారా నూతన కమిటీని జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ నాయక్,జిల్లా ఎన్నికల అధికారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతీసింగ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.గాంధారి మండల అధ్యక్షులుగా తేజావత్ మోతీరాం,మండల ప్రధాన కార్యదర్శిగా బాధవత్ దశరథ్,మండల ఉపాధ్యక్షులుగా నేనావత్ శ్రీనివాస్,అంగోత్ ప్రకాష్, నేనావత్ గణేష్,జాయింట్ సెక్రెటరీగా దేవసోత్ రాందాస్,ధరావత్ దేవాల, ఆర్గనైజేషన్ సెక్రెటరీగా ధరవత్ జేత్రం,కోశాధికారిగా మాలోత్ సర్దార్,గౌరవ అధ్యక్షులుగా జరుపుల జగ్మాల్ ను నియమించి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో గాంధారి మండలంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘాన్ని బలోపేతం చేసి బంజారాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు.తమకు కమిటీలో చోటు కల్పించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రవణ్ నాయక్, సదర్ నాయక్,మోతిరం నాయక్,లాస్కర్ నాయక్, ఆనంద్ రావు,మోతిలాల్ నాయక్,మోహన్ నాయక్,రమేష్,ఓంకార్,హెమ్ సింగ్,గణేష్,దేవిసింగ్,ఆయా తాండల నాయక్,కార్బరిలు పాల్గొన్నారు.

## ధన్పాల్ సూర్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాద పరిషత్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 4:**నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధనపల్ సూర్యనారాయణ జన్మదినం సందర్భంగా వారికి న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ జన హృదయ నేత ధర్మ పరిరక్షకులు పేదవారికి అండగా నిలబడేటువంటి నీతి నిజాయితీ నిబద్ధత కలిగినటువంటి నాయకుడు ధన్పాల్ సూర్యనారాయణ గారిని వారు భవిష్యత్తులో ఇలాంటి అనేకమైనటువంటి జన్మదినాలు జరుపుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ సీనియర్ నాయకులు రాజకుమార్ సుబేదార్ పిల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంటలో రైతుల ఫార్మర్ రిజిస్ట్రీ లో భాగంగా ఆన్లైన్ నమోదు కార్యక్రమం



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 4 :**కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీలో భాగంగా రైతు గుర్తింపు కార్డు కొరకు ఆన్లైన్లో నమోదు చేయడం జరిగింది ఈ గుర్తింపు కార్డు వలన కేంద్ర ప్రభుత్వం పథకాలు రైతులు నేరుగా పొందవచ్చు అనగా పి ఎం కిషన్ వంటి పథకాలు అలాంటివి పొందవచ్చు ఈ గుర్తింపు కార్డు కొరకు రైతు యొక్క ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డుకి లింకు ఉన్న మొబైల్ ఫోన్ తీసుకొని వెళ్లి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి హరీష్, రైతులు పాల్గొన్నారు

## కలెక్టరేట్లో ఘనంగా జరిగిన మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి



**కామారెడ్డి ,జూలై 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్లో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత కొణిజేటి రోశయ్య 4వ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరైన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కొనిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2009 నుండి 2010 సంవత్సరం వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, తదనంతరం కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల గవర్నర్ గా పనిచేయడమే కాకుండా చాలా పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా పనిచేసి తన రాజకీయ అనుభవంతో ప్రజలకు విశేష సేవ చేశారని ఆయన సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చందర్ నాయక్, విక్టర్, రవికు మార్, టిజిఓ సెక్రటరీ సాయి రెడ్డి, టిఎన్జీవో అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సభ్యులు, జిల్లా అధికారులు, ఆర్యవైశ్య సంఘం ప్రతి నిధులు, కలెక్టరేట్ ఏవో సయ్యద్ మస రాద్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశానికి బయలుదేరిన నాయకులు

- మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు



**సూర్యాపేట జిల్లా బ్యూరో, జూలై 04 (తెలంగాణ పత్రిక):** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హాజరయ్యే కార్యక్రమానికి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపుమేరకు ఎల్బీ స్టేడియం కు బయలుదేరిన హుజూర్ నగర్ పట్టణ ముఖ్య నాయకులు మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి వీరబాబు , పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కస్తాల రవీంద్ర, పట్టణ సోషల్ మీడియా కందుకూరి రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి పున్నయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 4 తెలంగాణ పత్రిక :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డా. కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా రోశయ్య సేవలు నిరూపితమైందని, ఒక నిస్వార్థ సేవాభావంతో కూడిన నాయకుడు. పదవులు కోసం కాక, పరిపాలన కోసం జీవించిన మహనీయుడన్నారు. సాధారణ కుటుం బం నుంచి వచ్చి అసాధారణ నాయకుడిగా ఎదిగిన రోశయ్య, స్వచ్ఛత, పరిపాలనలో నిబద్ధతకు గుర్తుగా నిలిచారన్నారు. ఆయన పాలన అనుభవం, ఆర్థిక మేధస్సు, రాజకీయ నైపుణ్యం తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు నరసింహ రెడ్డి, రమణ, సరోజ, విష్ణువర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అధికారి పర్యటన



**తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):** సింగరేణి పర్యావరణ, అటవీ శాఖ సలహాదారు మోహన్ పరిగన్ బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం విజయభాస్కర్ రెడ్డి తో కలిసి శుక్రవారం బెల్లంపల్లి ఏరియా లో పర్యటించారు. గోలేటి సి హెచ్ పి వద్ద మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు.. గోలేటి లోని నర్సరీ లో పర్యటించి మొక్కల రకాలు వాటిని సంరక్షిస్తున్న వివరాలు తెలుసుకున్నారు. వచ్చే ఏడాది మరిన్ని మొక్కలు అధికంగా పెంచాలని సూచించారు. అటవీ భూములను పరిరక్షించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కె రాజమల్లు, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి హరీష్, జూనియర్ ఫారెస్ట్ అధికారిణి సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు



- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ

**తెలంగాణ పత్రిక (కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):**అర్హులైన దివ్యాంగులకు మాత్రమే సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరాన్ని సందర్శించి క్యాంపు నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న సదరం శిబిరం ద్వారా అర్హులైన దివ్యాంగులకు ధ్రువపత్రాలు మంజూరు చేయాలని, పారదర్శకంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. శిబిరానికి హాజరైన దివ్యాంగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సదరం శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి చదరం సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. శిబిరానికి హాజరైన దివ్యాంగ అభ్యర్థులతో మాట్లాడుతూ వారికి అందుతున్న సేవలు, సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు
అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అవసరమైన సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, వైద్యాధికారులు, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి



**పోతంగల్ తెలంగాణ పత్రిక జూలై 4 :**పోతంగల్ మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి మాజీ సర్పంచులు కురుమగొల్ల నాయకులు నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి సందర్భంగా పలువురు మాట్లాడుతూ... భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం పోరాటం చేసిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సాయిధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని గుర్తు చేశారు ఆయన చేసిన త్యాగాలను మర్చిపోలేమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేసిన ఆశ సాధనాలకు ప్రతి ఒక్కరు ప్రతి యువకుడు కృషి చేయాలని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కృషి చేసిన మహా గొప్ప వీరుడు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు వర్ని శంకర్ గంట్ల విట్టల్ ఇరుగొండ సితాలే విజయ్ శ్రీ వివేకానంద యూత్ కమిటీ సభ్యులు భీమ్రావు పటేల్ కురుమ గొల్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబారిపేట గ్రామానికి దూరంగా సెల్ టవర్ నిర్మాణం చేపట్టాలి



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 4 :**కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో ఒకటో వార్డులో సెల్ టవర్ నిర్మాణం ఆపేయాలని వార్డు ప్రజలు గ్రామపంచాయతీ వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు సెల్ నిర్మాణం చేస్తే రేడియేషన్ ప్రభావం వల్ల తమకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వాపోయారు ఈ సెల్ టవర్ నిర్మాణం గ్రామానికి దూరంగా చేపట్టాలని కోరారు అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కు వినతి పత్రం అందజేశారు

# యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి కథలాపూర్ ఎస్సై



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 4 :**జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో యువత మత్తు, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని కథలాపూర్ ఎస్సై నవీన్ కుమార్ పేర్కొన్నారు గురువారం కథలాపూర్ మండల కేంద్రంలో పోలీస్, పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు గంజాయిని తరిమేద్దాం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు బస్టాండ్ కూడలి వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు పాఠశాల బాధ్యులు ఆకుల రాజేష్, రంజిత్, రాజేందర్, పోలీస్ శాఖ వారు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కేజీ విల్ ట్రాక్టర్లు డాంబర్ రోడ్లపై తిరుగుతే చట్టారీత్యా చర్యలు తప్పవు రేగోడు ఎస్సై పోచయ్య



**(తెలంగాణ పత్రిక రేగోడు జులై 4):** కేజీ విల్ ట్రాక్టర్ లు రోడ్లపై తిపితే చర్యలు తప్పవని రేగోడు ఎస్ఐ పోచయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ విల్ ట్రాక్టర్లు రోడ్లపై తిరుగుతే రోడ్లు పడవుతాయని ఆయన అన్నారు. రోడ్లు దెబ్బ తినడంతో పాటు టూ వీలర్ వాహనా దారులకు ఇబ్బందులు కలగడంతో పాటు ప్రమాదలు జరుగు తాయని ఆయన తెలిపారు. అందువలన కేజీ విల్ ట్రాక్టర్లు రోడ్లపై నడిపితే జరిమానాలతో పాటు చట్ట రిత్య చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# గ్రామాభివృద్ధి నా ధ్యేయం

- ♦ పరిస్థితుల దృష్ట్యా, లేట్ అయిన లేటెస్ట్ గా అభివృద్ధికి ముందుంటా.
- ♦ సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యదర్శి,శ్రీకాంత్







**మణుగూరు జులై 4/ తెలంగాణ పత్రిక న్యూస్ :**మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి సమితి సింగారంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ గ్రామ ప్రజలు కనీస సౌకర్యాలకు గురికాకుండా వీధి వీధిలో డ్రైనేజీ, కాలువలు శుభ్రత, మంచినీరు అందించే విషయంలో సత్వరమే చర్యలు తీసుకుంటున్నానని కార్యదర్శి శ్రీకాంత్ తెలంగాణ పత్రిక విలేఖరికి శుక్రవారం చరవాణి ద్వారా ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నేను అధికారిగా ఉన్నాననే అహం లేకుండా, నేను కూడా గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గానే గ్రామ అభివృద్ధిలో భాగస్వామిని అవుతున్నానని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లు లేకపోవడం కొంతమేరకు అభివృద్ధిలో ఆలస్యం అవుతుందని తెలిపారు. ప్రస్తుతం మేజర్ గ్రామపంచాయతీ సింగారం మొత్తం కూడా ప్రతి వీధిని సున్నితంగా సమీక్షించడం అక్కడక్కడా సమస్యలకు పరిష్కారం చేస్తున్నానని తెలిపారు. అలాగే నాపై అధికారుల యొక్క సూచనలు మేరకు నా విధి, నిర్వహణ లో ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా చూస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. వర్షాకాలం వస్తుందంటే గ్రామాల లో డ్రైనేజీ సైడ్ కాలువలు రోడ్ల మరమ్మతులు తప్పకుండా శుభ్రం చేయాల్సి వస్తుందని తెలిపారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాజీవ్ గాంధీ నగర్ గిరిజన స్టోర్ వీధిలో మురుగునీరు చేరి రోడ్లమీదకి పారుతుండడం, కాలువలు నుండి డ్రైనేజీ వ్యవస్థ దెబ్బ తినడంతో, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి తన కార్యకర్తలతో ఆ ప్రాంతం మొత్తం సమీక్షించడం పత్రికల ద్వారా తెలుసుకున్నానని తెలిపారు. అయితే గత నెలలో అంత తీవ్రత లేకపోవడం ఈ మధ్య వర్షాలు ఎక్కువగా కురవడంతో స్థానికులు కొంచెం ఇబ్బందులకు గురయ్యారని వెంటనే పంచాయతీ సిబ్బందితో ఆ ప్రాంతం అంతా శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ దోమలు ఈగలు ఇళ్లల్లోకి రాకుండా పిచికారి చేయిస్తున్నానని తెలిపారు. అలాగే ఈ వర్షాకాలంలో గ్రామ ప్రజలకు రాకపోకలకు, ఎలాంటి అంతరాయం జరగకుండా తన సిబ్బందితో ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తానని తెలిపారు. అదేవిధంగా సమయాభావం వల్ల కొంత ఆలస్యమైనా ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి
# సిఐటియు మండల కోశాధికారి బిక్షపతి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక 4 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద సిఐటియు మండల కోశాధికారి బిక్షపతి ఆధ్వర్యంలో జూలై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిఐటియు మండల కోశాధికారి బిక్షపతి మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఎ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నదని. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకొన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చి, వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్ళుగా కార్మికవర్గం చేస్తున్న ఆందోళనా, పోరాటాలతో లేబర్ కొడ్లు అమలు 5 సంవత్సరాలు ఆలస్యమైనా, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నది. 2025-26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని సామాజిక సంక్షేమానికి కోతలు పెడుతూ సామాన్యులపై భారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రాయితీలు ప్రకటించిందని అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా, ఈ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణారహితంగా అమలు చేస్తున్నదని కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించు కొనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు జులై 09న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయి అని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మికవర్గం జులై 09న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని, సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన శాతం గా వున్న పెట్టుబడిదారుల వద్ద 70 శాతం ఆదాయం పోగుపడగా, 50 శాతం ప్రజల వద్ద కేవలం 3 శాతం మాత్రమే వుండి రోజు గడవడమే కష్టంగా మారిందని పేదరికం 17 శాతం పెరిగిందని, పెరిగిన ద్రవ్యోల్బణం, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు కార్మిక, పేద ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీల్లో సుమారుగా 60,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డ్రైనేజి, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠ ధామాలు తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారీగా పనులు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా సేవలందిస్తున్నారు. ఏళ్ళ తరబడి పనిచేసిన వారికి పని భద్రత, పర్మినెంట్, కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, ప్రమాదబీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను సమర్థవంతంగా నడిపేందుకు, మారుమూల ప్రాంతాల ప్రజల సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు, ప్రభుత్వ ఫలాలను అందరికీ అందించేందుకు స్థానిక సంస్థలను ఏర్పాటు చేశారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన స్థానిక సంస్థల అభివృద్ధికి, జనాభా ఆధారంగా నిధులు కేటాయించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయి అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కోశాధికారి బిక్షపతి, సకులవ్వ, బాబాయ్, రవి, ఈరవోయిన రాజు, తిరిగి లక్ష్మి, రావోసు లక్ష్మి. ఎల్లం గారి లక్ష్మి, ఎల్లవ్వ, బండమీది శంకరయ్య, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి : జిల్లా కలెక్టర్





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 04 (తెలంగాణ పత్రిక) :**విద్యార్థిని,విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని,నాణ్యమైన భోజనాన్ని వండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం రోజు భువనగిరి పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్,హాస్టల్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.స్కూల్,హాస్టల్ యొక్క నిర్వహణ తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ లో విద్యార్థులకి వండిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. వండిన అన్నం,గుడ్లు,పెరుగు, కూరలు పరిశీలించారు.విద్యార్థులను భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.ఈరోజు ఏం భోజనం పెట్టారు మెనూ పాటించారా లేదా అని విద్యార్థులను, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మెనూలో ఉన్నది కాకుండా పిల్లలకు వేరేది వండి పెడితే కఠిన చర్యలు తప్పదన్నారు.విద్యార్థులకి పెట్టే భోజనంలో నాణ్యత సరిగా లేదని అన్నారు.విద్యార్థులకు వండే భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలి అన్నారు.విద్యార్థులకి మెనూ ప్రకారం అందాల్సిన ఆహారం కచ్చితంగా పెట్టాలని, లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు.చింతపండు నాణ్యత లేదని మార్చుకోవాల్సి సూచించారు. మెనూ సరిగా పాటించకపోతే వార్డెన్ పై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సార్ కన్ను పడితే ఖాతమే

- ♦ శ్రీనివాస్ కాలనీలో సారువారి చేతి వాటం బహుభాగట
- ♦ కలెక్టర్ కాపాడిన భూముల సైతం విక్రయాలు
- ♦ పాల్వంచ, 59 జీవోతో సొంత వారికే ప్రభుత్వ భూమిని రెగ్యులేషన్
- ♦ తాసిల్దార్ పనితనంపై పలు ప్రదేశాలలో భారీ విమర్శలు
- ♦ సర్కార్ స్థలాలు అంటే సార్ కి మహా అత్యుత్సాహమే



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 4 (తెలంగాణ పత్రిక) :**ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రెవెన్యూ సంబంధించిన ఆస్తులను కాపాడవలసిన మండల తాసిల్దార్లు అచ్యుత్వాహం ప్రదర్శించి ప్రభుత్వ భూములను కనుమరుగయ్యే స్థితికి తీసుకురావటం నియోజకవర్గం లోను సంచలనం సృష్టిస్తుంది. కొందరు అధికారులు విధి నిర్వహణలో భాగంగా ఎక్కడ విధులు నిర్వహిస్తే అట్టి ప్రదేశంలో ఉన్న ప్రభుత్వం భూములపై పెత్తనం చెలాయించి ప్రభుత్వం భూములను విక్రయాలు జరిపించే సందర్భాలు సంతరించుకుంటున్నాయి. జిల్లా కలెక్టర్లు సైతం ఫెన్సింగ్ వంటి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేస్తే తాసిల్దార్లు అట్టి ఫెన్సింగ్ ను తొలగించి దర్జాగా విక్రయాలు జరిపించుకున్నారన్న ప్రచారం సైతం నేటికీ అట్టి ప్రాంతాల్లో జోరుగా ప్రచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. కొందరి అధికారులు పాల్వంచ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర్లు కు 58. 59, జీవోతో ప్రభుత్వం భూమిని సైతం రెగ్యులేషన్స్ జరిపించి యదేచ్ఛగా రిజిస్ట్రేషన్ కొనసాగించి సొంత వారికి కట్టబెట్టిన సంఘటనలు లేకపోలేదు. ఇటువంటి తాసిల్దారు పనితనంపై ఆయా ప్రాంతంలో భారీ స్థాయిలో నేటికీ విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. సారువారికి సర్కారు భూములు అంటే చులకన ఎక్కువే అన్నట్లుగా ఉండటంతో ముడుపులు గట్టిగానే ముడుతున్నట్లు ప్రచారం సైతం భారీగానే కొనసాగినట్లు విశ్వసినీయ సమాచారం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ఓ రెవెన్యూ కార్యాలయంలోని గిరిదావర్ కి బాస్ అయినవారు ఇటువంటి ఘనకారాలు చేశారంటే ఇప్పటికీ ఆయా ప్రాంతంలో వారి పేరు మారుపోవుతుందని ప్రచారం సైతం భారీగా కొనసాగుతుంది.గత కొంత కాలంలో పాల్వంచ, శ్రీనివాస కాలనీ భారీ కుంభకోణమేనా!

నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలో పనిచేస్తున్న సర్కార్ అధికారి గత కొంతకాలం క్రితం పాల్వంచ, శ్రీనివాసపురంలోని తాసిల్దార్ గా విధులు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం అట్టు సందర్భంలో అప్పటి జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించిన రంజిత్ కుమార్ సమయంలో ఓ అధికారి అయిన స్వామి 444 సర్వే నెంబర్ భూమిలో కొంత భూమికి (ఫెన్సింగ్) రక్షణ కవచం ఏర్పాటు చేసినట్లు విశ్వసనీయ సమాచారం తదుపరి నవీన్ కుమార్ శర్మ అనే డిప్యూటీ తాసిల్దార్ అట్ట భూమిని కాపాడుతున్న సమయంలో దొరగారు తాసిల్దార్ బాధితులు రావటంతో పాల్వంచలో అడుగుపెట్టడం 444 సర్వే నెంబర్ లో అందరు అధికారులు కాపాడుతున్న భూమిని యదేచ్ఛగా విక్రయాలు జరిపి భారీ స్థాయిలో కాసులను కూడబెట్టుకున్నట్లు నేటికీ ఆ ప్రాంతంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. 59 జీవోతో రెగ్యులేషన్స్ చేసి సొంత వారికే కట్టబెట్టిన ఘనత వారికే సొంతంప్రభుత్వం భూములపై బాధ్యత కలిగిన అధికారి 59 జీవోతో 444 సర్వే నెంబర్ లో సుమారు సొంతవారికి 500 గజాల భూమిని కొత్తగూడెం సబ్ రిజిస్టార్ కార్యాలయంలో క్రమబద్ధీకరణ జరిపించి సొంత బంధువులకు కట్టబెట్టిన ఘనత వారికే సొంతం అన్నట్లుగా నేటికీ పలు ప్రభుత్వ కార్యాలయాల్లో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి ప్రభుత్వం భూములపై బాధ్యత కలిగిన తాసిల్దార్ లే ఇటువంటి కబ్జాలకు పాల్పడితే సామాన్య ప్రజలు పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించే స్థాయికి ఉందని దొరవారి పనితనం అంత డొల్లే అన్నట్లుగా సారు వారు నడుచుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి 2022- 23 సంవత్సరం నందు దొరవారు పనిచేసిన ప్రదేశాలలో భారీ అక్రమాలపై విచారణ చేపట్టాలని అలాగే పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస్ కాలనీ సమీపంలో 444 సర్వే నెంబర్ పై విచారణ కొనసాగిస్తే భారీ అక్రమాలు బయటపడే అవకాశం ఉంటుందని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# మహనీయుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**తెలంగాణ పత్రిక (కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):** రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి మనమందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, యాదవ సంఘాల నాయకులు, వైశ్య సంఘాల నాయకులు, అధికారులతో కలిసి దొడ్డి కొమురయ్య, కొణిజేటి రోశయ్య చిత్రపటాల వద్ద జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన మహనీయులు అందరిని స్మరించుకుంటూ వారి త్యాగాల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కలిసి కృషి చేద్దామని అన్నారు. తెలంగాణ సాయుధం పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య బహుజనుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్ర గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య గొప్ప ఆర్థికవేత్త అని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ఆర్థిక మంత్రిగా పనిచేసే 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన మేధావి అని తెలిపారు. మహనీయుల త్యాగాలను, సేవలను భావితరాల వారికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్, ఆసిఫాబాద్ మాజీ ఎం పి పి అరిగెల మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలువేరు వెంకన్న, యాదవ, వైశ్య సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 4 తెలంగాణ పత్రిక :** గురువారం రోజున ప్రజలకు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. లక్ష్మణచందా మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలు, అంగన్వాడీలు, ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని అవసరమైన సదుపాయాలు, మందులు అందుబాటులో ఉండాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగుపరిచి, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని వైద్యులకు సూచించారు.

అనంతరం జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి, తరగతుల పరిస్థితి, మిడ్డే మీల్, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల విద్యా స్థాయి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీషు, గణిత పాఠాలు చేయించి వారిని ప్రోత్సహించారు. వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. వన మహోత్సవంలో విద్యార్థుల భాగస్వామ్యం పెంచాలన్నారు. అంగన్వాడీలలో చిన్నారులకు పోషకాహారం, బొమ్మల పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు.

తర్వాత గ్రోమోర్ ఎరువుల దుకాణంలో నిల్వలు, రిజిస్టర్లు, విక్రయ వివరాలను తనిఖీ చేసిన కలెక్టర్, రైతులకు నకిలీ విత్తనాలు, మందులు విక్రయించకూడదని ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జులై నెలకు అవసరమైన 9000 మెట్రిక్ టన్నుల యూరియా గాను ఇప్పటివరకు 8800 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎరువులు సమయానికి అందేలా మండల వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పంపిణీ కొనసాగుతోందన్నారు. ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే, సంబంధిత షాపులపై చర్యలు తీసుకోవడంతోపాటు %వీ్రా% ధరలకు విక్రయించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాధికారి రామారావు, జిల్లా వైద్యాధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎంఈఓ అశోక్ వర్మ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు

- ఉద్యమ కారుడు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమరయ్య.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





**ఏటూరునాగారం(ములుగు)జులై4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమ కారుడు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమరయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారుశుక్రవారం శ్రీ దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిపురస్కరించుకొని జిల్లా సంక్షేమ భవన్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో
శ్రీ దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణం, తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సర్దార్ సింగ్, నరిగె రాజుకుమార్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, సాంబయ్య జిల్లా కురుమ సంఘం ఉప అధ్యక్షుడు, యార మల్లయ్య, గోవింద రాజుకుమార్ కురుమ యువ చైతన్య అధ్యక్షుడు నరిగె సంపత్ ములుగు మండల అధ్యక్షుడు రాసా కుమార్ ములుగు జిల్లా కోశాధికారి, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియషణ్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మన్, బిసి కార్యాలయ సిబ్బంది, బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, మానస, రేణుక, సాదలు, కుమారస్వామి, ప్రతాప్, గోపాల్ చారి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందించాలి

- విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు
- మంచి పౌష్టికాహారం అందించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





**ఏటూరునాగారం(ములుగు)జులై4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందజేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ఏటూర్ నాగారం మండలంచిన్న బోయినపల్లి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిసరాలను పరిశీలించడంతో పాటు వంట గదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ భోజనం చేశారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం తో విద్యార్థులు చాలా ఆనంద పడ్డారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయులు నిత్యం పరిశీలిస్తూ ఉన్నత చదువులు చదివే విధంగా నాణ్యమైన బోధన చేయాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన మేరకు ప్రతిరోజు మెనూ పాటించాలని, సమయానికి ఆహారం అందించడంతో పాటు విద్యను బోధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించాలని, కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ టి డి ఓ క్షేత్రయ్య, తహసిల్దార్ జగదీశ్వర్, ఎం పి డి ఓ కుమార్ యాదవ్, పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు ఈసం రమేష్ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధిగా గొప్ప సేవలందించారు

- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే.రోశయ్య జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





**ఏటూరునాగారం(ములుగు) జులై4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శు క్రవారం కలెక్టరేట్ లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా పౌర సంబంధాల అధికారి యం డి రఫిక్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, సలీం రోశయ్య చిత్రప టానికి పూల మాలలు వేసిఘనంగానివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్రముఖ్య మంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు.
రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గు ర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొని రోశయ్యసేవల్నిస్మరించుకున్నారు.

# గోదావరి నీటి ప్రభావం పెరిగింది ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





**ఏటూరునాగారం(జులై) తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** గోదావరి ప్రభావం పెరిగిందాని, ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం ఏటూరు నాగారం మండలంలోని రామన్న గూడెం కరకట్టను, మంగపేట లోని పొడుమూరు కరకట్టను, వరద తీరాన్నిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వరద కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, సకాలంలో నివాస గ్రామాలను ఖాళీ చేయాల్సిన అవసరం తలెత్తిన పక్షంలో తగిన చర్యలు తీసుకోవడానికి, గోదావరి నదిలో నీటి మట్టాన్ని నిరంతరం పై అధికారులకు నివేదించాలని సాగునీటి శాఖ, ఎంపీడీఓ, తహసీల్దార్, సిబ్బందికి సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో తగినంత ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు.
గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుదలపై 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, వరద సమయంలో సకాలంలో చర్యలు తీసుకోవడానికి కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, తహసిల్దార్ జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు ఎస్సై సునీల్



**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 4 :** కోటగిరి మండల కేంద్రంలో కోటగిరి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థు లకు మాదక ద్రావ్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడుతూ.... దేశాన్ని పట్టి పీడిస్తున్న మత్తు పదార్థాల జోలికి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు యువత వెళ్లద్దని విద్యార్థులకు సూచి చారు. గ్రామీణ ప్రాంతాలలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రులు కోల్పోయిన యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్సై సునీల్ కళాశాల ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ వ్యాధులతో వచ్చే రోగులకు డాక్టర్లు నాణ్యమైన వైద్యం అందించాలి : జిల్లా కలెక్టర్






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 04 (తెలంగాణ పత్రిక) :** వివిధ వ్యాధులతో వచ్చే పేషెంట్లకు ప్రభు త్వ ఆసుపత్రుల డాక్టర్లు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజు యాదగిరి గుట్ట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి లో ల్యాబ్,ఫార్మసీ, ఎమర్జెన్సీ వార్డు లను పరిశీలి ంచారు. ఆసుపత్రి లోని అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి ఎంత మంది సిబ్బంది విధులకు హాజరయ్యారని అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్స్,హాస్పిటల్ సిబ్బంది రెగ్యులర్ గా వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓపి రిజిస్టర్ ని చెక్ చేశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారని ఆసుపత్రి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందుబాటులో ఉండి..వైద్యం కోసం వచ్చిన వారికి సకాలంలో స్పందించి వైద్యం అందించాలని అన్నారు. ఆసుపత్రికి ఎంత మంది
గర్భిణి స్త్రీలు వస్తున్నారని,ఎంత మంది చెకప్ చేసుకుంటున్నారని,వాళ్ళకి ట్రీట్మెంట్ సరిగా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ఫార్మసీలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు.
ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్ సుగుణ రాజు అనధికారిక గైర్హాజరు కారణంగా షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

- విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాల దిశగా ముందుకు సాగాలి
- సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం పని చేస్తున్నాం
- ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 04) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా నిరంతరం సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నామని , మహనీయుల యొక్క చరిత్రను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం కోసం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తూ బహుమతులు ప్రధానం చేస్తున్నామని భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు మహనీయులైన స్వామి వివేకానంద ,నేతాజీ సుభాష్ చంద్రబోస్, డా, బి ఆర్ అంబేత్కర్,గాంధీజీ స్ఫూర్తితో ఎంచుకున్న లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించి ,సామాజిక సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. యువజన సంఘాల అధ్యక్షులు అమిరి శెట్టి భూమ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ విద్యానికేతన్ పాఠశాల చైర్మన్ బిల్ల ఆనందం ,ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి బోయిని వేణు , సభ్యులు తాళ్ళ పల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- బస్సు ఆలస్యంపై విద్యార్థుల ముందే
- డీఎంకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే





**వీణవంక ప్రతినిధి, జులై 4( తెలంగాణ పత్రిక) :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం వీణవంక మండలంలోని పలు గ్రామాలలో బాధితులకు ఇంటింటికి వెళ్లి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు కొంతమేర ఊరట కలిగిస్తున్నాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మండలంలోని బేతిగల్, నర్సింగాపూర్, వీణవంక, రెడ్డిపల్లి, ఘన్ముక్ల, మల్లన్న పల్లి, బొంతపల్లి, గంగారం, ఎలబాక,చల్లూరు,ఇప్పలపల్లి,మామిడాలపల్లి, మల్లారెడ్డిపల్లి, దేశాయిపేట, కిష్టంపేట, నరసింహులపల్లి, శ్రీరాముల పేట, హిమ్మత్ నగర్, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షల, 88 వేల 500 విలువ చేసే చెక్కులను ఆయన ఆయా గ్రామాలకు వెళ్లి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి చెక్కులను వీలైనంత తొందరగా అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. 2014 కంటే ముందు సీఎం రిలీఫ్ ఫండ్ అంటే ఎవరికి తెలిసేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ బడ్జెట్ను పెంచారని గుర్తు చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదల వైద్య ఖర్చుల చెల్లింపులను మరింత సులభతరం చేశారని గుర్తు చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో వేలాదిమందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధి చేకూరిందని అన్నారు. మోడల్ స్కూల్ విద్యార్థుల బస్సు సమస్యను తీర్చిన ఎమ్మెల్యే... వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి,ఘన్ముక్ల కు వెళ్లే దారిలో మోడల్ స్కూల్ ముందు అధిక సంఖ్యలో విద్యార్థులు వేచి ఉండగా, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన కాన్వాయ్ ని ఆపి, కార్ లో నుండి దిగి బస్సు సమయానికి రావడం లేదా అని, విద్యార్థులను అడగగా, ప్రతిరోజు ఆలస్యంగా వస్తుందని, అరగంట వెయిట్ చేయాల్సి వస్తుందని, విద్యార్థులు విన్నవించగా, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే హుజురాబాద్ డిపో మేనేజర్ కు ఫోన్లో మాట్లాడి సమస్యను సాల్వ్ చేశారు. విద్యార్థులు సమస్య పరిష్కారం చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తులం బంగారం ఏమైంది?

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడం లేదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పారని అది ఇప్పటివరకు అమలు కాలేదని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ను నిలిపివేయడంతో అన్నదాతలు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రైతు భరోసా పథకం కూడా అందరికీ రావడం లేదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో.. బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని ప్రజలంతా మళ్ళీ ముక్తకంఠంతో కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే పోలీసు కేసులు పెట్టి వేధిస్తున్నారని, కేసులతో, అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట మాజి మార్కెట్ చైర్మన్ వాలా బాలకిషన్ రావు, మాజి ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి, మాజి జడ్పీటీసీ వనమాల సాదవ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, వీణవంక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభించాలి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి

- హనుమకొండ జిల్లా ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్
- సైనిక్ స్కూల్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి
- పెండింగ్ రీఇంబర్స్మెంట్ బిల్లులు విడుదల చేయాలి
- తక్షణ విద్యాశాఖకు మంత్రి కేటాయించాలి



**ధర్మసాగర్ జులై 4 (తెలంగాణ పత్రిక):**శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ధర్మసాగర్ మూడవ మండల మహాసభ బీ. హేమంత్ అధ్యక్షతన ధర్మసాగర్ మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ధర్మసాగర్ ఎల్కుర్తి శివారులో సర్వేనెంబర్ 160 గల భూమిలో సైనిక్ స్కూల్ ను ప్రతిపాదిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపోజల్ ఇచ్చి 50 ఎకరాల భూమిని రెవేన్యూ డిపార్ట్మెంట్ సర్వే చేసి క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందనీ ఇటీవల కాలంలో ప్రభుత్వం మారిన తర్వాత గత ప్రభుత్వంలో ఇచ్చిన ప్రపోజల్స్ ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ధర్మసాగర్ మండలం ఏలుకుర్తి శివార్లో ఏర్పాటు చేయాల్సిన సైనిక్ స్కూల్ ను సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో కి తరలిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్న తరుణంలో ప్రస్తుత ప్రభుత్వం లోకల్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ తీసుకొని సైనిక్ స్కూల్ ని ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి శివారులో సైనిక్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడియం శ్రీహరి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.సంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వర్షాకాలం వచ్చిన తరుణంలో సంక్షేమ హాస్టల్లో కిటికీలకు జాలిలు హాస్టళ్లకు కాంపౌండ్ వాల్ తదితర సమస్యలు ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్షాకాలం వచ్చిన సందర్భంలో వర్షపు నీరుకు పాత హాస్టల్ భవనాలు గోడలు కూలి అతి పెద్ద ప్రమాదం పొంచి ఉందని శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చి నూతన భవనాలు నిర్మించాలని ఎస్సీ బీసీ సంక్షేమ హాస్టల్లో కేజీబీవీ ఎం జె పి సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లావ్యాప్తంగా సమయపాలన పాటించని వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లువిడుదల చేయకపోవడం వల్ల జిల్లావ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురై విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ ని అటెండర్స్ ని రిక్రూట్ చేయాలని కనీస మౌలిక సదుపాయాలు లేని పాఠశాలలో సమస్యలు గుర్తించి సదుపాయాలు కల్పించాలని వర్షాకాలంలో పాఠశాలలో అపరిశుభ్రంగా ఉండడం వల్ల దోమలు ఈగలు పాములతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నాయని వాటి శుభ్రత కోసం చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల కళాశాలల ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని వీటిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో ప్రైవేట్ కార్పొరేట్ శక్తులు విద్యను వ్యాపారం చేస్తూ లాభార్జన ధ్యేయంగా జిల్లా కేంద్రంలో విరజిల్లుతున్నాయని వీటిని ప్రభుత్వం నియంత్రించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి మంత్రిని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు ధర్మసాగర్ మండల కార్యదర్శి శ్రీపతి వినయ్ మండల నాయకులు వై రితీష్ ఎం ఈశ్వర్ సిహెచ్ సాత్విక్ ఏ సంతోష్ నంద కే అభినయ్ డి విశాల్ ఎండి మహేష్ కే అజయ్ జి సాహిత్ టి అరవింద్ ఎస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జాతీయ పోస్టల్ దినోత్సవం పురస్కరించుకొని ఘన సన్మానం

**నేరేడుచర్ల :బిజులై 4( తెలంగాణ పత్రిక) :**జాతీయ పోస్టల్ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న పోస్టల్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ ఆంజనేయులు, డాక్ సేవక్ అశ్విని, శివ ,మనీష, లకు సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ పోస్టల్ సిబ్బంది అందించే సేవలు ప్రశంసనీయమని, ప్రతి కుటుంబంతో మమేకమై సమాజంలో సేవలందించడంలో వారి పాత్ర అమూల్యమని వారు కొనియాడారు. టెక్నాలజీ యుగంలోనూ ఈ సేవలు తమ విలువను కోల్పోకుండా కొనసాగుతున్నాయని వ్యాఖ్యానించారు.



సన్మాన గ్రహీత బ్రాంచి పోస్టుమాస్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ తపాలా సేవలు గత 150 సంవత్సరాలకు పైగా నిరంతరాయంగా కొనసాగుతున్నాయని పసిపాప నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరికి సేవలను అందిస్తున్నామని 160 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్లు చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు, క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు కందిబండ శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, లాయర్ విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు..

## గాంధీ భవన్ లో జరిగిన పీఏసీ సమావేశంలో పాల్గొన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



**కామారెడ్డి ,జిల్లా 4 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**పీఏసీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే , ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ కేసి వేణుగోపాల్ హాజరు .. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క పీపీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు, సీనియర్ నేతలతో కలిసి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆయన పట్లూరు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# పనుల పరిశీలన

**గుండాల, తెలంగాణ పత్రిక :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం గుండాల మండల కేంద్రంలో ఎంపీడీఓ డి. దేవేందర్ రావు నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు పలు సలహాలు, సూచన లుచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎండి. మునావర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సమ్మేళనంలో పాల్గొన్న నాయకులు



**కామారెడ్డి, జూలై4, తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంలోని మాందాపూర్ గ్రామానికీ చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరబాద్ లో ఏర్పాటు చేసిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సమ్మేళనంకు ముఖ్య అతిథిగా వచ్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల సమ్మేళనంకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఇలియాస్ నేతృత్వంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దయానంద్ గౌడ్, బొంద శివ, శ్యామ్ లాల్,రమేష్,సత్యం పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి చెక్కు అందజేత

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 4 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామానికి చెందిన బందెల రాజయ్య విద్యుత్ షాక్ తో మరణించగా నేడు వారి కుటుంబానికి సెస్ డైరెక్టర్ నారాయణరావు ఆ కుటుంబ సభ్యురాలైన బందెల తిరుమలవ్వ కు 5 లక్షల రూపాయల చెక్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో గౌరినేని నారాయణరావు , సింగిల్ విండో చైర్మన్ భూపతి సురేందర్ గ్రామ శాఖ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,సుధాకర్ రావు బందెల సుదర్శన్ సీనియర్ నాయకులు లింగన్న గారి దయాకర్ రావు, రాజారాం, లింగం యాదవ్, సురేందర్ రెడ్డి, మల్లేశం యాదవ్,మహేందర్ గౌడ్,ప్రకాష్ దేవిడ్,తొండ్ల యేషయా, కిషన్ తదితరులు పాల్గొన్నారు



## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నేతలు



**భీమారం జూలై 4 (తెలంగాణ పత్రిక) :**ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున భీమారం మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో హైదరాబాద్ లోని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారి సభకు తరలి వెళ్తున్న సందర్భంలో, జెండా ఊపి ప్రారంభించారు..

## కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో పాల్గొన్న సంగారెడ్డి కాంగ్రెస్ నేతలు

**సంగారెడ్డి జూలై 4(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**హైదరాబాదులోని ఎల్బి స్టేడియంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ సామాజిక న్యాయ సమరభేరిని నిర్వహించారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యే సంగారెడ్డి జగ్గారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ తొమ్మిదో వార్డు కాంగ్రెస్ నాయకులు లాడే బాలు పాల్గొన్నారు. భారీ బహిరంగ సభలో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) అధ్యక్షుడు మల్లికార్జున కార్గే పాల్గొని. గ్రామస్థాయి నాయకులతో మాట్లాడి, పార్టీ బలోపేతానికి సంబంధించిన సూచనలు ఇచ్చినారు. అలాగే ఇలాంటి బహిరంగ సభల్లో పాల్గొనేందుకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగారెడ్డి నుంచి ఒకటే వాడు కాకుండా అన్ని వార్డుల నుంచి తరలి వెళ్లారని లాడే బాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వచ్చినటువంటి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కార్య గారికి శుభాభివందనాలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి నాయకులతో మాట్లాడిన ఒకే ఒకే పార్టీ నాయకులు అంటే కాంగ్రెస్ పార్టీ నాయకులని లాడే బాలు తెలపడం జరిగినది. ఇలాంటి పార్టీలో సభలు సమావేశాలు జరగడం సామాన్యమైన కాంగ్రెస్ నేతలు గ్రామస్థాయి నుంచి మాట్లాడడం మొదటి సారి అని వారు తెలిపారు.



## మల్లికార్జున ఖర్గే సభకు భారీగా తరలి వెళ్ళిన కాంగ్రెస్ మండల నాయకులు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 4 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నాడు నిర్వహించ తలపెట్టిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతుండడంతో ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశంతో మండలంలోని ముఖ్య నాయకులు ప్రత్యేక వాహనాలలో హైదరాబాద్ కు భారీగా తరలి వెళ్లారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం


## గంభీరావుపేటలో బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 4** :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గల రైతు వేదికలో శుక్రవారం రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు శిక్షణలో భాగంగా ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్ పాతూరి మహేందర్ రెడ్డి బూత్ లెవెల్ అధికారులకు, సూపర్వైజర్లకు, వారి యొక్క విధులు, ఓటరు జాబితా రూపకల్పన గురించి శిక్షణ ఇచ్చారు, ఇట్టి కార్యక్రమానికి సహాయ ఓటర్ నమోదు అధికారి,తహసిల్దార్, ఓటర్ నమోదు అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి తదితరులు హాజరయ్యారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**ఆమనగల్లు జూలై 4 తెలంగాణ పత్రిక** :రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామానికి చెందిన పెద్దూర్ రాములు శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ గౌత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గౌత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, గోపాల్, జంగయ్య, వెంకటయ్య, కృష్ణ, తిరుపతి, మణికంఠ, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య జయంతి, దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

**– చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 04 (తెలంగాణ పత్రిక):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఉమ్మడి రాష్ట్రం లో ఆర్థిక మంత్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారని గుర్తు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిబిసి డి ఓ నాగరాజమ్మ, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నాణ్యత ప్రమాణాలపై అవగాహన పెంచుకోవాలి






**ఎల్లారెడ్డి, జులై4(తెలంగాణ పత్రిక):**విద్యార్థి దశ నుంచే వస్తువుల నాణ్యత,ప్రమాణాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని స్టాండర్డ్స్ క్లబ్ మెంబర్ కృపాకర్ రావు, సీనియర్ ఉపాధ్యాయుడు నరేందర్ పేర్కొన్నారు.బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్భారతీయ ప్రమాణాల సంస్థ ఆధ్వర్యంలో సదాశివనగర్ మండలం ధర్మారావుపేట్ ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువు ఆహార పదార్థాలను ఎలా ఎంపిక చేసుకోవాలో,అందులో ఉన్న నాణ్యత ప్రమాణాల గురించి తెలుసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. అనంతరం పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం జైపాల్ రెడ్డి,దయానంద్,అన్వర్,స్వామి,రాజు గౌడ్,జాస్మిన్,( శీనివాస్,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం పెంబట్ల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి ,మహాలక్ష్మమ్మ బోనాలు





**సారంగాపూర్ మండలం తెలంగాణ దినపత్రిక జూలై 3** :సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి,మహాలక్ష్మమ్మ బోనాలు సమర్పించుకున్న సంఘ సభ్యులు. అధ్యక్షులు రాజారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ , మాలక్ష్మమ్మ తీర్థాలు నిర్వహించడం జరిగింది.సంఘ సభ్యులు రాజారపు వంశీ, రాజారపు ముత్తయ్య ,ఇమ్మడి ప్రభాకర్, కంచర్ల రాజేందర్ ,పాంపర్తి మహేష్ ,పాంపర్తి శ్రీనివాస్ ,పాంపర్తి సాయిరాం, పాంపర్తి ప్రసాద్, పాంపర్తి ధర్మయ్య , కుటుంబ సభ్యులు తదితరులు కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

## దాచారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పెన్షనర్ల ఆధ్వర్యంలో ప్రింటెడ్ చూచిరాత కాపీలు పెన్సిల్లు బలపాలు పంపిణీ




**నేరేడుచర్ల :-జులై 4 (తెలంగాణ పత్రిక ) :**రిటైర్డ్ పెన్షనర్ల సంఘం నేరేడుచర్ల మండల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు జీలకర్ర రామస్వామి ఆర్థిక సహకారంతో దాసారము ప్రాథమిక పాఠశాలలో ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి మండల అభివృద్ధి అధికారి శ్రీ సోమ సుందర్ రెడ్డి నేరేడుచర్ల చేతులమీదుగా ప్రింటెడ్ సూచిరాత కాపీలు పెన్సిల్లు బల్పాలు 3 500 రూపాయల విలువగల వస్తువులను పంపిణీ చేయనైనది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ,
ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి పెన్షనర్స్ సభ్యులు బండి బుద్ధారెడ్డి మరియు ఉప్పుల లక్ష్మారెడ్డి గ్రామ పెద్దలు రంగారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

■ హెచ్ ఎం జి.అర్జున్ నాయక్

**డోర్నకల్ జులై 04(తెలంగాణ పత్రిక)** :మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం విద్యార్థిని విద్యార్థులకు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య గారి జన్మదిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మరిపెడ వాసవీ క్లబ్ సంయుక్తంగా గ్లాసులు,ప్లేట్లు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్యవైశ్య సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు మాట్లాడుతూ ఎంతో దార్శనికత,ముందు చూపు కలిగిన మాజీ గవర్నర్,మాజీ ముఖ్యమంత్రి కోనేటి రోశయ్య గారి జన్మదిన పురస్కరించుకొని




మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం 150 మంది విద్యార్థులకు విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం జరుగిందని అన్నారు. పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీఎస్ఎస్ సీతారాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్,కిరాణా అసోసియేషన్ ప్రతినిధులు మచ్చ.వెంకట నరసయ్య,వుప్పల నాగేశ్వరరావు, కందిబండ ప్రసాద్ తల్లాడ చంద్రమోహన్ బుద్ధ శ్రీను,గర్రెపెల్లి.వెంకన్న ఉప్పల.సత్యనారాయణ భరత్,మధు,పురుషోత్తం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎ.సునీల్ కుమార్,జి మంగీలాల్,లింగాల మహేష్ గౌడ్,వెంకటేశ్వరరావు,సందీప్, కవిత,ఆదిలక్ష్మి,సారిక తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో రోశయ్య జయంతి వేడుకలు

**కామారెడ్డి, జూలై 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు కార్యాలయంలో మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహరెడ్డి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారుఈ సందర్భంగా అదనపు ఎస్పీ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య పరిపాలన పట్ల చూపిన శ్రద్ధ, పని పట్ల నిబద్ధత, ఆయన వ్యక్తిత్వానికి మారుపేరులుగా



నిలిచినవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించడంతో పాటు, ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనతను సాధించారు.
రోశయ్య సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, తన దేశసేవ, పరిపాలనా ప్రతిభ, నిష్కళంక రాజకీయ జీవితం ద్వారా ప్రజల మన్ననలు పొందారు. రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు నిలయంగా నిలిచారు. ఆయన సేవా తత్వం, ప్రజల పట్లకలిగిన కట్టుబాటు ప్రతి ప్రభుత్వాధికారికి ప్రేరణగా నిలుస్తుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తన పదవికి రాజీనామా చేసిన అనంతరం తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా కూడా రోశయ్య విశిష్ట సేవలు అందించారు.

# కాంగ్రెస్ సమ్మేళనంలో పాల్గొన్న నాయకులు

■ తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమరయ్య

■ బీసీ హక్కు సాధన సమితి ఆధ్వర్యంలో ఘన నివాళి

**నేరేడుచర్ల:బిజులై 4 (తెలంగాణ పత్రిక)** :తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమరయ్య అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరవీరులు దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు కార్యక్రమాన్ని హాజరైన ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... నాటి నిజం ఖుషి వైఖరికి నిరసనగా గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాలను సమీకరించి దొరలు దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో



నేలకొరిగిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని, ఆయన బాటలో నడిచి వేలాదిమంది పోరు బాటలో అమరులయ్యారని వారి కోలాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం విముక్తి కాబడి భారతదేశంలో విలీనం అయ్యిందని ఆయన పోరాటం అజరాబరవలి భూమి ఆకాశ ఉన్నంత వరకు ప్రజల హృదయాలలో దొడ్డి కొమరయ్య జీవించే ఉంటాడని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికే భరత్ వింజమూరు వెంకన్న దళిత హక్కుల పోరాట సమితి నాయకులు చందమళ్ళనవీన్ వింజమూరు వెంకన్న ఎర్ర మాద శేఖర్ మచ్చా సందీప్ ఎస్.కె సాహెబ్ నిగిడాలశేఖర్ బొమ్మఉపేందర్ పాల్గొన్నారు.

# అమాయక ప్రజలను రెచ్చగొట్టి రాజకీయం చేయడం పద్ధతి కాదు

■ పదేండ్లలో ఒక సంవత్సరానికి 1000 ఇండ్లు ఇచ్చిన 10,000 వేల ఇండ్లు వస్తే ఇంత ఇబ్బంది రాకుండా ఉండేది

■ ప్రజా ప్రభుత్వం లో ములుగు కు 6,000 వేల ఇండ్లను ఏడాది లోపే మేము తెచ్చాం

■ ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు

**మంగపేట జూలై 04(తెలంగాణ పత్రిక)** :గత వారం రోజుల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నోటికి ఏది వస్తే అది మాట్లాడుతూ మంత్రి సీతక్కపై జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోకన్న పై అసత్య ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతూ బురద జల్లే రాజకీయం చేయడం పట్ల ఆత్మపరిశీలన చేసుకోవాలి అని సూచిస్తూ,అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ



నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన దగ్గరనుండి అధికారం కోల్పోయాం అని జిర్ణించుకోలేక నిత్యం ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతు కార్యకర్తలను ఆత్మహత్య లకు ప్రేరేపించి శవ రాజకీయలను ఏంకారేజ్ చేస్తూ దాన్ని ప్రభుత్వం పైన వేయడం పద్ధతి కాదు మొన్నటి రోజున నాగయ్య నిన్నటి రోజు రమేష్ మరణం ముమ్మాటికీ బిఆర్ఎస్ పార్టీదే పదేండ్ల పాలనా లో వివిధ హోదా లో జడ్పీ వైస్ చైర్మన్ గా, చైర్మన్ గా జిల్లా కు కాదు కదా మీ సొంత మండలం కీ జ్యోతి ఎం చేశారో మీ మండల ప్రజలకు తెలియజేయాలి అని అదేవిధంగా ములుగు జిల్లా లో అన్ని విధాలుగా మంత్రి సీతక్కచొరవ తో సంక్షేమ పథకాలతో అభివృద్ధి పదం లో దుసుకుపోతుంది కనుక చూసి ఓర్చుకోలేక దుష్ప్రచారం చేస్తున్నారు బిఆర్ఎస్ నాయకులు పద్ధతి మార్చుకొని విలువలతో కూడిన రాజకీయం చేయాలి అయన తెలిపారు..

# కలెక్టరేట్లో ఘనంగా దొడ్డు కొమురయ్య వర్ధంతి

**కామారెడ్డి ,జులై4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**
దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ వారు నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య ఆనాడు సామాజిక స్పృహతో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని విసునూర్ దేశముఖ్ ల అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరుడై



తరువాత తెలంగాణాలో జరిగిన ఇతర ప్రజాస్వామిక ఉద్యమాలన్నిటికి ఆదర్శనంగా నిలిచారాని అని పేర్కొన్నారు.కురుమ సంఘ నాయకులు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో తొలి అమరుడు అని తెలియ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషించదగినది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్మా సంగం జిల్లా అధ్యక్షులు మర్కంటి భూమయ్య,విద్యార్థి సంగం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ , వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్,ప్రచార కార్యదర్శి రవి, స్వామి, గంగాధర్ ,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య,సాప శివరములు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం కొరకు పాటుపడాలి

- ఎస్సిఆర్,ఎస్సీఓఆర్ జోన్ల మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ సిహెచ్ శంకర్ రావు
- మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో జిఎం సందీప్ కుమార్ మథుర్ కు ఘనంగా సన్మానం





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 04 తెలంగాణ పత్రిక :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గా అడిషనల్ భాద్యతలు చేపట్టిన సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ కుమార్ మాథుర్ ను మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సిహెచ్ శంకర్ రావు ఆధ్వర్యంలో కలిసి చిరు సత్కారం చేసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు ఆయనతో చర్చించారు.కార్మికుల సంక్షేమం కోసం పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్,కోశాధికారి సరోజినీ రెడ్డి,అడిషనల్ జనరల్ సెక్రెటరీ లు ఉదయభాస్కర్, రామకృష్ణ,రాజేందర్ భారటే, శ్రీనివాస్ రెడ్డి సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ రవిందర్ ప్రెసిడెంట్ ఖాజాబాబ,కోశాధికారి నర్సింహా రెడ్డి,సిసియాస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి, అడిషనల్ డివిజనల్ సెక్రెటరీ నాగలక్ష్మి, విష్ణు లతో పాటు మహిళ నాయకులు మజ్దూర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**డోర్నకల్ జులై 04 (తెలంగాణ పత్రిక) :**మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా మరిపెడ తాసిల్దార్ ఆఫీస్ లో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం తాసిల్దార్ కృష్ణవేణి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా గొప్ప సేవలు అందించిన వారు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇతర రాష్ట్రాలు గవర్నర్గా విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితం అంతా ప్రజా సంక్షేమం నిస్వార్ధ సేవకు అంకితమైందని తాసిల్దార్ కృష్ణవేణి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో , డిటి సూచిత్ర, ఆర్ ఐ శరత్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ రజని, తదితరులు.

## మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

- అదనపు కలెక్టర్ జి.ముకుంద రెడ్డి



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 04 తెలంగాణ పత్రిక :** మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ జి ముకుంద రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారికంగా నిర్వహించిన దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని,ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలోఇంచార్జ్ డిఆర్ఓ శ్రీధర్,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ మీడియా సలహా మండలి అధ్యక్షుడుగా సీనియర్ జర్నలిస్టు ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

- నియామక ఉత్తర్వులను జారీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్



**ఇల్లంతకుంట జూలై 4 తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా సలహా మండలి చైర్మన్ గా సీనియర్ జర్నలిస్టు, ద న్యూ ఇండియన్ ఎక్స్ప్రెస్ పొలిటికల్ ఎడిటర్ ఐరెడ్డి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం నాడు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.అసెంబ్లీ మీడియా సలహా మండలి అధ్యక్షుడిగా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఐరెడ్డి శ్రీనివాస్ నియమాకం పట్ల మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్, మారుపాక అనిల్ కుమార్, తో పాటు మండల పాత్రికేయులుహర్షం వ్యక్తం చేశారు. తోటి జర్నలిస్ట్ రాష్ట్ర స్థాయి పదవీలో కొనసాగడం అభినందనీయమన్నారు

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి

- జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**తెలంగాణ పత్రిక : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘన ంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య గుంటూరు జిల్లా తెనాలిలో మధ్యతరగతి కుటుంబంలో 1933 లో జన్మించారు. రోశయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు సేవలం దించారు. ఆర్థిక మంత్రిగా,ముఖ్యమంత్రిగా, గవర్నర్ గా పనిచేశారు. ఆర్థిక మంత్రిగా 15 సార్లు రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టి దేశ రాజకీయాల్లో ప్రఖ్యాతిగాంచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పాటు ఆర్థిక మంత్రిగా పనిచేశారు. 2009 నుండి 2010 వరకు సుమారు 14 నెలల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. తమిళనాడు గవర్నర్ గా రెండు సంవత్సరాలు సేవలందించారు. రోశయ్య గారు ఒక గొప్ప రాజకీయ వేత్త, మహోన్నత వ్యక్తి. రోశయ్య గారు సుదీర్ఘ కాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, చేసిన దేశసేవ, పరిపాలన పటిమ, నిష్కళంక రాజకీయ జీవితాన్ని స్మరించుకున్నారు. రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు నిలయంగా నిలిచారని, ఆయన సేవా తత్వం, ప్రజలపట్లకలిగిన కట్టుబాటు ప్రతి అధికారికి ప్రేరణగా నిలవాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, డిపిఓ ఏవో శ్రీనివాస్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్మిక ఉపాధి, మైనింగ్ జియాలజీ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని కలవడం జరిగినది

**సంగారెడ్డి జూలై 4(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :** తెలంగాణరాష్ట్ర కార్మిక ఉపాధి మైనింగ్ మరియు జియాలజీ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని హైదరాబాద్ లో వారి నివాసంలో కలవడం జరిగినది. తంబళ్ల దుర్గ ప్రసాద్ జిల్లా అధ్యక్షులు, పోతురాజు పవన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి గారు కలిసి పటాన్చెరువు పాషా మైలారం శిగాచి పరిశ్రమ పేలుళ్ల దాటిలో మరణించిన కార్మికులకు తక్షణమే ముఖ్యమంత్రి గారు ప్రకటించిన కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని మరియు ప్రమాదానికి కారకులైన పరిశ్రమ అలా తనిఖీ, సేఫ్టీ అధికారులపై, నిర్లక్ష్యం వల్ల జరిగింది .కాబట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో



ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని గాయపడ్డ కుటుంబాలను కూడా ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రిగారు స్పందిస్తూ చర్యలు తీసుకుంటామన్నారు అని వారికి త్వరలోనే పరిహారం కూడా ప్రభుత్వం ఇస్తుందని హామీ ఇవ్వడం జరిగింది. ఇకనుంచి ఏ పరిశ్రమల్లో కానీ ఇలాంటి పరిస్థితులు రాకుండా చూస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో పంబల దుర్గ ప్రసాద్ తోటి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కలసి అందరూ వినతి పత్రం అందించినారు. అలాగే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే పాల్గొని సభకు
ఎల్బీ స్టేడియంలో హాజరు కావడం జరిగినది. కాబట్టి గ్రామస్థాయి నుండి నాయకులతో మాట్లాడడం మల్లికార్జున కార్గే గారు సంతోషకరమని వారు భీమ వ్యక్తం చేశారు.

## నిబంధనలు లోపిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

- విద్యా సంస్థల్ని ఆకస్మికంగా సందర్శించి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కే.హైమావతి

**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి , జూలై 04 (తెలంగాణ పత్రిక):**ప్రతి విద్యా సంస్థ తగు నియమ నిబంధనలు పాటించకుండా, లోపిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, కఠినమైన చర్యలకు బాధ్యుల వుతారని జిల్లా కలెక్టర్ కే.హైమావతి ఆయా విద్యాసంస్థల అధికారులను హెచ్చరించారు. శుక్రవారం జిల్లాలోని పలు విద్యాసంస్థలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆయా విద్యాసంస్థల నిర్వహించే విధివిధానాలను, విద్యార్థులకు అందిస్తున్న సేవలను, పరిసర ప్రాంతాలను, రికార్డులను పరిశీలించారు. ప్రతి విద్యార్థిని ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ



బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ శివారులో గల మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలను... కేసిఆర్ నగర్ లో గల మహాత్మా జ్యోతి బాపూలే బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను... ఎన్సాన్పల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురు కుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. అదేవిధంగా సిద్దిపేట పట్టణ పరిధిలోగల పాత ఇస్లామియా కాలేజీలో కొనసా గుతున్న తెలంగాణ అల్ప సంఖ్యకుల బాలికల గురుకుల పాఠశా లను.... పట్టణ పరిధిలోగల పాత ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజీలో కొనసాగుతున్న తెలంగాణ అల్ప సంఖ్యకుల బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను... పట్టణ పరిధి లోగల పాత ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజీలో కొనసాగుతున్న మ హాత్మ జ్యోతి బాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాల మరి యు జూనియర్ కళాశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సందర్శించారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

- ప్రభుత్వం జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి
- మాజీ సర్పంచ్ లు ఐలం యాద్, కందూరి ఐలయ్య

**గజ్వేల్, జులై 04,(తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం చాలా గొప్ప విషయమని మాజీ సర్పంచ్ లు ఐలం యాదవ్, కందూరి ఐలయ్య లు అన్నారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి, భూ విముక్తి కోసం తన ప్రాణాలు వదిలిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. దొడ్డి కొమురయ్య పోరాటాల ఫలితమే నేడు యాదవ, కుర్మ వర్గాలకు చట్ట సభలలో ప్రాతినిధ్యం దక్కుతుందన్నారు. ఆయన చేసిన పోరాటం అందరికి స్ఫూర్తి దాయకమాన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీస్కొని జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని కోరారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా యాదవ సోదరులందరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఐలం శివ యాదవ్, కందూరి ఐలయ్య, మాజీ ఎంపీటీసీ లు ఇండ్ల కనకయ్య ముదిరాజ్, తూం మహేందర్, కాంగ్రెస్ నాయకులు రెడ్డమైన రవీందర్, కోల ఉపేందర్, కొంతం కర్ణాకర్, నర్సింహా చారీ, తాడూరి రమేష్, బూరమైన మల్లేశం, వివిధ సంఘాల ప్రతినిధులు కామొల్ల బీరప్ప, కాడ భూమయ్య, బక్కని యాదగిరి, ఎలగారి కనకయ్య, మీస కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టు చేసిన ఏఐవైఎఫ్ నేతలను విడుదల చేయాలి

- రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలి
- జనగాం రాజ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు

**హుస్నాబాద్, జూలై 4 (తెలంగాణ పత్రిక) :**రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీసు యంత్రాంగంకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని, నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎటువంటి ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలకు పిలుపునివ్వకున్నా పోలీసులు అన్ని జిల్లాల్లో ఉన్న ఏఐవైఎఫ్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ, బేషరతుగా తక్షణమే విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్ )జిల్లా అధ్యక్షులు జనగాం రాజకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర పోలీసులు ఆయా పార్టీ, ప్రజా సంఘాలకు సంబంధం లేకున్నా, ఎటువంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పిలుపునివ్వకున్నా అక్రమంగా అరెస్టులకు పాల్పడటం అప్రజాస్వామికమన్నారు. వామపక్ష కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వాటి అనుబంధ ప్రజా సంఘాలు సమాజ హితాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర




పాలకుల తీరును నిరసిస్తూ నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని, రాజీలేని పోరాటాలు చేపడుతాయన్నారు. ఏదేని కార్యక్రమాలున్నా ముందుగానే బహిరంగంగా ప్రచారం ద్వారా నిరసనలు, ముట్టడిలు చేపడుతామన్నారు. కానీ ఇవేమీ పట్టకుండా పోలీసు యంత్రాంగం,ఇంటెలిజెన్స్, కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య పోకడలనే అనుసరిస్తున్నదని ధ్వజమెత్తారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం నీరుగార్చేలా అధికారుల పోకడలు అప్రజాస్వామికన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాజ్యాంగం ప్రసాదించిన పోరాట హక్కులను గౌరవించాలని, అరెస్టులతో అణచివేత ధోరణిని కట్టడి చేయవచ్చనే దృక్పథంను మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కొద్దిమంది పోలీస్ అధికారులు రాజకీయ అవగాహన లోపంతో ఏ పార్టీ, సంఘాలు పిలుపు ఇచ్చిందో... ఎవరు ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారో.ఎవరిని అదుపులోకి తీసుకోవాలో తెలుసుకోలేని పరిస్థితుల్లో మన రాష్ట్రంలోని పోలీసు అధికారులు ఉన్నారని విమర్శించారు. కొన్ని పోలీస్ స్టేషన్లో అయితే పై నుండి ముందస్తు అరెస్ట్ లిస్ట్ వచ్చిందంటూ,ఒకవేళ లిస్ట్ లో పేరు లేకున్నా మా ఉన్నతాధికారులకు మేము కస్టడీలోకి తీసుకున్నామని చూపించడానికి ఒక గ్రూప్ ఫోటో చాలు అంటూ, నేతలను అడుగుతున్నారని, ఈ విధానాలన్నీ దుర్మార్గమని వారు ధ్వజమెత్తారు. ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసుల అవగాహన లేమి వైఫల్యం కారణంగానే, ఈ పొరపాట్లు జరుగుతున్నాయని అందుకే రాష్ట్ర పోలీసు యంత్రాంగం శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి పూర్తి స్థాయి అవగాహనను కల్పించాలని ఆయన కోరారు.

## తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య



- కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దాం
- హుస్నాబాద్ లో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

**హుస్నాబాద్, జూలై 4 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.తెలంగాణ ఏర్పాటుకై తొలి దశ ఉద్యమంలో కీలక పాత్రను పోషించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, వారి79 వ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పిస్తూ తెలంగాణ ఏర్పాటుకై తొలి దశ ఉద్యమంలో వారు చేసిన పోరాటాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అలాగే వారి పేరు మీద ఏదైనా పథకాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు చెంచు సంపత్ ,కోట అశోక్, వీర్ల లింగయ్య, గాంబీరపు చంద్రయ్య, పెద్ది ఓదయ్య, చెంచు అశోక్, యాదగిరి, ముక్కెర సంపత్, పేరాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహణ

- కల్లు గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి
- కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి
- పచ్చిమట్ల రవీందర్ గౌడ్, రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం నాయకులు



**హుస్నాబాద్ జులై 4 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తూ అమాయక ప్రజలను దోచుకుంటున్నారని వారిపై ప్రభుత్వ చర్యలు తీసుకోవడం లేదని, అదేవిధంగా కల్లుగీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అదేవిధంగా వారికి కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం నాయకులు పశ్చిమ రవీందర్ గౌడ్ అన్నారు శుక్రవారం ఆయన గీత కార్మికులను కలిసి వారితో మాట్లాడుతూ
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన అర్హులైన గీత కార్మికులకు కొత్త పెన్షన్ లు ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రభుత్వం కొత్త పెన్షన్లకు అవకాశం ఇవ్వకపోవడం వల్ల గత 18, నెలల నుండి పాత పెన్షన్ల ప్రకారం అర్హత పొందిన వారికి 36వేల నష్టం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుందని. కొత్త పెన్షన్ల ప్రకారం 72 వేల నష్టం జరిగినట్లు గీతా కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఏర్పడగానే 2,వేల పింఛన్లు 4వేలు చేస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. వట్టి గాలి మాటలే నా అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం పక్షాన అడగటం జరుగుతుందని ఆయన తెలిపారు. గీత కార్మికులు ఉన్న ప్రతి గ్రామంలో ఐదు గుంటల భూమి, కమిటీ హాల్ నిర్మించుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన 30 లక్షల రూపాయల చొప్పున నిధులు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరడం జరుగుతుందని. కాంగ్రెస్ మేనిఫెస్టో లో తెలిపిన విధంగా బెల్ట్ షాపులు ఇంకెప్పుడు బంద్ పెడతారని,ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లు గీతకార్మిక సంఘం, రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, జనగాం గౌడ సంఘం అధ్యక్షులు పూదరి బిక్షపతి గౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా పేరుతో బారీ మోసం

- సుమారు ఒక కోటి 85 లక్షల 79000 రూ... వసూలు
- ముగ్గురు ఘరానా మోసగాళ్ళ అరెస్టు
- 70 లక్షలు విలువగల సొత్తు స్వాధీనం
- రిజిస్ట్రేషన్ లేని సంస్థలపై పెట్టుబడులు పెట్టవద్దు నమ్మి మోసపోవద్దు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ - శరత్ చంద్ర పవార్ ఐపిఎస్




తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 4:లక్కీ డ్రా ల పేరుతో ఘరానా మోసాలు నిందితులను అరెస్ట్ చేసిన మిర్యాలగూడ పోలీసులు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపిన వివరాల ప్రకారం....మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ లో ఆర్కే ఎంటర్ప్రైజెస్ అనే పేరుతో ఒక మల్టీ లెవల్ సంస్థను స్థాపించి, మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో అమాయక ప్రజలను లక్కీ డ్రా పేరుతో మోసం చేసిన ముగ్గురు ఘరానా మోసగాళ్ళ ను చాకచక్యంగా పట్టుబడి చేసిన మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు. వారి వద్దనుంచి సుమారు రూ. 70,00,000/- విలువ గల మోసగించిన సొత్తు ను స్వాధీనము చేసుకోని గౌరవ న్యాయస్థానానికి సమర్పించనైనది.
స్వాధీన పరుచుకున్న సొత్తు వివరాలు:నగదు రూ. 6,55,500/- ,మోసము చేసిన్ సొమ్ముతో కొనుగోలు చేసిన రెండు ఓపెన్ ఫ్లాట్ల ఒక ఇంటి దస్తావేజు,ముడి మాణిక్యం గ్రామంలో లీజుకు తీసుకుని నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ దస్తావేజు,ఆర్కే ఎంటర్ప్రైజెస్ ఆఫీసు లోని ఫర్నీచర్, స్కూటీ,పల్సర్,వాషింగ్ మెషీన్ %ఽ% వాటర్ ప్యూరిఫైర్ ,లాప్ టాప్ %ఽ% కంప్యూటర్ ,బాధితులకు ఇవ్వడానికి తయారు చేసిన బ్రౌచర్ లు స్వాధీనం.నేరస్తుల వివరాలు: కొమ్ము రమేష్(35) ఆర్కే ఎంటర్ ప్రైజెస్ లక్కీ డ్రా ఆర్గనైజర్,కొమ్ము కోటేశ్వర రావు ఆర్కే ఎంటర్ ప్రైజెస్ పార్టనర్ చింతపల్లి ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడ.బచ్చలకూరి శ్రీను (42 )ఆర్కే ఎంటర్ ప్రైజెస్ ల పార్టనర్, వీర్లపాలెం గ్రామం.ఈ ముగ్గురు మోసగాళ్లు మిర్యాలగూడ లోని హౌసింగ్ బోర్డు కాలనీ లో ఆర్కే ఎంటర్ ప్రైజెస్ ల అనే పేరుతో ఒక మల్టీ లెవల్ సంస్థను స్థాపించి మిర్యాలగూడ చుట్టుపక్కల గ్రామాల పెద ప్రజలకు లక్కీ డ్రా స్కీమ్ పెట్టినామని మోసపు మాటలు చెప్పి, నెలకు 1000 రూపాయల చొప్పున 15 నెలలపాటు కడితే ప్రతినెల డ్రా తీసి, డ్రాలో వచ్చిన పదిమందికి విలువైన వస్తువుల ఆశ చూపి, 15 నెలలలో డ్రాలో రాకున్నా చివరకు కట్టిన మొత్తానికి అంత విలువ చేసే వస్తువులు లేదా కట్టిన మొత్తం తిరిగి ఇస్తాము అని ప్రచారం చేసి. ఎంపిక చేసుకున్న ఏజెంట్ లకు కమీషన్ ఆశ చూపి అమాయకపు ప్రజలను చేర్చుకునే వారు. అంతేకాకుండా ఇంకా ఎక్కువ మందిని జాయిన్ చేసినట్లయితే ఇంకా ఎక్కువ కమిషన్ ఇస్తామని ఏజెంట్ లకు ఆశ చూపి ఎక్కువ మంది సభ్యులు స్కీమ్ లో చేరే విధంగా ప్రతి నెల డ్రా లో వచ్చే వస్తువులు తెలిసే విధంగా రంగురంగుల పేజీలతో వారి పేర్లతో కూడిన ఆకర్షణీయమైన కార్డులను తయారు చేసి పంపిణీ చేసినారు. ఆ విధముగా మొత్తం 2143 మంది ని అట్టి లక్కీ డ్రా స్కీమ్ లో జాయిన్ చేసుకొని, వారి నుండి సుమారు 1,85,79,000/- రూపాయలు కలెక్ట్ చేసినారు. అందులోనుంచి సుమారు యాభై లక్షల రూపాయలతో సభ్యుల నమ్మకము కోసము, లక్కీ డ్రా గిఫ్ట్ ల రూపములో ఖర్చు చేయడము జరిగినది.అట్టి స్కీమ్ పేరుతో అమాయకపు ప్రజల వద్ద నుంచి తీసుకున్న డబ్బులు సమయానికి తిరిగి ఇవ్వక తమ ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేయడముతో, బాధితులు మిర్యాలగూడ వన్ టౌన్ వారిని ఆశ్రయించి ఫిర్యాదు చేసినారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసు లకు నమ్మదాగిన సమాచారం మేరకు 2025 జూలై 03 తేదీన సుమారు సాయంత్రం 6 గంటల సమయంలో ఈదులగుడ చౌరస్తా వద్ద బైక్ పై వెళ్తున్నా నిందితుడు -1 %ఽ% 3 లను, నిందితుడు -2 ను అతని నివాసము నందు పట్టుబడి చేయనైనది.నేరము చేయు విధానము: నేరస్తులు అమాయకపు ప్రజలను మోసం చేయడానికి మొదటగా, రూ. 50/-, రూ. 100/- ల లక్కీ డ్రా స్కీమ్ లతో మొదలు పెట్టి నమ్మకము కుదిరిన తరువాత, రూ. 1000/- స్కీమ్ ను మొదలు పెట్టినారు. తదనుగుణముగా, అమాయకపు ప్రజలకు విలువైన వస్తువులను ఆశ చూపి, మోసపు మాటలతో ఆకర్షించి, కమిషన్ ల ఆశ చూపి ఏజెంట్ లను ఏర్పాటు చేసుకుని, వారి ద్వారా ఎక్కువ మందిని వారి లక్కీ డ్రా స్కీమ్ లో చేర్చుకుని, అందులోనుంచి సుమారు యాభై లక్షల రూపాయలతో సభ్యుల నమ్మకము కోసము, లక్కీ డ్రా గిఫ్ట్ ల రూపములో ఖర్చు చేయగా మిగిలిన 1,36,79,000/- రూపాయలు నగదును దోచుకుని, ఇళ్ళు, ప్లాట్లు, ఖరీదైన ఇంటి సామాగ్రిని కొనుగోలు చేసి సుమారు 1300 మంది బాధితులను మోసం చేసి విలాసవంతమైన జీవితాన్ని గడుపుటకు పథకము వేసిన నిందితులను అరెస్ట్ చేసిన మిర్యాలగూడ పోలీసులు. మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎవరు ఇటువంటి మల్టీ లెవల్/లక్కీ డ్రా పేరిట ఏర్పాటు అయ్యే సంస్థలలో సభ్యులుగా చెరీ మోస పోరాదని,ఇట్టి సంస్థలు పూర్తిగా మోస పూరితమైనవని, ఇట్టి సంస్థలు ప్రజల సొమ్ముతో ఏజంట్లు, సబ్ ఏజంట్లను ఏర్పాటు చేసి కమిషన్ పేరు మీద డబ్బులు ఖర్చు చేసి సంస్థను స్థాపించి, చివరగా బోర్డు తిప్పివేసి ప్రజలను మోసము చేస్తారు. ఇటువంటి సంస్థల గురించి సమాచారమును పోలీసు వారికి తెలియ చేయాలని, ఇటువంటి సంస్థలలో ఏజంట్ లు గా చేరిన వారు కూడా నేరస్థులౌతారని తెలియ చేసినారు. కావున ప్రజలు ఎవరు ఇటువంటి సంస్థలను నమ్మవద్దని సూచించినారు. ఇటి కేసులో చాకచక్యంగా వ్యవహరించిన వన్ టౌన్ సీఐ మోతీరామ్,ఎస్.ఐ. ఏ. సైదిరెడ్డి, కానిస్టేబుల్స్ శ్రీను,నర్సిం హా,సైదులు, వీరబా బు, తమీజుద్దీన్,సైదులు,ప్రసాద్ లను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు ఆధ్వర్యంలో అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

- భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ పరిశీలన
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ఏటూరునాగారం(ములుగు)జూలై4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తెలిపారు.శుక్రవారం వెంకటాపురం మండలం రాచపల్లి గ్రామంలో, మల్లాపురం హ్యాబిటేషన్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభించారు, ఇప్పటి వరకు ఎంతవరకు పూర్తి చేశారు, ఏవైనా సాంకేతిక లేదా సామగ్రి సంబంధిత సమస్యలున్నాయా?,ఇసుక ఎక్కడి నుండి తీసుకుంటున్నారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. మండలంలో ఇసుక అందుబాటులో ఉందని, లబ్ధిదారులు అక్కడినుండే తీసుకోవచ్చని స్పష్టం చేశారు.ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు, వివరాలను వెబ్సైట్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం శుక్రవారం వెంకటాపురం మండలం తహసిల్దార్ కార్యాలయం లో రికార్డ్ రూమ్ పరిశీలించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూగూర్ రెవెన్యూ గ్రామం లో డ్రోన్ సర్వే పై ఏ డి సర్వే డిపార్ట్మెంట్, సర్వేయర్లు మరియు ఏజెన్సీ లు నిర్వహించిన సర్వే తీరును అధికారులు కలెక్టర్ కు వివరించారు. సర్వే మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల గురించి కలెక్టర్ ఆరా తీశారు.దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వెంకటేష్, ఏ డి ఎస్ ఎల్ ఆర్ దేవరాజు, తహసిల్దార్ వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- సీజనల్ వైద్యుల పై అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ఏటూరునాగారం(ములుగు) జూలై4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వైద్యుల పై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం ఏటూరునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆకస్మిక తనిఖీ చేసి, హాస్పిటల్లోని, క్యాజువల్టీ, ఓ.పి.ఎస్. సి., డెంగ్యు వార్డులను పరిశీలించి, రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవలు తీరును అలాగే మెనూ ప్రకారంగాఅందజేస్తున్న భోజన సౌకర్యాన్ని రోగులను మొదలగు విషయాలను రోగులనుఅడిగితెలుసుకున్నారు. హాస్పిటల్లు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పటల్ సూపరిండెంట్ సురేష్ కు తెలిపారు. అలాగే హాస్పిటల్ బిల్డింగును పరిశీలించి కారిడార్లో లీకవుతున్న నీటి తీరును కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెంట్ డాక్టర్ సురేష్ ఆసుపత్రి స్టాఫ్ నర్సులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీకి అందని ఆర్థిక సహాయం

బోథ్, జూలై 4,తెలంగాణ పత్రిక : బోథ్ మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో శుక్రవారం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు కోడప నగేష్ జిల్లా నాయకులు రామేల్లి భోజ్జన్న ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మెస్రం భూమన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుదాల స్వామి ఐదురుగు పై గల కేసును కొట్టి వేయడం జరిగిందని,ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మెస్రం భూమన్న తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి నైతం లలిత భర్త రమేష్ ఎస్పీ గోండు మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా రాస్తారోకో చేయడం జరిగింది. అయితే అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అప్పటి పోలీస్ అధికారులు తుడుం దెబ్బ ఎమ్మార్పీఎస్ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులో
తేదీ,04,7,2025 శుక్రవారం బోథ్ జూనియర్ సివిల్ జడ్జ్ కం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సివిల్ కోర్ట్ కేసును



కొట్టివేయడం జరిగిందని తెలిపారు.
అయితే అప్పటి బోథ్ ఎంపీపీగా ఉన్న నాయకుడు మృతి చెందిన ఆదివాసి మహిళ అయిన లలిత కుటుంబానికి 100000, అక్షరాలా ఒక లక్ష రూపాయలు ఇస్తానని ధర్నా రాస్తారోకో కొనసాగుతున్న ప్రాంతానికి స్వయాన సాయి నగర్ వచ్చి అధికారుల ముందు ప్రజల సమక్షంలో వాగ్దానం చేయడం జరిగింది. కానీ నేటికీ ఇవ్వకపోవడం చాలా బాధాకరం అన్నారు.

# దొడ్డి కొమురయ్య యువత అడుగుజాడల్లో నడవాలి

- నంగునూరు మండలం కురుమ సంఘం అధ్యక్షుడు బెదురు తిరుపతి



నంగునూరు, జూలై 04 (తెలంగాణ పత్రిక):తెలంగాణ పోరాట యోధుడు, వెట్టిచాకిరి విముక్తి కోసం తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కురుమ సంఘం అధ్యక్షుడు, తాజా మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి అన్నారు. దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా నంగునూరు మండ ల కేంద్రం సిద్దన్నపేట ఎక్స్ రోడ్ వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పోరాడిన యోధుడన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు నకిర్త రాజమల్లు, ఓరుగంటి మల్లేశం, ముత్యాల వెంకటస్వామి, బెదురు నర్సింలు, కంతుల కొమురవెల్లి, ఎల్ల సాయి, బెదురు శ్రీను, కొన్నే సంపత్, బెదురు వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుని అభినందించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ పత్రిక జూలై 4 జగిత్యాల జిల్లా ప్రతినిధి :ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగాపూర్ లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న అనంతుల రవీందర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ పర్ఫామెన్స్ ఆఫ్ ఎలైట్ కోకో ప్లేయర్స్ ఇన్ తెలంగాణ పై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా రవీందర్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని వెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్ సభ కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల ప్రయాణం

హైదరాబాద్ :తెలంగాణ పత్రిక,:నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సమావేశానికి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయం 7 గంటలకు ప్రైవేట్ బస్సు లో హైదరాబాద్ కు బయలు దేరి వెళ్లారు.ఈ సమావేశానికి జాతీయ నాయకుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు హాజరు కానున్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, రాబోయే స్థానిక ఎన్నికలకు ఈ సమావేశం ఒక వేదిక కాబోతున్నదని రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే ఉద్దేశ్యం తో మండల, గ్రామాల కార్యకర్తలు పని చేసి వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ ,మండల అధ్యక్షులు గుర్వలె నారాయణ పేర్కొన్నారు. వీరితో పాటు మండల టౌన్ అధ్యక్షులు మందకర్ అనిల్,మండల యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి హన్మంతు, జముల్ పూరి సుధాకర్ , కోబ్రగడే విలాస్, ఉప్రే ధర్మ, పెంటు, సోమ ,గణేష్ తదితరులు ఉన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి వేడుకలు



గుండాల, తెలంగాణ పత్రిక : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని ఎంపీడీఓ డి.దేవేందర్ రావు అన్నారు.ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో సూపరిటెండెంట్ మల్లయ్య,పంచాయతీ కార్యదర్శి ఎండి మనోహర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట చిన్నారుల నృత్య ప్రదర్శన



జమ్మికుంట జూలై 04 (తెలంగాణ పత్రిక) :జమ్మికుంట తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల కొండపై శ్రీవారి ఆస్థాన మండపంలో బుధవారం రోజున జరిగిన సాంస్కృతి కార్యక్రమంలో జమ్మికుంటకు చెందిన జోష్న నాట్య కళాక్షేత్రం తరపున గురువు శ్రీమతి బాదెల స్వప్న లత ఆధ్వర్యంలో 26 మంది కూచిపూడి నాట్య జోష్న నాట్య కళా క్షేత్రం తరపున బదెల స్వప్న లత, కండెం సాత్విక , విశిష్టరావు, సాయి వైభవి ,లాక్య, శ్రీలోక్ష, శాలిని ,యశస్విని ,సహస్ర, సంయుక్త, వాసై, రిషిక, ధ్రువిష ,దివ్యశ్రీ ,సత్యప్రియ, అక్షర కళాకారులు నాట్య ప్రదర్శన చేసి తిరుమల భక్తులను అలరించారు. తిరుమల శ్రీవారి సేవలో ఈ ప్రదర్శన చేసినందుకు గాను చిన్నారులందరు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవకాశం ఇచ్చిన టీ టీ డి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# గోరింటాకు సంబరాలు..



రాయికల్ జూలై 4 (తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ :లపట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ఆషాఢ మాసంలో భాగమైన "గోరింటాకు సంబరాలు" అంబరాన్ని అంటాయి. విద్యార్థినులందరూ గోరింటాకు పెట్టుకుని ఎంతో ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ గోరింటాకు ఎంతో విశిష్టత మరియు గోరింట పూచింది కొమ్మ లేకుండా.. ఇలా పాడుకుంటూ అందంగా మురిసిపోతారు మహిళలు ఆషాఢ మాసంలో.. మిగతా రోజుల్లో పెట్టుకున్నా పెట్టుకోకపోయినా.. ఆషాఢంలో ప్రతి ఆడపిల్ల తమ చేతులు, కాళ్ళకి అందంగా గోరింటాకు పెట్టుకుని మురిసిపోతుంటారు.మన వాతావరణం ప్రకారం ఆషాఢంలో వర్షాలు పడుతుంటాయి. దీంతో వాతావరణం అంతా చల్లగా మారుతుంది. అంతేనా, సూక్ష్మక్రిములు పెరిగి అంటురోగాలు వ్యాపిస్తాయి. కావున అందరూ గోరింటాకు పెట్టుకోవడం వలన సూక్ష్మ క్రిముల నివారణలో భాగమవుతుంది.అయితే, వర్షాలు ఎక్కువగా పడడం వల్ల వాతావరణం చల్లబడుతుంది కానీ, ఒంట్లో వేడి అలానే ఉంటుంది. బయట వాతావరణానికి సమానంగా మన శరీరం మారదు. దీంతో ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాసేన్ మరియు ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్, అప్పర్, షారా,రజిత ,సంజన, ఇందుఖ, మంజుల, శ్రీజ ,మమత, అపర్ణ, సౌజన్య, నాగరాణి, నిహారిక, కవిత ,లావణ్య, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

## హైదరాబాద్ కు తరలి వెళ్లిన వీణవంక కాంగ్రెస్ నాయకులు



**వీణవంక ప్రతినిధి, జులై 4( తెలంగాణ పత్రిక) :**హైదరాబాద్ మహానగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జరగనున్న కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితెల ప్రణవ్ ఆధ్వర్యంలో వీణవంక నాయకులు అధిక సంఖ్యలో బస్సులో తరలి వెళ్లారు. ఈ తరలి వెళ్లిన కాంగ్రెస్ నేతలలో మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్ సతీష్ , ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ మధుకర్ రెడ్డి, సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, ఐలయ్య యాదవ్,సతీష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

## జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద 50 వాహనాల సీజ్ : సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

- ★ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలు
- ★ డి.ఎస్.పి రఘు చందర్ సూచనలు



**జగిత్యాల జిల్లా (తెలంగాణ పత్రిక ప్రతినిధి ) 04-07-2025 :**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి రఘు చందర్ సూచనల మేరకు జగిత్యాల పట్టణంలో నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద 50 వాహనాలను సీజ్ చేస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, నూతన నెంబర్ ప్లేట్లనే బిగిస్తూ,ఇకముందు నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ గారు పేర్కొన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## మహిళా సమాఖ్యకు నిరంతరం ఆదాయం చేకూరేందుకు గ్యాస్ ఏజెన్సీ మంజూరు





**ఇల్లంతకుంట జూలై 4 తెలంగాణ పత్రిక :**ఇల్లంతకుంట మండలము ఆదర్శ మహిళా సమాఖ్య సేవలు భేష్ అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఈ మండల సమాఖ్య కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆత్మ నిర్బర్ సంఘాతన్ అవార్డుకు ఎంపిక కాగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య బ్యాంకు రుణాల అందజేత, రికవరీ, క్రమం తప్పకుండా సమావేశాల నిర్వహణ, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం పై జిల్లా కలెక్టర్ అభినందించారు. నిరంతర ఆదాయానికి గ్యాస్ ఏజెన్సీ మంజూరు. ఆదర్శ మహిళా సమాఖ్యకు నిరంతరం ఆదాయం వచ్చేలా గ్యాస్ ఏజెన్సీ మంజూరు చేయాలనిడీఆర్డీఓ శేషాద్రిని కలెక్టర్ ఆదేశించారు. గ్యాస్ ఏజెన్సీతో మండల సమాఖ్య ఆర్థికంగా మరింత బలపడుతుందని
పేర్కొన్నారు. మండల సమాఖ్య బాధ్యులు ఎస్ హెచ్ జీ సభ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్డీ.ఓ శేషాద్రి, డి.పి.ఎం. వంగ రవీందర్, ఏపీఎం వాణి ఎస్ హెచ్ జీ సభ్యులు, తగితరులు ఉన్నారు.

## కల్వకుర్తి తాలూకా టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మన్సూర్ అలీ



**ఆమనగల్లు జూలై 4 తెలంగాణ పత్రిక :**ద్విచక్ర వాహన మెకానిక్ కల్వకుర్తి తాలూకా వైస్ ప్రెసిడెంట్ గా మన్సూర్ అలీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తడిసిన వెంకట్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మన్సూర్ అలీ మాట్లాడుతూ మెకానికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దిశగా తన వంతు ప్రయత్నం చేస్తారన్నారు. మెకానిక్ లకు ప్రభుత్వం ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వం గుర్తింపు కార్డు కావాలని పేర్కొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి

- ★ అక్షర సేద్యం ఫౌండేషన్ అధ్యక్షుడు బైతి దుర్గయ్య



**నంగునూరు, జులై 04 (తెలంగాణ పత్రిక):** విద్యార్థులు కష్టపడి చదివి, తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని అక్షర సేద్యం ఫౌండేషన్ అధ్యక్షుడు బైతి దుర్గయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అక్షర పౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. కనకయ్య అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్య నేర్పిన పాఠశాల ఔన్నత్యాన్ని పెంపొందిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనలన్నారు. ఈ వ్యాసరచన పోటీలో విజేతలైన విద్యార్థులు జి. సాత్విక, ఆర్. మేఘన, ఎ. రాజేశ్వరి, జి. సహస్ర భారతి, ఎ.అక్షయ లకు వెయ్యి రూపాయల చొప్పున ఐదు వేల రూపాయల బహుమతులు, పోటీలో పాల్గొన్న 28 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 250 రూపాయల విలువైన స్టడీ ప్లానర్ బుక్, పైలట్ పెన్నులు ఫౌండేషన్ కోశాధికారి గుజ్జు అశోక్ సౌజన్యంతో అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు, సభ్యులు జగదీష్, నవీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జూలై 9న, దేశవ్యాప్త సమ్మె సింగరేణి కార్మికులు జయప్రదం చేయాలి

- ★ ఏ ఐ టి యు సి అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య



**మణుగూరు జులై4/ తెలంగాణ పత్రిక న్యూస్ :**మణుగూరు సింగరేణి ఏరియా పీకే ఓసి 2 జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన గేట్ మీటింగ్ లో సింగరేణి సమ్మె జయప్రదం చేయాలని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏ ఐ టి యు సి అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం నలభై నాలుగు కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అలాగే దానికి వ్యతిరేకంగా యావత్ సింగరేణి కార్మిక వర్గం అంతా కలిసికట్టుగా జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి గా పిలుపునిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో బ్రాంచి సెక్రటరీ వై రాంగోపాల్, వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.రా. నరసయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వరరావు ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు,బీ.సురేందర్, పిట్ సెక్రటరీ శనిగరపు కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, గట్టయ్య, సీఐటీయూ నాయకులు జిల్లా అధ్యక్షులు చారీ , ప్రాంత నాయకులు వెంకటరత్నం, టీబీజీకేఎస్ బ్రాంచ్ నాయకులు నాగలి వెంకటేశ్వర్లు , ముఖేష్
టి యు సి ఐ బ్రాంచ్ నాయకులు, ఐ ఎఫ్ టీ యు, నాయకులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాస గోరింటాకు సంబురాల్లో పాల్గొన్న

- ★ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి



**గొల్లపల్లి జూలై 04 తెలంగాణ పత్రిక :**గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆషాఢ మాస గోరింటాకు సంబురాల్లో ముఖ్యతిధిగా పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుంకే రవి కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సాదర స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, మొక్కలు నాటి, నోట్ బుక్స్ పంపిణీ చేసి, సమస్యలపై ఆరా తీసి గోరింటాకు సంబురాల్లో పాల్గొన్నారు. తదనంతరం శ్రీమతి కాంత కుమారి మాట్లాడుతూ సన్నబియ్యంతో నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తూ, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలతో పాటు నోటు పుస్తకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తల్లిదండ్రులు కూడా ప్రభుత్వం పాఠశాలకు ఎంతో విశ్వాసంతో విద్యార్థులను పంపిస్తున్నారని, విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయి ఎదగాలని, ఆషాఢ మాసంలో మహిళలు చేతులకు మైదాకు పెట్టుకోవడం ఆనవాయితీ అని, గోరింటాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, చిన్ననాటి నుండే సంస్కృతి సంప్రదాయా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని, ఏదైనా సమస్యలు ఉంటే మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్తనని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు పాఠశాలకు 100% హాజరయ్యేలా చూస్తూనే 100% ఉత్తీర్ణత శాతం పెరిగేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు
ఈ కార్యక్రమంలో మండల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవిశంకర్, భోగ ప్రవీణ్, మామిడాల ప్రియాంక, ప్రధాన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ను కరీంనగర్ జిల్లాలో కలపాలి

- ★ హుస్నాబాద్ ను పరిపాలన సౌలభ్యంతో మూడు ముక్కలు చేసిన పాలకులు
- ★ బొమ్మగాని సతీష్, సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు



**హుస్నాబాద్, జూలై 4 (తెలంగాణ పత్రిక) :**చరిత్ర కలిగిన హుస్నాబాద్ గడ్డను పరిపాలన సౌలభ్యం పేరుతో మూడు ముక్కలు చేసి మూడు జిల్లాల్లో కలిపి ప్రజలకు పెనుభారం మోపారని సిద్దిపేట జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షులు బొమ్మగాని సతీష్ అన్నారు.జిల్లాల ఉద్యమంలో కరీంనగర్ జిల్లాలోనే హుస్నాబాద్ ప్రాంతం ఉండాలని జిల్లాల పునర్విభజన ఉద్యమంలో అఖిలపక్ష పార్టీల మద్దతు తో హుస్నాబాద్ లో ప్రధాన భూమిక పోషించిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చాక గాలికొదిలేయడంలో అంతర్యం ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.
హుస్నాబాద్ పట్టణంలో ఈరోజున రాజరాజేశ్వర గార్డెన్ లో జిల్లా ఓబీసీమోర్చా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్ , మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ , హుస్నాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు బుక్యా సంపత్ లు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.జిల్లాల పునర్విభజన లో కరీంనగర్ జిల్లాలో ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాలను మూడు జిల్లాల్లో కలిపిన ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పై ఒంటికాలితో లేచి అఖిలపక్ష పార్టీలను కలుపుకొని ఉద్యమం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒకటి చేస్తామని పదేపదే ఆనాటి మాజీ ఎంపీ నేటి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆనాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలేన అని ప్రశ్నించారు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణన, కులగణన అసెంబ్లీ పార్లమెంట్ పునర్విభజన కోసం జిల్లాలోని మండలాలు గ్రామాల భౌగోళిక సరిహద్దులు బౌండరీలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరిన నేపథ్యంలో భౌగోళిక సరిహద్దులు బౌండరీలు కేంద్రానికి పంపకముందే కరీంనగర్ జిల్లాలో హుస్నాబాద్ కోహెడ అక్కనపేట మండలాలను తిరిగి కలిపేందుకు జీఓ తీసుకురావాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు జెపి పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ అంబేద్కర్ సాక్షిగా చెప్పిన మాట ఏమైందో సమాధానం చెప్పకుండా దాటవేత ధోరణిలో ఉంటే మరోసారి జిల్లాల ఉద్యమానికి స్వీకారం చుట్టుతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు వెల్దండి రాజేంద్రప్రసాద్, పట్టణ బీజేపీ ప్రధానకార్యదర్శులు రాయికంటి చందు, తగరం లక్ష్మణ్, పట్టణ రూరల్ మండల ఉపాధ్యక్షులు బోగ మహేష్, పుదారి కిష్టయ్య, బాలరాజు, వివిధ బాధ్యతల్లో ఉన్న బిజెపి నాయకులు మల్లం ప్రశాంత్, పెందోట భూశంకర్, ఎర్రబెల్లి ప్రశాంత్, బైరీ అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధనితో నా ప్రయాణం నాటిక వర్ష వాస్ కరపత్రాల విడుదల



ఈ నెల 10 నుండి ప్రారంభం కానున్నా 34వ వర్షవాస్ ని పురస్కరించుకొని వాంకిడి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బుద్ధునితో నా ప్రయాణం నాటిక కరపత్రాలను శుక్రవారం స్థానిక జేత్వాన్ బుద్ధ విహార్ లో భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నాయకులు విడుదల చేశారు.వాంకిడి మండల 34వ వర్షవాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిండంలో భాగంగా కార్యక్రమం ప్రారంభ రోజు ఈ నాటికను ప్రదర్శించునట్లుగా భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ మహూల్కర్ గారు మాట్లాడుతు ,ఈ నెల 9న కాగజ్ నగర్ లోని వినయ్ గార్డెన్,అదేవిధంగా 10న వాంకిడి మండలంలోని ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ లో బుద్ధునితో నా ప్రయాణం అనే తెలుగు నాటిక ప్రదర్శించబడుతుందని, జిల్లా మరియు మండల బౌద్ధ బాంధవులందరు కుటుంబ సభ్యులతో కలిసి నాటకాన్ని వీక్షించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆంజనేయ రెడ్డి మాజీ డీజీపీ,బుద్ధ వనం మెంటర్ ,లత రాజా ఫౌండేషన్ హైదరాబాద్ చైర్మన్ కే కే రాజా ,భారతీయ బౌద్ధ మహాసభ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు ప్రొఫెసర్ పరందాములు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి నల్ల సూర్య ప్రకాష్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మహూల్కర్ తోపాటు, జిల్లా బౌద్ధ సంఘం నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు,బౌద్ధ ఉపాసకులు పాల్గొంటారని మండల భారతీయ బౌద్ధ మహా సభ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజీ,ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ సంఘం అధ్యక్షులు లహుజి శ్యామ్ రావు దుర్గే,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం శ్రీనివాస్ , రోషన్, ప్రతాప్, మారు తి, రమేష్, మనోజ్ ,నూతన్ వివేక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల మేరీ శారమ్మ మృతి పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎక్స్ కార్పొరేటర్ తోటరామారావు



**తెలంగాణ పత్రిక జులై 4 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**48వ డివిజన్ సారధి నగర్ ప్రాంత స్థిర నివాసి డివిజన్ లీగల్ కోఆర్డినేటర్ కంచర్ల విజయ్ కుమార్ మాతృమూర్తి కంచర్ల మేరీ శారమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. మరణ వార్త తెలిసిన వెంటనే ఎక్స్ కార్పొరేటర్ తోటరామారావు వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మృతురాలి పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.నివాళులర్పించిన వారిలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్ డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా, వేల్పుల శ్రీను, మోహనరావు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## విద్యా రంగంలో భువనేశ్వరి ప్రతిభకు అవార్డు





**మల్యాల, జూలై 4 (తెలంగాణ పత్రిక):**సత్య సాయి జిల్లా హిందూపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, కవయిత్రి భువనేశ్వరి ఇటీవల ఢిల్లీలో ఇంటిగ్రేటెడ్ ఉమెన్ ఎక్సెన్స్ అవార్డు ప్రదానం చేశారు. దీనితోపాటు గతంలో 18వ ఎం ఎస్ ఎం ఈ సస్టైనబుల్ బిజినెస్ లీడర్‌షిప్, ఆల్ ఇండియా సిటిజన్ డెవలప్మెంట్ అవార్డు అందుకుంది. గురువుగా ప్రారంభమైన ఆమె ప్రయాణం, నేడు సీబీఎస్ఈ ప్రిన్సిపాల్‌గా కొనసాగుతూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఇది ఇండియన్ అచీవర్స్ ఫౌండేషన్ నుండి ఆమెకు లభించిన రెండవ గౌరవం. 2013లో ప్రారంభించిన "రెయిన్‌బో అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్"కు అప్పుడే గుర్తింపు దక్కింది. అయితే ఉద్యమకాలంలో మూతపడడంతో 20 లక్షల నష్టం ఎదురైనప్పటికీ ఆమె నిలదొక్కుకున్నారు. భర్త టీవీ రవికుమార్ మరణం బాధను తట్టుకుని, కుమార్తె సుమనశ్రీ (ఎంబిబిఎస్) కుమారుడు జ్ఞానేశ్వర్ (ఎంబీఏ) విద్యా ప్రగతికి తోడ్పడటం ఆమె ధైర్యానికి నిదర్శనం. స్త్రీ సాధికారతపై కవిత్వం, సమాజ సేవలతో ఎన్‌టిఆర్ కీర్తి పురస్కారం, బెంగళూరులో ఐడియల్ ప్రిన్సిపాల్ అవార్డు, కోవిడ్ సమయంలో ఉత్తమ మహిళా పోలీస్ అవార్డు లభించాయి.

## దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దాం



**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 4(తెలంగాణ పత్రిక) :**ముస్తాబాద్ మండల కేంద్రంలో గొల్ల కురుమ యాదవ సంఘం మండల అధ్యక్షుడు రాగం నాగరాజు ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని పురస్కరించుకొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి మండల ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ నేతలు గొల్ల కురుమ యాదవ సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకై తొలి దశ ఉద్యమంలో కీలక పాత్రను పోషించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, వారి79 వ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పిస్తూ తెలంగాణ ఏర్పాటుకై తొలి దశ ఉద్యమంలో వారు చేసిన పోరాటాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు, బిజెపి నాయకులు అంజాగౌడ్, గజ్జల రాజు,గుండెల్లి శ్రీనివాస్, తాడేపు ఎల్లం, బైతి నవీన్,కోడె శ్రీనివాస్,యాది మల్లేష్,రాగం కొమురయ్య,కురుమసేన యూత్ అధ్యక్షులు శీల రమేశ్, వివిధ కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## బెజవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్న రవీందర్ యాదవ్

★ భారాస విజయం సాధించాలని అమ్మ వారికి మొక్కులు.. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగం ఆగం
కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి జరిగింది..
విశ్వనగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్ దే.. భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం





**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూలై 04,(తెలంగాణ పత్రిక):**విజయవాడ కనుక దుర్గమ్మను భారాస రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి యువ నేత రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించాలని బెజవాడ కనుక దుర్గమ్మను మొక్కున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రాన్ని దోచుకోవడంలో ఉన్న ఆసక్తి అభివృద్ధి చేయడంలో లేదన్నారు. సీఎంగా కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్నింట్లో అగ్రపథంలో నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమే కాకుండా అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. మున్సిపల్, ఐటీ శాఖల మంత్రిగా నాడు కేటీఆర్ హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరాల సరసన నిలబెట్టారన్నారు. దాన్ని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాపాడటంలో విఫలం అయ్యిందన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా రూపు రేఖలు మార్చిన కేటీఆర్ ను కుట్ర పూరితంగా ఇబ్బందులు పెట్టేలా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది సరైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు..

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కు ఘన నివాళులు



★ వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి

**తెలంగాణ పత్రిక, జులై 4 ఖమ్మం స్టాపర్/ వైరా:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య గొప్ప ఆర్థికవేత్త అని రాజకీయ నిపుణులని వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ భూమాత పెరుమాళ్ళ కృష్ణమూర్తి కొనియాడారు. స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రోశయ్య 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ భూమాత కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ రోశయ్య బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా ఏ ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టలేదని, అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ కు సంబంధించి ఒక్క రూపాయి లెక్క తప్పకుండా ఏ రంగానికి ఎంత చొప్పున బడ్జెట్ను కేటాయించాం అనే విషయాలపై సంక్షిప్తంగా చెప్పగలిగిన ఏకైక గొప్ప ఆర్థికవేత్త రోశయ్యని కొనియాడారు .. ఈ కార్యక్రమం అనంతరం...
కొత్తూరి వెంకటరమణ కుమారుడు కొత్తూరు మనోజ్ జ్ఞాపకార్థం నిరుపేద ముగ్గురు కుటుంబాలకి చెందిన మహిళలకు కుట్టు మిషను మరియు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రథమ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి
వెంకటరమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, నూకల ప్రసాద రావు, కొమిరిశెట్టి శ్రీధర్, నాళ్ల గంగాధర్, వెంకట సుబ్బారావు, కొత్తూరు వెంకటరమణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తిచేసుకుని ప్రభుత్వ సాయం పొందండి

★ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**వీర్నపల్లి తెలంగాణ పత్రిక జూలై - 04:**మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించు కోవాలని.. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం పొందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిర్ణీత స్థలంలో ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. విడతల వారిగా మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు అధికారులు సహకరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో జాప్యం అవుతుండడంపై అసహనం వ్యక్తం చేశారు. వీర్నపల్లి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులు పరిశీలించి, అధికారులను అభినందించారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



**గుండాల, తెలంగాణ పత్రిక:** మండల కేంద్రంలో ఎంపీడీఓ డి.దేవేందర్ రావు ఫ్రైడే-డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నిల్వ ఉన్న నీటిని మురికి కాలువలు,మురికి గుంటలలోకి వదలాలని ఇంటి ఆవరణలో దోమల పెరగకుండా చర్యలు తీసుకోవాలనితద్వారా మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మున్నవార్, అంగన్వాడీ టీచర్ పందుల రాణి,ఆశా వర్కర్ ఆవుల సుజాత కోడూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేతకు ఘన నివాళులర్పించిన పార్టీ శ్రేణులు

★ శోక సంద్రంలో ఖమ్మంరూరల్ మండల టీడీపీ అభిమానులు
★ ఖమ్మంరూరల్ మండల కన్వీనర్ సానబోయిన శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు



**తెలంగాణ పత్రిక జులై 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :**
ఖమ్మం నగరం: ఖమ్మంరూరల్ మండల పార్టీ అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్, అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది, ఖమ్మం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించిందనడంతో మెరుగైన వైద్యం కోసం తన అనుచరులు హుటాహుటిన హైద్రాబాదు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు, వారి పార్థివ దేహాన్ని ముందుగా తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సందర్శనార్ధం ఉంచారు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్, వారికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు, తన కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు, వారి మరణం టీడీపీ పార్టీకి తీరని లోటని వారు పార్టీకి చేసిన సేవలను పలువురు నాయకులు గుర్తుచేసుకున్నారు, అనంతరం వారి స్వగృహం అయిన నాయుడుపేట గ్రామానికి తీసుకు వెళ్లి నాయకులు కార్యకర్తలు అభిమానులు సందర్శించి ఘననివాళులు అర్పించారు. తదుపరి కార్యక్రమంగా ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, పాలేరు నియోజకవర్గం టీడీపీ భాధ్యులు కొండబాల కరుణాకర్ కొంత దూరం వరకు దివంగత సానబోయిన శ్రీనివాస్ గౌడ్ పార్థివ దేహం పాడె మోసారు అనంతరం మేళతాళాలతో అంత్యక్రియలు జరిగాయి, అంత్యక్రియలలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా మండల నాయకులు, అభిమానులు కార్యకర్తలు భారీ జన సందోహంతో వీడ్కోలు పలికారు..ఈ కార్యక్రమనకి జిల్లా నాయకులు కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, ప్యారిస్ వెంకన్న, గుండెపిన్ని నాగేశ్వరరావు, కూచిపూడి జై, చంద్ర రవి, అబ్దుల్ మజీద్, చింతనిప్పు నాగేశ్వర్ రావు, బోడేపూడి రవి, కొలికొండ మురళీ, గడిపూడి వెంకటేశ్వర్లు, కొప్పుల నాగేశ్వరరావు, సుందర్ రామిరెడ్డి, మందపల్లి కోటేశ్వరరావు, పాలడుగు క్రిష్ణ ప్రసాద్, చుండూరు రాజరాజేశ్వరి, నల్లమల రంజిత్, పెనుగొండ ఉపేందర్, తాత సుధాకర్, నల్లమాస మల్లయ్య , అరెకట్ల కొండలరావు, నామా ప్రసాద్ , రావుట్ల సత్యనారాయణ, మైనేని రవి కుమార్, నాగార్జున శ్రీనివాస్, చేతుల నాగేశ్వరరావు, నరాటి బాలక్రిష్ణ, గార్ల సైదులు, తాడిశెట్టి స్వాతి ఉపేందర్, చావా రామారావు, చావా అజయ్, నల్లమోతు సత్యనారాయణ, కర్ణాటి అశ్వనీ కుమార్, ఉన్నం శ్రీనివాస్, మందపల్లి రజని, మేకల సత్యవతి, మంగమ్మ, తలపనేని జయరాం, ఓర్సు కృష్ణ, జేమ్స్, విజయ్, తదితరులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు.

### గంభీరావుపేటలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు
### యాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 4 :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకలను గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అమరజీవి కొమరయ్య అందుకో జోహార్లు కొమురయ్య అంటూ నినాదాలు చేశారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమురయ్య స్ఫూర్తి తెలంగాణ ఉద్యమాల చరిత్రలో స్థిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. 1946 జూలై 4న దేశముకులు దొరల అణచివేతలపై తిరుగుబాటు చెలరేగిన సమయంలో కడవెండిలో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీలో దొడ్డి కొమురయ్య ధ్వజమెత్తాడు. ముందు వరుసలో ఉండి నినాదాలు చేస్తున్న దొడ్డి కొమరయ్యకు గుండెల్లో బుల్లెట్లు దిగాయని, అయినా భయపడకుండా పిడికిలి బిగించి జై ఆంధ్ర మహాసభ అంటూ చివరి శ్వాసలోనూ ఉద్యమ నినాదాలు పలికాడని ఆయన చేసిన సేవలను కొనియాడాడని కృష్ణకాంత్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లేశం యాదవ్,యాదవ సంఘం నాయకులు కోట లింగం యాదవ్ కొండి దేవేందర్ యాదవ్ మామిడ్ల రాజు యాదవ్ చీకుటి మహేష్ యాదవ్ పిల్లి మల్లయ్య యాదవ్ గుడికాడి శ్రీకాంత్ యాదవ్ రమేష్ యాదవ్ గుడికాడి బాలయ్య మాలవేణి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు టెన్నల్ పనుల్లో అవకతవకలు

★ టెండర్ ప్రక్రియ లేకుండా పనులు ప్రారంభించడం ఏంటి.
★ 15 కోట్ల ఖర్చుపై వివరాలు వెల్లడించాలి
★ యూ టీ పనులు ఆలస్యమైతే మళ్ళీ రైతులకు నష్టం
★ బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు. పాలేరు
★ అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్
★ అండర్ టర్నల్ నిర్మాణ పనులు పరిశీలించిన బిజెపి నేతలు



**కూసుమంచి, జూలై 4 ( తెలంగాణ పత్రిక ) :**పాలేరు సాగర్ ఎడమ కాలువ అండర్ టెన్నల్ నిర్మాణ పనులపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, టెండర్ ప్రక్రియకు విరుద్ధంగా కాంట్రాక్టులు అప్పగించారని ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. శుక్రవారం పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా నాయకుల బృందం పాలేరు వద్ద జరుగుతున్న అండర్ టెన్నల్ పనులను పరిశీలించింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది అకస్మాత్తుగా సంభవించిన భారీ వర్షాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అనుసంధానంగా ఉండే అండర్ టెన్నల్ కొట్టుకుపోయిన విషాద ఘటనను వారు గుర్తు చేశారు. కాలువ తెగిపోవడం వల్ల ఆయకట్టు రైతులు పంటలు నష్టపోయారని, సాగు నిష్ప్రయోజనమై రైతులు అప్పుల్లో మునిగిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అనుభవం మరువకముందే ప్రభుత్వం తగిన గమనిక తీసుకోకుండా మరోసారి అదే తప్పిదాన్ని పునరావృతం చేస్తుందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.15 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చెబుతూనే, దానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించకుండా మౌనాన్ని పాటిస్తోందని బీజేపీ విమర్శించింది. కాంట్రాక్టు పద్ధతిలో పనులను అప్పగించడంలో అనేక అనుమానాస్పద అంశాలున్నాయని నేతలు తెలిపారు. పారదర్శకత లేకుండా టెండర్లను పక్కనపెట్టి ఇష్టానుసారంగా పనులను అప్పగించడం న్యాయపరంగా కూడా తప్పుపట్టదగిన చర్య అని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని, వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిస్థితి రైతులకు మరోసారి చేదు అనుభవాన్ని మిగిల్చే అవకాశముందని హెచ్చరించారు. తక్షణమే పనులను వేగవంతం చేయకపోతే సాగర్ జలాలు ఆయకట్టుకు చేరక మళ్లీ పంటలు నష్టపోవడం అనివార్యమవుతుందన్న భావన రైతుల మధ్య వ్యాపిస్తోంది. పనుల్లో నాణ్యత లేకపోవడం స్పష్టంగా కనిపిస్తున్నందున వాటిపై సాంకేతిక పరిశీలన జరిపించాలని, నిధుల వినియోగంపై సమగ్ర ఆడిట్ చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. నిర్మాణ ప్రక్రియలో జరుగుతున్న అన్ని ఖర్చుల వివరాలను ప్రభుత్వం తక్షణమే బహిరంగ పరచాలని కోరారు. లేకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన కార్యాచరణ చేపడతామంటూ బీజేపీ నేతలు స్పష్టంగా హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదు, రైతుల హక్కులను కాపాడే పోరాటమని వారు స్పష్టం చేశారు.
ఈ అంశంపై ప్రభుత్వం స్పందించే వరకు బీజేపీ కార్యకర్తలు కలెక్టరేట్ స్థాయిలో నిరసనలు, మండల కేంద్రాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పాలేరు అండర్ టెన్నల్ పనులు పూర్తవకపోతే, ఖమ్మం జిల్లాలో పలు మండలాలకు సాగర్ జలాల చేరిక కష్టమవుతుందని బీజేపీ హెచ్చరించింది. రైతుల జీవనాధారమైన కాలువల పనులపై నిర్లక్ష్యం ప్రదర్శించడం క్షమించలేని తప్పు అని బీజేపీ నాయకులు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నున్నా రవికుమార్, రమేష్, మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, కోటమర్తి సుదర్శన్, హట్యా నాయక్ , గుత్తా వెంకటేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వర్లు, పుణ్యవతి , పాగర్తి సుధాకర్ , జాటోత్ మధు నాయక్, బజ్జూరి మల్లారెడ్డి, బెల్లం మురళి, గుండా ఉపేందర్ రెడ్డి, మహేందర్ , వీరన్న, రజిని రెడ్డి,మణి, మేకల నాగేందర్, జ్వాలా గౌడ్, రవీందర్, బద్దం వెంకటరెడ్డి, శేఖర్ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం విద్య ప్రోత్సహ కార్యక్రమం



**మల్లాపూర్ జూలై 4 (తెలంగాణ పత్రిక) :**మల్లాపూర్ మండల కేంద్రంలో" సహకార సంస్థల పాత్ర మరియు ప్రాధాన్యత"విద్యార్థుల కోసం విద్య ప్రోత్సహ కార్యక్రమం లో భాగంగా అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకుని సహకార శాఖ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ మల్లాపూర్ లో నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ ఆడిట్ ఆఫీసర్ ( మండల స్పెషల్ ఆఫీసర్ ) మాదాసు సత్యనారాయణ , రావడం జరిగింది ఇటి కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ ఎంపీడీవో శశి కుమార్ ఎంఈఓ కె దామోదర్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ సహకార సంఘాల పాత్ర ఎలా ఉంటుందో సమాజంలో పిల్లలకు తెలియజేశారు , మరియు వారిని ప్రోత్సహించడానికి పాక్స్ మల్లాపూర్, సిర్పూర్,
చిట్టాపూర్ మరియు ముత్యంపేట్ వారు జామెంట్రీ బాక్సులు పిల్లలకు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో పాక్స్ సెక్రటరీలు పాదం భూ మేష్ , ఎం రమేష్, ఎం రాజేశ్వర్రెడ్డి ,కె రవితేజ , మరియు సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు

## అధ్వానంగా మారిన గ్రామీణ రోడ్లు

★ జాతీయ రహదారి నుండి కొత్త కొండకు వెళ్లే రోడ్డులో పూర్తిగా గుంతలు
★ గుంతలతో నిత్యం ప్రమాదాలు పట్టించుకోని అధికారులు



**హుస్నాబాద్ జూలై 4 (తెలంగాణ పత్రిక) :**చినుకు పడితే రోడ్లన్నీ చిత్తడి మయమే బురదలతో గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదానికి కారణం అవుతున్నాయి. హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ మర్రిచెట్టు జాతీయ రహదారి నుండి కొత్త కొండకు వెళ్లే రహదారిపై పూర్తిగా రోడ్లపై గుంతలు ఏర్పడడంతో రోడ్లన్నీ వాన పడితె చిత్తడిగా మారి నీళ్లతో గుంతలు నిండిపోయి ప్రమాదాలకు నిత్యం కారణమవుతున్నాయి. గ్రామీణ రోడ్లపై ప్రయాణించాలంటే ప్రయాణికులు భయపడే పరిస్థితిలో ఉన్నారని నిత్యం ఎవరో ఒకరు ద్విచక్ర వాహనంపై పడి ప్రమాదానికి కారణం అవుతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు.ఈ గ్రామీణ ప్రాంత రహదారులు ఏ అధికారికి కనబడడం లేదా అని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడంతో గుంతలు పడ్డ రోడ్లమీదనే ప్రయాణించవలసి వస్తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులను మరమ్మతులు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. అటు రాష్ట్ర ప్రభుత్వం ఏమో రోడ్లను అద్దాలమయంగా చేస్తున్నాం రోడ్లన్నీ బాగానే ఉన్నాయి అన్న రీతిలో మాట్లాడుతున్నారు కానీ పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు.

## ఖర్గే ఆత్మీయ సమావేశ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**మఠంపల్లి : జూలై 4 (తెలంగాణ పత్రిక) :**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం నుండి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగే గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశ బహిరంగ సభకు శుక్రవారం తరలి వెళ్లారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్తల సమావేశ బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు.

## రేషన్ షాప్ ను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు






**ఇల్లంతకుంట జూలై 4 తెలంగాణ పత్రిక :**ఇల్లంతకుంట మండలం సోమారం పేట గ్రామంలోని రేషన్ షాపును అకస్మాత్తుగా తనిఖీ చేసిన సిరిసిల్ల రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ వెంకటేశ్వర్లు మరియు సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ బొబ్బిలి సత్యనారాయణ , ఇల్లంతకుంట డిప్యూటీ తహసిల్దార్ సురభి సత్యనారాయణ,
ఆర్ ఐ సంతోష్ కుమార్ తో కలిసి సోమారం పేట రేషన్ షాప్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో స్టాకు లో నాలుగు క్విం టాళ్ల సన్న బియ్యం వ్య త్యాసం వచ్చింది. కావున ఇట్టి షాపును సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ సిరిసిల్ల పంచనామా నిర్వ హించి రేషన్ షాపును సీజ్ చేశారు.

## నుండి కాంగ్రెస్ లో చేరినా మల్లాపూర్ మండల నాయకులు



మల్లాపూర్ జూలై 4 (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండలం కొత్త దాంమరాజ్ పల్లి గ్రామానికి చెందిన బద్దం నర్సారెడ్డి ఎక్స్ ఎంపీపీ , మెందు గంగారెడ్డి ఎక్స్ ఎంపిటిసి, ఎగరపు లింబాద్రి, వార్డు మెంబర్ వీరు హైదరాబాద్ నగరంలో నర్సింగరావు నివాసంలో కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది మేము కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అభివృద్ధి పనుల మీద ఆకర్షితులైనము నర్సింగరావు కృష్ణారావు ఎలల జలపతి రెడ్డి నల్ల రాజన్న పుంద్ర శ్రీనివాస్ రెడ్డి తో కలసి కాంగ్రెస్ పార్టీలో భాగస్వామ్లమై అభివృద్ధిపై మేముకలసి చేస్తామని చెప్పడం జరుగుతుంది..

## పీ.డీ.ఎస్.యు చేపట్టిన 72 గంటల బంద్ విజయవంతం

★ **మూడు రోజులు బంద్ కి సహకరించిన యాజమాన్యాలకు, విద్యార్థులకు విప్లవ ధన్యవాదాలు పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 04 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పీ.డీ.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం చేపట్టిన 72 గంటల పీజీ డిగ్రీ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కాలేజీల బంద్ మూడు రోజులు విజయవంతం అయిందని పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం కాంగ్రెస్ హయాంలో తీసుకువచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత విద్యను అనేక సంవత్సరాలుగా అభ్యసిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థులకు చెల్లించకుండా తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారు తీసుకొచ్చిన పథకాన్ని వాళ్లే అమలు చేయడం లేదని మండిపడ్డారు. పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలని అన్నారు. బకాయిలు విడుదల చేయకుండా మొండిగా ప్రభుత్వం వ్యవహరిస్తే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్





తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 04-07-2025 జగిత్యాల జిల్లా: పట్టణం కేంద్రంలోని పురానిపేట్ ప్రభుత్వ ఉన్నంత పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, నేటి బాలలే రేపటి పౌరులు ఉన్నత విద్య అందించడం లో మరియు నాణ్యమైన హాహారం అందించడం లో ఎలాంటి లోపం రాకుండా చూసుకోవాలని స్కూల్ యాజమాన్యాన్ని హెచ్చరించిన కలెక్టర్, మాతృదేవోబావ పితృ దేవోబావ ఆచార్య దేవోబావ అంటూ పిల్లలకు తల్లి తండ్రి గురువును మించిన దేవుడు లేదని అమ్మ నాన్న మాట మరియు తమ గురువుల మాట పేడ చెవినా పెట్టకుండా శ్రదతో అహర్నిశల కష్టపడుతు మీరందరు ఉన్నంత స్థాయికి చేరుకోవాలని పిల్లలకు నాలుగు మంచి మాటలతో హుస్తాహాన్ని నింపిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన

★ **జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**





వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,04 (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీసు యంత్రాంగం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోశయ్య చిత్రపటానికి పూల మాలా వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ రోశయ్య సుదీర్ఘ కాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, చేసిన దేశసేవ, పరిపాలన పటిమ, నిష్కళంక రాజకీయ జీవితాన్ని స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో 16 సార్లు బడ్జట్ ను ప్రవేశపెట్టారని అందులో వరుసగా 7 సార్లు ప్రవేశపెట్టారని ఇది దేశంలోనే రికార్డు అని అన్నారు. రాజశేకర రెడ్డి మరణం తరువాత రోశయ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు . తన పదవీకాలంలో,
రాష్ట్రానికి రాజకీయ స్థిర త్వాన్ని తీసుకురావడానికి ఉన్నతమైన కృషి చేశారని అన్నారు. ఆయన సేవా తత్వం, ప్రజ లపట్ల కలిగిన కట్టుబాటు ప్రతి అధికారికి ప్రేరణగా నిలవాలని ఎస్పీ . పేర్కొన్నారు.ఈ కార్య్ర కమంలో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్ మహేందర్ సైబర్ క్రైమ్ డియస్పీ.సుభాష్ చంద్ర బోస్, ఏ ఆర్ డియస్పీ రంగనాయక్ ఆర్ఐ లు రామకృష్ణ, శైలేందర్ ఏఓ శ్రీమతి మని సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



మల్లాపూర్ జూన్ 4 (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్? మండంలంలోని పాత దాంరాజ్?పల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. లబ్ధిదారు మామిడాల లలిత గంగాధర్ ఇంటికి భూమిపూజకు ఇందిరమ్మ హౌజింగ్? కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఎంపీడీఓ శశికుమార్? రెడ్డి గ్రామానికి వచ్చి భూమి పూజలో పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదా రులతో మాట్లాడారు. రూల్స్? ప్రకారం ఇంటి నిర్మాణం కట్టుకోవాలని, నిర్మాణం పూర్తవుతున్న వెంటవెంటనే నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. గ్రామంలో మిగతా లబ్ధిదారులు నిర్మాణాలను ప్రారంభించి, పనులు సకాలంలో చేసుకోవాలని సూచించారు. బిల్స్? నేరుగా బ్యాంక్?లో జమ అవుతాయని, ఎలాంటి దళారుల జోలికి వెల్లవద్దని చెప్పారు. ఇండ్లు మంజూరికి కృషి చేసిన కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావుకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో
గ్రామ ఇందిరమ్మ కమిటీ బాధ్యులు గాజుల రాజరెడ్డి, కె నారాయణరెడ్డి, సామ నారాయణ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రమేష్ పాల్గొన్నారు.

## సానబోయిన శ్రీనివాస్ గౌడ్ మృతి

★ **మాజీ ఎంపీ నామ సంతాపం**





తెలంగాణ పత్రిక జులై 4 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :తెలుగుదేశం పార్టీ రూరల్ మండల కన్వీనర్ సానబోయిన శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటకు చెందిన శ్రీనివాస్ గౌడ్ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిన వెంటనే నామ వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి ఈ విషాద సమయంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శ్రీనివాస్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు. పలువురు నివాళి : బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, కూసుమంచి మండల నాయకులు మాల్లీడి వెంకన్న, నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు వాకదాని కోటేశ్వరరావు, సంజీవ రెడ్డి, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు, స్థానిక నాయకులు నారపాటి రమేష్, అట్లూరి వీరబాబు, వెంపటి ఉపేందర్, గనపారపు శ్రీను, గోనె నాగిరెడ్డి, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, దాట్ల ప్రసాద్, మామిళ్ళ సాంబి రెడ్డి తదితరులు ఖమ్మం రూరల్ మండలం, నాయుడుపేట గ్రామం వెళ్లి సానబోయిన శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున శ్రీనివాస్ బంధువులు, శ్రేయో భిలాషులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం మోడెం విద్యాసాగర్, గుర్రం అజయ్



నర్సంపేట జులై 04 తెలంగాణ పత్రిక : నిరుద్యోగ సమస్యలపై ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని ఛలో సెక్రటేరియట్ కార్యక్రమం అలాగే ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖడ్గే పర్యటనలో భాగంగా ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు..ఈ సందర్భంగా తిమ్మంపేట మాజీ సర్పంచ్, టీజీఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు మోడెం విద్యాసాగర్, పిడిఎస్ యు రాష్ట్ర సహాయకార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని..మొదటి 2 సంవత్సరాల్లోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యో గులకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ..నేటికీ 20 నెలలు కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తా మన్న జాబ్ క్యాలెండర్ లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు.యూత్ డిక్లరేషన్ లో 5 అంశాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు.నిరుద్యోగులకు ప్రతి నెల 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని..మహిళ స్టూడెంట్స్ కి స్కూ టీలు ఇసామని..యువ వికాసం పేరిట విద్యా ర్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు అందజేస్తాం అని అనేక రకాలు హామీలు ఇచ్చి యువతను మోసం చేశారు.యువతకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ ఎస్ పార్టీ బి ఆర్ ఎస్ వి , పి డి ఎస్ యు నిలదీస్తూనే ఉంటుంది అని అన్నారు..

## ముగిసిన వారాహి గుప్త నవరాత్రులు

★ **శ్వేత వారాహి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం**



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 04 :పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీలలితా త్రిపుర సుందరీ దేవి సన్నిధానంలో శ్రీ వారాహి గుప్త నవరాత్రులు చివరి (తొమ్మిదవ) రోజు సందర్భంగా ఆలయంలో కారెడ్డి నాగిరెడ్డి సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారు ఎనిమిది రోజులపాటు అభిషేకాలతో ప్రత్యేక అలంకరణలతో వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చింది. చివరి రోజు కావున శ్రీలలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి పంచవస్త్రాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అలాగే శ్రీ వారాహి దేవి అమ్మవారికి నోట్ల కట్టలతో అలంకరించి, శ్వేతా వారాహి అవతా రంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. సాయంత్రం మహిళలచే దీపాలంకరణతో అమ్మవారికి పంచామృతాలతో అభిషే కాలు, అష్టోత్తరాలు, కుంకుమార్చన, లలిత సహస్రనామ పారాయణం, ప్రత్యేక మంగళహారతులు, భజన సంకీర్తనలతో మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అల్పార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోవర్ధనాచారి మాట్లాడుతూ వారాహి గుప్తా నవరాత్రుల్లో అమ్మవారి దీక్ష తీసుకొని లేదా నిత్యం పూజలో పాల్గొని, అమ్మవారి సేవలో ఉన్న భక్తులకు కోరిన కోరికలు తీర్చే అమ్మాని, నరదిష్టి ఉన్న, వారికి అండగా ఉండే అమ్మా వారాహి దేవి అని ఆలయ అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎస్సై యుగేందర్ రెడ్డికి ఆలయ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కర్రే స్వామి, టీటీడీ సేవకులు సితార వెంకటేశ్వర్లు, పున్న శ్రీనివాసులు, వీరబొజ్జాచారి, ఎన్జిఆర్, మేకల.ఎల్లయ్య, ప్రదీప్ గౌడ్, బాలవర్ధన్, నారాయణ, శాంతన్న, అనిల్ కుమార్ గౌడ్, బాలగౌడ్, ఆర్ఎన్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వహణ లోపం వెలగని విద్యుత్ దీపాలు



తెలంగాణ పత్రిక ఏన్కూర్ జూలై 04 : ఏన్కూర్ మండల పరిధి ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలపై వెలగని విద్యుత్ దీపాలు. చీకటి పడిందంటే బయటికి వెళ్ళటానికి ప్రజలు భయాందోళన గురవుతున్నారు. వీధి దీపాలు వెలగడం లేదు విద్యుత్ శాఖ సత్వరమే వీధి వీధికి వెలగని బల్బులు పరిశీలించి తక్షణమే వీధి దీపాలు అమర్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## మధ్యాహ్న భోజనమును పరిశీలించిన మల్లాపూర్ తాహ సిల్దార్



మల్లాపూర్ జులై 4 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని : సిర్పూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో మల్లాపూర్ తహసిల్దార్ మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థుల తో కలిసిభోజనం చేశారు. మరియు మండల కేంద్రం లో బాలికల, బాలుర కేజీబీవీ హాస్టల్ లు తనిఖీ చేసి వసతులు ఎలా ఉన్నా యి విద్యార్థులకు భోజనం ఎలా అందిస్తున్నారు క్రమ పద్ధతిలో భోజనం పెడుతున్నారా లేదా అని సిబ్బందిని మరియు విద్యా ర్థులను అడిగి తెలుసుకున్నారు.

## శవ పెటిక బహుకరణ దాత బర్ల మధుకర్





కోటగిరి తెలంగాణ పత్రిక జులై 4 :కోటగిరి గ్రామ ప్రజలకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజల కొరకు శవ పెటికను ఉచితంగా అందజేయడం జరిగింది. మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో ఎవరైనా కుటుంబంలో వ్యక్తులు మరణించినచో శవపేటిక నందు శవాన్ని భద్రపరచుటకు భవాని లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో కోటగిరి గ్రామానికి చెందిన దాత బర్ల మధుకర్ అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చిన లైన్స్ చైర్మన్ పవులూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కుటుంబంలోని పిల్లలు ఇతర దేశాలలో, వేరే ప్రాంతాలలో ఉండడంతో వారు రాటానికి రెండు మూడు రోజులు సమయం పడుతున్నదున్న శవాన్ని శవ పెటికలో భద్రపరచుటకు ప్రజలకు భారం తగ్గించుట కొరకు బర్ల మధుకర్ ఆయన వంతుగా శవ పెటికను అంద చేయడం జరిగిందన్నారు. ఎవరైనా మరణించినచో రెండు కండ్లను దానం చేస్తే తోటి వారి ప్రాణాలను కాపాడిన వారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్స్ అశోక్ కార్యదర్శి లయన్స్ సాయి బాబా ట్రెజరర్ లయన్స్ మధుకర్ నాయకులు రామ్మోహన్ రావు శివ చరణ్ యాదగార్ పూర్ హన్మంతు ఇందూర్ సాయిలు హస్గుల్ విజయ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ జిల్లా జూలై 4, తెలంగాణ పత్రిక : బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి కార్యక్రమం వరంగల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూదొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న తొలి వీరయోధుడని, జమీందారి వ్యవస్థకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం పోరాడి 19 ఏళ్ల వయసులో వీర మరణం పొందారని చిన్న వయ స్సుల సామాజిక న్యాయం కోసం ఉద్యమానికి ఒరవడి చూపించిన యోధుడని పేర్కొన్నారు.సామాజిక సమానత్వం, రైతు హక్కుల కోసం ఆయన ప్రాణాలు అర్పించారని అన్నారు. ప్రతి ఒక్కరూ దొడ్డి కొమురయ్య జీవితం ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి , డిఆర్ఓ విజయలక్ష్మి, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, సంబంధిత జిల్లా అధికారులు,సిబ్బంది
బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరమ్ జిల్లా సమన్వయకర్త మండల పరశురాములు ,మారుపల్లి రవి మండల నరసింహులు తదితర కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తగూడ లో దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన యాదవులు

★ **ఆయన ఆశయాలను నెరవేరుస్తాం**





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూలై 04. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని ఘనంగా కొత్తగూడ మండల కేంద్రం లో నిర్వహించిన మండల గొల్ల కురుమ నాయకులు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలతో అలంకరించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మండల యాదవ సంఘం అధ్యక్షుడు మనుబోతుల లింగన్న యాదవ్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించాడని అన్నారు. అతను 1946-48 మధ్యకాలంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరుడయ్యాడని, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో అతను తొలి అమరుడిగా నిలిచాడని, అతని మరణం తెలంగాణ సాయుధ పోరాటానికి ఒక ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేణు యాదవ్, తుపాకుల పరుశురాం, గజ్జి కొమురెల్లి, వేణు, వెల్డింగ్ కృష్ణ, లెంకలపల్లి శ్రీను, చెవ్వా కొమురయ్య, బండి మల్లేష్, చిలకల అశోక్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భూపతి తిరుపతి, మండల అధికార ప్రతినిధి నెహ్రూ, జిమ్మిడి శ్రీనివాస్, బొల్లు రవి, గద్ద అశోక్, బొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారు మా గోడు ఆలకించండి కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇల్లు పత్రాలు





తెలంగాణ పత్రిక, జులై 4 ఖమ్మం స్టాపర్ /వైరా:వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో స్థానిక హనుమాన్ బజార్ బీసీ కాలనీలో నిరుపేద మహిళ తమ్మిశెట్టి లక్ష్మి ఇంటిముందు నిల్చోని వినూత్న నిరసన చేపట్టారు ఒకటో వార్డుకు చెందిన తమ్మిశెట్టి లక్ష్మి గత 25సంవత్సరాలుగా గుడిసెలో నివసిస్తుంది స్థానికంగా దరఖాస్తు చేసుకున్న మహిళ మున్సిపల్ అధికారులు అర్హురాలిగా ప్రకటించి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేశారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ నాయకుల ప్రోత్బలంతో అర్హులైన నిరుపేద మహిళకు కేటాయించిన ఇల్లును రద్దు చేయడంతో మహిళ బోరున విలపిస్తూ స్థానికులకు తెలపడంతో స్పందించిన స్థానిక మహిళలు లక్ష్మి గుడిసె ముందు నుంచొని నిరుపేద మహిళకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి రాజకీయాలు చేయకూడదని తక్షణమే స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇందిరమ్మ ఇల్లు తమ్మిశెట్టి లక్ష్మికి కేటాయించాలని కోరారు గత మూడు సంవత్సరాల క్రితం లక్ష్మీ భర్త వెంకన్న అనారోగ్యంతో మృతి చెందడంతో అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మికి పింఛను కూడా రావడం లేదు తక్షణమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలని స్థానిక మహిళలు కోరుతున్నారు

## ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

★ **మల్లాపూర్ తహసీల్దార్ రమేష్ గౌడ్**



మల్లాపూర్, జూలై 04 (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండలంలో ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మల్లాపూర్ తహసీల్దార్ రమేష్ గౌడ్ హెచ్చరించారు. మండలంలోని చిట్టాపూర్ గ్రామశివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నరెండు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకోని సీజ్ చేసినట్లు స్థానిక తహసీల్దార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటమాని పేర్కోన్నారు. ఇక్కడ ఆయన వెంట నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాజేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు చేసింది ఏమీలేదు

★ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్





**కోనరావుపేట జులై 4 (తెలంగాణ పత్రిక):** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సామాజిక వర్గానికి చేసింది ఏమీ లేదని, దేశానికి బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ప్రధానిగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మరిమడ్ల గ్రామంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన భవన నిర్మాణ,ప్రహరీ గోడ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్, ఇతర అధికారులు, నాయకులతో కలిసి బండి సంజయ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.పాఠశాల విద్యార్థుల వసతులు, సమస్యలు తెలుసుకునేందుకు హాస్టల్లో విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు బోధన విధానం ఎలా ఉన్నదన్నదానిపై విద్యార్థుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 70 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఒక బీసీ వ్యక్తిని కూడా ప్రధానినీ చేయలేకపోయిందనీ,బీజేపీ అటల్ బిహారీ వాజపేయిని ప్రధాని చేసిన తరువాత ఇప్పుడు నరేంద్ర మోదీ బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని దేశానికి ప్రధానిగా చేసిందని వ్యాఖ్యానించారు.ఇంతవరకూ ఎస్సీ వర్గానికి చెందిన రాంనాథ్ కోవింద్, ఎస్టీ వర్గానికి చెందిన ద్రౌపది ముర్ము, మైనారిటీ వర్గానికి చెందిన అబ్దుల్ కలాం లాంటి ప్రముఖులను రాష్ట్రపతులుగా చేసిన ఘనత బీజేపీదేనని తెలిపారు. బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు సమ న్యాయ భేరి అని మాట్లాడే అర్హత లేదని బండి సంజయ్ విమర్శించారు.రాష్ట్రంలోని 42 శాతం బీసీ ప్రజలు ఉన్నా కూడా, కేవలం ముగ్గురు బీసీ నేతలకే మంత్రి పదవులు ఇచ్చారాని ఆరోపించారు. కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్క గ్యారంటికి న్యాయం చేయడం లేదని,నిరుద్యోగ భృతి, రైతు భరోసాలో ఒక సంవత్సరం ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు.ఇటీవల ప్రకటించిన పంటల బోనస్ విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. 14 పంటలకు బోనస్ ఇస్తామని చెప్పారు, చివరికి మూడే పంటలకు మాత్రమే బోనస్ ఇచ్చారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం యూరియా సబ్సిడీగా రాష్ట్రానికి 13 లక్షల మెట్రిక్ టన్నులు అందజేస్తుండగా, అవసరం కేవలం 9 లక్షలే అని తెలిపారు. మిగతా 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఏమైంది అన్నది రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు లెక్కలు చెప్పాలన్నారు.గ్రామ పంచాయతీలకు నిధులు ఎక్కువగా మంజూరు చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రొడ్డవేణి గోపి, మాజీ అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ, రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్, అల్లాడి రమేష్, గోపాడి సురేందర్ రావు,మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ,గొట్టే రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు. జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా

**పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పిలుపుమేరకు కదిలిన నాయకులు**





**తెలంగాణ పత్రిక జులై 4 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహని ర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు మేరకు శుక్రవారం తిరుమలాయపాలెం మండలం నుండి స్టేడియంలో జరిగే గ్రామశాఖ అధ్యక్షులు నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ శ్రేణులతో బహిరంగ సభకు ముఖ్య అతిధిగా విచ్చేయుచున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొంటున్న సందర్భంగా శుక్రవారం పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పిలుపుమేరకు తిరుమలయపాలెం మండల నుండి కదిలిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ తాటికొండ కిరణ్ పొట్ల కిరణ్ మాజీ ఎంపిటిసి గోళ్ళ లింగయ్య పత్తి నాగేశ్వరరావు పోలేపొంగు భాస్కర్ షేక్ సపుద్దీన్ బత్తుల రమేష్ వెంకటేశ్వర్లు దొడ్డ గురవయ్య చామకూరి శ్రీనివాస్ కోటి చిమ్లా నాయక్ కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## సదాశివనగర్ మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన:పుష్పరాజ్




**ఎల్లారెడ్డి, జులై4(తెలంగాణ పత్రిక):** సదాశివనగర్ మండల నూతన ఎస్సైగా పుష్పరాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన ఇంతకుముందు రాజంపేట మండల ఎస్సై గా విధులు నిర్వహించారు.సదాశివనగర్ మండల ఎస్సైగా పని చేసిన రంజిత్ దేవునిపల్లి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై పుష్పరాజ్ మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు.సమస్యలు పరిష్కరిస్తూ. .మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

# ఘనంగా శంషాబాద్‌లో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకలు

★ **కురుమ సంఘం ఆధ్వర్యంలో మామిడిపల్లి జంగయ్య, మధుసూదన్, శీలం కృష్ణ, అనిల్ కుమార్, విజయ్ కుమార్, మహేందర్ నేతృత్వంలో ఘన నివాళులు**



**రంగారెడ్డి జిల్లా, జూలై 4 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ ప్రజల స్ఫూర్తిగా నిలిచిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు మామిడిపల్లి జంగయ్య నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలో సంఘానికి చెందిన ప్రముఖులు కర్రె మధుసూదన్, శీలం కృష్ణ, కడల అనిల్ కుమార్, విజయ్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.వారు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనంగా నిలిచి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు.తన ప్రాణాలతో ఉద్యమానికి ప్రాణం పోసిన వీరుడు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ"నిజాం నిరంకుశ పాలనను ఎదుర్కొంటూ తెలంగాణ ప్రజల స్వేచ్ఛకు బీజం వేసిన యోధుడు దొడ్డి కొమురయ్య" అని అన్నారు. ఆయన ధైర్యం, త్యాగం కొత్త తరాలకు మార్గదర్శకమని, అలాంటి పోరాట చరిత్రను యువతలో నాటాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి నిప్పురవ్వలా మారిన ఉద్యమానికి, కొమురయ్య తొలి కిరణమన్నారు.కొమురయ్య ఆశయాలను నెరవేర్చాలి "వాడివేడి పోరాటాల వెనుక ఉన్న ఆశయం సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం. కొమురయ్య ఆశయాలను నెరవేర్చాలంటే సామూహిక కృషి అవసరం" అని నాయకులు స్పష్టం చేశారు. ప్రతి గ్రామస్థాయి నుంచి ప్రజలు చైతన్యంతో ముందుకు రావాలని, చరిత్రను గుర్తుంచుకోవడమే నిజమైన గౌరవమని తెలిపారు.విశేషంగా స్పందించిన ప్రజలు, యువత ఈ కార్యక్రమంలో స్థానిక కురుమ సంఘ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరూ ఉదయం నుంచే చేరుకుని ఘనంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం సమూహ భోజనాన్ని కూడా ఏర్పాటు చేశారు. సంఘం చేపట్టిన కార్యక్రమం ప్రజల్లో చైతన్యాన్ని రేకెత్తించినట్టు చెబుతున్నారు.

## గుమ్మడం గ్రామ ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సీఎంకు లేఖ

★ **టెండర్ల పద్ధతిలో కాంట్రాక్టర్లు చేప పిల్లల ఇవ్వద్దు**

★ **మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘలకు నగదు రూపాయలు ఇవ్వండి**






**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 04:** పెబ్బేరు మండలం, గుమ్మడం గ్రామ ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులమైన మేము రాష్ట్ర ముఖ్యమంత్రిని వినవించడం చేప పిల్లల బదులు నగదు డబ్బులు ఇవ్వాలని, కోరుతూ అదే విదంగా మత్స్య సహకార సంఘాలకు టెండర్ల పద్ధతిలో కాంట్రాక్టర్లు మత్స్య సహకార సంఘాలకు చేప పిల్లలు, పంపిణి చేయాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి నిధులు కేటాయిస్తుంది. కాంట్రాక్టర్లు నాణ్యమైన చేప పిల్లలు ఉత్పత్తి చేయకుండా! నాసిరకం చేప పిల్లలను మా సంఘాలకు అంటగడుతున్నారు. అందువల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయి జీవనోపాధి కోల్పోతున్నాం. ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయలు, కోల్పోతున్నాము, కావున మా మత్స్యకారుల పై దయ ఉంచి మా మత్స్య సహకార సంఘం ఖాతాలో నగదు డబ్బులు జమ చేసినట్లయితే మేము నాణ్యమైన చేప పిల్లలను కొనుగోలు చేసి మా చెరువులలో వదులుకొని పెంచుకుంటాం, అందువల్ల మా జీవనోపాధి మెరుగు పడి మత్స్యకారులకు జీవనోపాధి పెరుగుతుంది. ఈ సీజన్లో మా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఖాతాలో నగదు డబ్బులు జమ చేయలి అన్ని ముఖ్యమంత్రిని విన్నవించుకుంటున్నాం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి మత్స్యకారులు లేఖ ద్వారా పంపిస్తున్నాము. ఈ కార్యక్రమంలో గుమ్మడం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, పి. కుర్మయ్య, సంఘం సభ్యులు, బి.మహేష్ , నరసింహ, బిసన్న, జి. శేఖర్, స్వామి, శ్రీనివాసులు, పి. గోవింద తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పనుల పరిశీలనలో మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్

★ శ్రీకృష్ణ, మాతృశ్రీ కాలనీల్లో మౌలిక వసతులపై దృష్టి

★ స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పర్యటన



**రాజేంద్ర నగర్, జూలై 04(తెలంగాణ పత్రిక):** బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్‌లోని శ్రీకృష్ణ కాలనీ మరియు మాతృశ్రీ కాలనీల్లో జరుగుతున్న డ్రైనేజ్ పనులను సోమవారం ఉదయం పరిశీలించారు బీఎంసీ ఫ్లోర్ లీడర్, మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్. మార్నింగ్ వాక్ సందర్భంగా కాలనీలో జరిగిన తనిఖీల్లో పలు సమస్యలను గుర్తించి అధికారులతో చర్చించారు.ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్య సమస్యలు, మురుగునీటి నిలిచిపోయే పరిస్థితులు, వర్షాకాలంలో కలుగుతున్న అసౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. కాలనీలో తక్షణ పరిష్కారానికి అవసరమైన డ్రైనేజ్ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ తనిఖీలో కాలనీవాసులు ఇంద్రకంటి శ్రీనివాస్, అమడపురం రాజు, రమేష్ బాబు, శేఖర్, రాఘవేందర్, రాజ్ కుమార్, నగేష్, దేవిడ్, కొండల్ రెడ్డి, రవీందర్ గౌడ్, చెన్నయ్య, బాలస్వామి, కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ముతియార్, చారి తదితరులు పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో మున్సిపాలిటీ పనుల్లో గుణనిల్వ లేకపోవడాన్ని వారు బయటపెట్టారు.కాలనీవాసులు మాట్లాడుతూ ం గతంలో పలు సార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతులు చేసినా సరైన స్పందన రాలేదని, కానీ అర్జున్ స్వయంగా వచ్చి పరిశీలించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. స్థానిక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని స్పందించినందుకు అర్జున్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదలకు ఇల్లు కట్టించడం ఆనందనీయం

★ **అర్హులను విడతల వారీగా ఎంపిక చేయాలని డిమాండ్**

★ **వెల్మకన్న భాజపా గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాజేందర్**



**నర్సాపూర్ ప్రతినిధి జూలై:04 ( తెలంగాణ దినపత్రిక ) కౌడిపల్లి మండలం :** వెల్మకన్న గ్రామం.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేదలను గుర్తించి ఇల్లు కట్టించడం ఆనందనీయమని భాజపా గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్మకన్న గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరు కానీ అర్హులైన లబ్ధిదారులకు కూడా త్వరితగతిన ఇంటి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు గంగాగౌడ్, బాలలింగం, అశోక్, రాజు, రవిసాగర్, భూషణం, రాములు, వెంకటయ్య, నాగయ్య, బావులు, జహంగీర్, యాదగిరి, రాజు, గోపి, మహేష్, నరేష్, కృష్ణ, ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం పనితీరు బేస్



**ఎల్లారెడ్డి, జులై4(తెలంగాణ పత్రిక):**సదాశివనగర్ మండల ఉత్నూర్ ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మార్టిగేజ్(ఎల్టీలోన్) రికవరీ వసూలో ఐదవ స్థానంలో నిలిచింది.కామారెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినందుకు సహకార సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రావును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామచందర్ రావు,సహకార సంఘం క్లర్క్ శివాజీరావు,శివ,రాజేందర్,వెంకట్ రావు,రాజశేఖర్,వినోద్,రాజు

## చలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం



**జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 04-07-2025 :**జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్న ఎల్బీ స్టేడియం లో జరిగే మహాసభకు జగిత్యాల నియోజకవర్గ గ్రామ,వార్డు స్తాయి నాయకులతో కలిసి అర్ టి సి బస్ లో బయలు దేరిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్..శాసన సభ్యులు అర్ టి సి బస్ లో గ్రామ వార్డు స్తాయి సభ్యులతో కలిసి ప్రయాణం తో ఉత్సాహం గా హైదరాబాద్ ఎల్బి స్టేడియం వైపు బస్సుల్లో తరలిన పార్టీ శ్రేణులు.

## మాజీ సర్పంచ్ తోట స్రవంతి అంతిమ యాత్రలో పాల్గొన్న రాజారపు ప్రభుదేవ్



**ధర్మసాగర్ జులై 4 (తెలంగాణ పత్రిక) :**ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట స్రవంతి అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం వారి అంత్యక్రియలు జరిగాయి . అంతక్రియలో రాజారపు ప్రతాప్ తనయుడు రాజారపు ప్రభుదేవ్ పాల్గొని పార్థివ దేహానికి పూలమా లవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారపు ప్రభుదేవా మాట్లా డుతూ ప్రతి నిత్యం గ్రామానికి గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఉండే తోట స్రవంతి అకాల మరణం తీరని లోటని అన్నారు. గ్రామ సర్పంచ్ గా పెద్దపెండ్యాల గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలియజేశారు. కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ యాదగిరి జానీ పాషా సృజన్ కుమార్ అభిలాష్ ప్రణయ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు



**(తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా:** వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. భూమి కోసం భుక్తి కోసం పోరాడిన నాయకుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల సిపిఎం నాయకులు గౌరీ, లచ్చయ్య, సాయిలు, మరియు సిపిఎం నాయకులు పాల్గొన్నారు

## రేగుంట పాఠశాలకు నీటి కొరత తీర్చిన ఆల్ యూత్ సభ్యులు



**మల్లాపూర్, జూలై 4 (తెలంగాణ పత్రిక) :**మండలంలోని రేగుంట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో కొంత కాలంగా నీటి వసతి లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుత న్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామా నికి చెందిన ఆల్ యూత్ అసోషియేషన్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గణవేని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో యూత్ సభ్యుల గ్రామస్థుల సమిష్టి సహకారంతో నూతన బోరు బావి మోటార్ కోనుగోలు చేసి పాఠశాలలకు శుక్రవారం అప్పగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో తమ సంఘం ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పనకు ఎల్లావేళాల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పవన్, రాజేష్, బషీర్, అశోక్, నరేష్, హబీబ్, ప్రకాష్, హెచ్ఎంలు రాజు, నర్సింగరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కోరుట్ల ఎస్.ఐ చిరంజీవి



**జగిత్యాల జిల్లా తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 04-07-2025:**కోరుట్ల ఎస్.ఐ గా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవి, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ లోనీ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ తనిఖీ





**నర్సాపూర్ ప్రతినిధి జూలై:04( తెలంగాణ దినపత్రిక ) :**మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ శుక్రవారం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు జూనియర్ కళాశాల, నర్సాపూర్ ను, తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయన తరగతి గదులు, హాస్టల్ డార్మిటరీలు, మరుగుదొడ్లు మరియు శుభ్రతను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ విద్యాసంస్థకు ఇంకా ఏవైనా వసతులు అవసరమున్నాయా? అని అడిగారు. దీనికి స్పందించిన పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నసీమా షేక్,విద్యార్థులకు మరింత మెరుగైన వసతుల కొరకు మరుగు దొడ్లు మరియు స్నాన గదులు అవసరం ఉన్నాయని తెలియజేశారు.దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ ,ఆర్.డి.ఓ.తో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భన అనంతరం కలెక్టర్ పాఠశాల మరియు కళాశాల పర్యావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యా, వసతి సేవలు ప్రశంసించదగినవని అభిప్రాయపడ్డారు.

## హైదరాబాద్ కు భారీగా తరలి వెళ్లిన దొబ్బల సౌజన్య కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**(తెలంగాణ పత్రిక జులై 4) హైదరాబాద్ :**ఈరోజు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సారథ్యం లో భాగంగా పట్టణ,మున్సిపల్ స్థాయి కాంగ్రెస్ నాయకులు, వార్డ్ నాయకులు,ముఖ్య కార్యకర్తల సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ జండా ఊపి బస్సును ప్రారంభించిన దొబ్బల సౌజన్య కార్యక్రమంలో దొబ్బల సౌజన్య గన్నోజు గోవిందమ్మ జక్కం స్వాతి ఊరుకొండ చంద్రిక ఇటికలలత దేవా దివ్య మున్సిపల్ కాంగ్రెస్ ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుంది

★ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులి
★ శివాజీ పరిశ్రమను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన
★ కార్యదర్శి శాఖల అధికారతో సమీక్ష నిర్వహణ







**సంగారెడ్డి జూలై 4 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి మాణిక్యం** :సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన గాయపడిన కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆయన పటాన్చెరువు మండలం పాశమైలారం పరశురాంకవాడలో శివాజీ పరిశ్రమను సందర్శించారు స్పెషల్ సెక్రటరీ రెవెన్యూ అండ్ డిశ్చార్జ్ మేనేజ్మెంట్ శాఖ, అరవింద్ కుమార్, పరసములు, కార్మిక శాఖ, స్పెషల్ సెక్రటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్.అగ్నిమాపక శాఖ అధికారులతో పరిశ్రమలో అగ్నిమాపక శాఖ, పొల్యూషన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది, పరిశ్రమల శాఖ సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు, పోలీసు రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష జరిపారు. ప్రమాదానికి దారి తీసిన కారణాలు పరిశ్రమల భద్రత పరిణామాలు సేఫ్టీ మెకానిజం నిర్వాణపై సంబంధిత శాఖలతో ఆయన సమీక్షించారు. పరిశ్రమలో రియాక్టర్లు డ్రాయర్లు, ఫైర్ ఫైట్స్ సిస్టం, ఉద్యోగుల రక్షణ మార్గాలు ఇతర భద్రత అంశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. పర్సనల్ లో భద్రత ప్రమాణాలపై పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామన్నారు. ప్రమాదంలో గాయాల పాలైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వివరాలు ముత్తుల వివరాలు గుత్తుల ఐడెంటిఫికేషన్ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులను కోసం ఇలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాయక కేంద్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సందర్శించారు. బాధత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా త్వరలో మృతుల కుటుంబాలకు క్షతగాత్రులకు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు.ఉంటుందని ఆందోళన చేయవలసిన అవసరం లేదన్నారు. సహాయ చర్యలు మరింత సమర్థవంతంగా సాగేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట వైద్యునికి భారతదేశం తరపున సౌత్ఆఫ్రికాకు మూడవసారి పిలుపు

★ ప్రొఫెసర్, డెంటిస్ట్ అరవింద్ కే మళ్ళీ పిలుపు...
★ డెంటిస్ట్ ఫైనల్ పరీక్షల నిర్వహణకు ఎక్స్టర్నల్ ఎగ్జామినర్గా ఆహ్వానం
★ సౌత్ఆఫ్రికాలోని మెడికల్ హెల్త్ సైన్స్ యూనివర్శిటీ ఆఫ్ రువాండా నుంచి అందిన లేఖ
★ ఈ నెల 7 నుంచి 12 వరకు జరగనున్న పరీక్షలు సిద్దిపేట బిడ్డ భారతదేశం తరపున పాల్గొనటాన్ని
★ అభినందించిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 04 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రొఫెసర్, ప్రముఖ తెలంగాణా డెంటల్ ఆసుపత్రి డాక్టర్ అరవింద్కుమార్ కు మూడవసారి అరుదైన గుర్తింపు లభించింది. సౌత్ఆఫ్రికాలోని స్కూల్ ఆఫ్ డెంటిస్ట్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ అండ్ హెల్త్ సైన్స్ యూనివర్శిటీ ఆఫ్ రువాండా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అబ్రహాంహెచ్ఎ మిటికె ఏండి, ఈమేరకు బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీకి సంబంధించిన ఫైనల్ పరీక్షలో ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ నిర్వహణకు ప్రొఫెసర్, డాక్టర్ అరవింద్కుమార్ కు లేఖ రూపంలో ఆహ్వానం పంపింది. ఆ ఆహ్వానంలో ఈ నెల 7 నుంచి 12 వరకు ఫైనల్ పరీక్షలు జరగనున్నట్లు తెలిపింది. అందుకుగానూ ప్రొఫెసర్, డాక్టర్ ఎ. అరవింద్కుమార్ ఎక్స్టర్నల్ ఎగ్జామినర్గా పాల్గొనడంతో పాటు పరీక్షలకు సంబంధించి క్లీనికల్, ల్యాబ్స్ నిర్వహణ, మూల్యాంకనం కూడా నిర్వహించనున్నారు. ఆరు రోజుల పాటు హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీ రువాండా డాక్టర్ అరవింద్కు వసతి, భోజనం సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నది. కాగా భారతదేశం తరపున నుంచి డాక్టర్ అరవింద్కుమార్ పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి హెల్త్ ఆండ్ సైన్స్ యూనివర్సిటీ రువాండాకు వెళ్లడం పట్ల సిద్దిపేట వైద్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా పలు పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు, పలు సేవా కార్యక్రమాల్లో డాక్టర్ అరవింద్ సేవలు అందించినట్లు వారు కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్కుమార్ మాట్లాడుతూ సౌత్ఆఫ్రికాలోని మెడికల్ హెల్త్ సైన్స్ యూనివర్శిటీ ఆఫ్ రువాండా డెంటిస్ట్ ఫైనల్ పరీక్షల్లో ఎక్స్టర్నల్ ఎగ్జామినర్గా ఆ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ఆహ్వానం పంపడం ఆనందంగా ఉందన్నారు. వరుసగా మూడోసారి తనకు గుర్తింపు రావడం ఈ ప్రాంత బిడ్డగా గర్విస్తున్నట్లు తెలిపారు.

సిద్దిపేట కీర్తి, ప్రతిష్ఠలు చాటుతున్న డాక్టర్ అరవింద్ కు అభినందనలు.. ( మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు)

సిద్దిపేట ప్రాంతానికి చెందిన డాక్టర్ అరవింద్ సౌత్ఆఫ్రికాలోని మెడికల్ హెల్త్ సైన్స్ యూనివర్శిటీ ఆఫ్ రువాండా డెంటిస్ట్ పరీక్షల నిర్వహణకు వరుసగా మూడవసారి ఆహ్వానం రావడం పట్ల ఆనందంగా ఉంది. సిద్దిపేట బిడ్డగా ఈ ప్రాంతం ఖ్యాతిని చాటుతున్నందుకు ఆయనను అభినందిస్తున్నా. పరీక్షల నిర్వహణతో పాటు మూల్యంకనం కూడా చేయడం చాలా అరుదుగా అవకాశం లభిస్తుంది. తెలంగాణ రాష్ట్రం కీర్తి గడించేలా ఆయన సేవలు మరిన్ని కొనసాగించాలని కోరుతున్నానని ఆకాంక్షించారు

# రాజంపేట మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన



**కామారెడ్డి,జులై 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ రాజంపేట మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఆరేపల్లి గ్రామంలో రైతులు ప్రవీణ్ మరియు దిలీప్ కుమార్ ల పంట భూములలో భూభారతి రెవిన్యూ సదస్సుల ద్వారా దరఖాస్తుల పరిష్కారానికి రెవిన్యూ సిబ్బంది క్షేత్రస్థాంయిలో నిర్వహిస్తున్న విచారణను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఆయా రైతుల భూవిస్తీర్ణంలో తేడాలను సరి చేసేందుకు సమీప భూముల రైతులను కూడా పిలిపించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూభారతి చట్టంలో ఉన్న ముఖ్యమైన అంశాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన అనేది ఒక ముఖ్యమైన అంశమని అన్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడే లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని రాజంపేట మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన 1642 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి భూభారతి చట్టం ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ జానకిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ జ్యోతి పాల్గొన్నారు.ఇందిరమ్మ గృహాలను నిర్మించుకునేందుకు ముందుగా ఐకెపి ద్వారా నిరుపేద లబ్ధిదారులకు రుణాలను ప్రభుత్వం కల్పిస్తుందని ఈ సౌకర్యాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. తలమడ్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ సందర్శించి లబ్ధిదారు బోయిన శ్యామల సుధాకర్ దంపతులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి ఇసుక, మొరం ఎక్కడినుండి తీసుకొస్తున్నారని, ఎంత విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ వరకు పని పూర్తి ఐనా ఇంకా ఎందుకు తొందరగా పిల్లర్స్, స్లాబ్ వేసుకోవడం లేదని అడిగారు. బేస్మెంట్ వరకు పూర్తయిన పనులకు సోమవారం డబ్బులు ఖాతాలో పడతాయని అన్నారు. వెంటనే పిల్లర్స్, స్లాబ్ పని ప్రారంభించాలని సూచించారు. ఈ గ్రామంలో మంజూరైన అన్ని ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగిందని అలాగే మండలంలో ముగ్గు పోయకుండా పెండింగ్ లో ఉన్న అన్ని ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని హౌసింగ్ ఏఈ రామును ఆదేశించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలకొరకు మండలంలో ఇసుక మరియు మొరం సమస్య లేకుండా చూడాలని తాసిల్దార్ జానకి, ఎంపీడీవో రఘురాం లను ఆదేశించారు. బేస్మెంట్ పూర్తయి చాలా రోజులైనా ఇంకా తర్వాత నిర్మాణాలు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని ప్రశ్నించి ఏమన్నా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా ఇంటి నిర్మాణానికి ముందుగా ఐకేపీ ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం రుణ సౌకర్యాన్ని కల్పించినందున ఈ అవకాశాన్ని ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ఉపయోగించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కామారెడ్డి ఆర్డీఓ జ్యోతి, హౌసింగ్ పిడి పాల్గొన్నారు.3జిల్లా కలెక్టర్ తలమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూల్లో ఆకస్మికంగా విజిట్ చేశారు. ముందుగా జడ్పీహెచ్ఎస్ లోని పదవ తరగతి గదిలో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారికి గణిత సమస్యలను పరిష్కరించేందుకు సూచనలు చేశారు. విద్యార్థులతోనే గణిత ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. తర్వాత 9వ తరగతి, 7వ తరగతి గదులలో విద్యార్థుల తో ఇంగ్లీష్ రీడింగ్ చేయించారు. ప్రభుత్వం ఉచితంగా యూనిఫామ్స్ ఇస్తున్నందున విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రతిరోజు యూనిఫామ్ వేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థిని ఉట్ల ఉషశ్రీ ఫిజిక్స్ లో చూపిన ప్రతిభకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సికింద్రాబాద్ రోటరీ క్లబ్ వారు అందజేసిన 30 రీడింగ్ టేబుల్స్ ప్రారంభించారు.

అనంతరం ప్రైమరీ స్కూల్ మరియు జడ్పీ స్కూల్ విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ప్లేటు పట్టి భోజనం వడ్డించుకుని వారితో నేలపై కూర్చుని ఆహారం భుజంచి రుచి చూశారు. ప్రైమరీ స్కూల్ కిచెన్ షెడ్ సరిగా లేకపోవడంతో 50వేల రూపాయలను మంజూరు చేస్తూ కిషన్ షెడ్ రిపేర్ చేయించుకోవాలని ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ ను ఆదేశించారు.

పాఠశాల పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీవో జ్యోతి, తాసిల్దార్ జానకి, మండల విద్యాధికారి పూర్ణచందర్, జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ బిక్షపతి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి అమరుడి వర్ధంతి ఘనంగా నిర్వహించిన కురుమ సంఘం

★ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మామిడిపల్లి జంగయ్య, కర్రె మధుసూదన్, శీలం కృష్ణ, కడల అనిల్ కుమార్




**శంషాబాద్, జూలై 4 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ త్యాగ గాథల స్ఫూర్తిగా నిలిచిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు మామిడిపల్లి జంగయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు కర్రె మధుసూదన్, శీలం కృష్ణ, కడల అనిల్ కుమార్, విజయ్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు."కొమురయ్య త్యాగాలు కొత్త తరానికి మార్గదర్శకం" మామిడిపల్లి జంగయ్య"నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి, తెలంగాణ ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి వీరుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన ఆశయాల సాధన దిశగా నేటి తరం కృషి చేయాలి," అని మండల అధ్యక్షుడు మామిడిపల్లి జంగయ్య అన్నారు."కొమురయ్య పోరాటం తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం" కర్రె మధుసూదన్"తెలంగాణ ఉద్యమ చరిత్రలో దొడ్డి కొమురయ్య స్థానాన్ని మరవలేం. ఆయన చేసిన త్యాగం వెలకట్టలేదని, కొత్త తరం యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని" కురుమ సంఘం నాయకుడు కర్రె మధుసూదన్ చెప్పారు."కొమురయ్య ఆశయాలే తెలంగాణ నిర్మాణానికి బలమైన పునాదులు" శీలం కృష్ణ"ప్రజల హక్కుల కోసం అణచివేతకు తలొగ్గకుండా పోరాడిన కొమురయ్య జీవితం, నేటి పాలకులకు ఆత్మపరిశీలనకు తావిస్తుంది," అని శీలం కృష్ణ అభిప్రాయపడ్డారు.స్థానిక ప్రజలు, యువత భారీగా హాజరు పౌరభోజనంతో ముగింపు,ఈ కార్యక్రమానికి స్థానికులు, యువత, కురుమ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం తరపున పౌరభోజనాన్ని ఏర్పాటు చేశారు.

# ఘన నివాళి అర్పించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ టౌన్, జూలై 4(తెలంగాణ పత్రిక)** :మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్లో ఘనంగా నివాళులర్పించారు. కమీషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, రోశయ్య సుదీర్ఘకాలం పాటు ప్రజాసేవలో నిమగ్నమై చేసిన దేశసేవ, పరిపాలనా పటిమ, నిష్కళంక రాజకీయ జీవితాన్ని కొనియాడారు. రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు ఆయన నిలయంగా నిలిచారని, ప్రజల పట్ల ఆయన సేవాతత్వం ప్రతి అధికారికి ప్రేరణగా నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏఆర్ భీంరావు, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సీపీఓ అధికారులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాగృతి పోలీస్ కళ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన ఎస్ ఐ రావుల రణధీర్





**నర్సంపేట జులై 04 తెలంగాణ పత్రిక** :జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంటల వరకు దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్నీబావి లోని మహాత్మ జ్యోతిభ ఫోలే పాఠశాలలో సైబర్ నేరాల అవేర్నెస్, గంజాయి( డ్రగ్స్), 100, డైల్ ఎస్ హెచ్ ఈ టీమ్స్, రోడ్డు ప్రమాదాలు జాగ్రత్తలు గుట్క మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్పు, బాల్య వివాహాలు, సీసీటీవీ కెమెరాలు, మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో, వృద్ధాప్యంలో తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని, అలాగే తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరిస్తూ, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి చెప్పినాము ఈ కార్యక్రమానికి దుగ్గొండి ఎస్ ఐ రణధీర్ , ఓ మల్లయ్య జ్యోతిభ ఫూలే ప్రిన్సిపాల్,కానిస్టేబుల్ ఆఫీసర్స్ దుగ్గొండి కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏ ఎస్ ఐ నాగమణి , సభ్యులు, హెచ్ సి ఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు,రత్నయ్య,ఎస్, శ్రీనివాస్,విక్రమ్ రాజు, నారాయణ, చిరంజీవి, 450 మంది స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 4:**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ శుక్రవారం మిర్యాలగూడ మండలంలో ఉన్న పలు సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలలను సందర్శించి రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను ప్రత్యక్షంగా సందర్శించి ఆయా పాఠశాలలు, కళాశాలలో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అంతేకాకుండా కావలసిన మౌలిక సదుపాయాల వివరాలను సేకరించారు.శ్రీనివాస్ నగర్, మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల,వాసవి కాలేజీలో గల సోషల్ వెల్ఫేర్ పాఠశాల పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాల పై 13 అంశాలు గల ప్రశ్నావళితో ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది.సొంత బిల్డింగు, టాయిలెట్స్ సౌకర్యం, విద్యార్థులు పడుకోవడానికి బెడ్స్, విద్యార్థుల సంఖ్య వారికి అందుతున్న మెనూ తదితర అంశాలపై ప్రిన్సిపల్స్ ని అడిగి తెలుసుకున్నారు వారి వెంట మండల విద్యాధికారి లావూరిబాలు, ప్రిన్సిపల్ ఉమాదేవి, కృష్ణా నాయక్ పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 4 (తెలంగాణ పత్రిక):** మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. లోకేశ్వరం ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాజుర గ్రామానికి చెందిన తోట దేవన్న(52) గత కొంతకాలంగా మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకుండా ఊరిలో తిరుగుతుండేవాడు. ఈ క్రమంలోనే మద్యం తాగడం మానివేయమని భార్య మరియు కుమారులు మందలించటంతో మనస్థాపం చెందిన దేవన్న గురువారం రాత్రి 2:30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఉన్నటువంటి గుర్తుతెలియని పురుగులమందు తాగటంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అంబులెన్స్ లో నిర్మల్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. దేవన్న పరిస్థితి విషమించటంతో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం సమయంలో మృతిచెందటం జరిగింది. మృతుని కుమారుడు తోట సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి లో పాల్గొన్న ఫోరం నాయకులు



**సంగారెడ్డి జూలై 4 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ. మాణిక్యం** :సంగారెడ్డిలో దొడ్డి కొమురయ్య వర్ధంతిలో నిజాం నిరంకుశ పాలన, మరియు భూస్వాములు, పెత్తందారుల అరాచకాలపై పోరాడి పేద ప్రజల పక్షం నిలిచిన దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, ప్రధాన కార్యదర్శి అమీదిపురం మహేష్ కుమార్, సహాయ కార్యదర్శి గడ్డం పాండు రంగం మహేష్ కుమార్ సాయి కార్యదర్శి శుక్రవారం పూలమాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు అందరు పాల్గొన్నారు. భూస్వామి వ్యవస్థను పారదోలడం దొడ్డి కొమురయ్య తోటి సాధ్యమని పెత్తందారుల వ్యవస్థను తీసేయడం దొడ్డి కొమురయ్య తోటే సాధ్యమైందని దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఫోరం సార్ బెటర్ వారు తెలిపారు. నిరంకుషా ప్రభుత్వ పాలనకు చెమర గీతం పాడిన దొడ్డి కొమురయ్యను మరవలేక పోతున్నామని ఆయన తెలిపారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# ఎరువులు, విత్తనాలు కొరత రాకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, కలితి విత్తనాలు అమ్మకం

- ఫెర్టిలైజర్స్ అధిక ధరలకు అమ్మే షాపులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు



**కామారెడ్డి ,జులై 4, తెలంగాణ పత్రిక జిల్లా :**శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఎరువులు విత్తనాల, సరఫరా, కల్తీ విత్తనాలు, మందుల అక్రమ అమ్మకం జరుగకుండా తీసుకోవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వానాకాలం పంట సీజన్ లో రైతులకు పంపిణీ చేసేందుకు ఇప్పటికే జిల్లాకు 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, దాంతో పాటుగా మరో 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో అందుబాటులో ఇప్పటికే ఉందని అన్నారు. ఇప్పటికీ జిల్లాలో 25 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలోని రైతులకు సొసైటీల ద్వారా అందించగా మరో 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉందని అయినా యూరియా కొరతతో రైతులకు ఇబ్బంది పడుతున్నారనే సమాచారం రైతులను గందరగోళానికి గురి చేస్తుందని వ్యవసాయ అధికారులు మండలాల వారీగా రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉన్న యూరియాను ఉపయోగించి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. యూరియా అందుబాటులో ఉన్నదని సమాచారం రైతులకు అందించాలని అన్నారు. అలాగే గత సంవత్సరం ఈ సమయంలో ఎంత యూరియా రైతులకు అందించాము. ఇప్పుడు ఎంత అందించాము ఇంకా ఎంత అవసరం ఉంటదో నివేదిక అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు తరచు ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసి పురుగుల మందులు మరియు విత్తనాలను అధిక ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిర్దేశిత ధరకంటే అధిక ధరలకు విక్రయించే షాపులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాకు నిర్దేశించిన 2500 ఎకరాలలో పామాయిల్ తోటల పెంపకానికి వేగంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మరియు ఉద్యానవన అధికారులను ఆదేశించారు. సంవత్సరం పొడవునా పంట దిగుబడి వస్తూ రైతులకు అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పై అవగాహన కల్పించి 5 ఎకరాలకు పైన భూమిని కలిగి ఉన్న రైతులను మోటివేట్ చేసి ప్రతి మండలానికి 200 ఎకరాలను టార్గెట్ గా నిర్దేశించుకుని ఆయిల్ ఫామ్ తోటల పెంపకం లక్ష్యాన్ని వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ విక్టర్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, ఏసీపి నర్సింహారెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి సిపిఐ శ్రేణులకు చాడ వెంకటరెడ్డి పిలుపు





**కరీంనగర్ టౌన్, జూలై4(తెలంగాణ పత్రిక) :**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ అధ్యక్షతన జరిగినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచు, ఎంపిటీసీ, జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని, ప్రజల మధ్య ఉండి పని చేసినప్పుడే గుర్తింపు ఉంటుందని, సిపిఐ నుండి ప్రజా ప్రతినిధులు ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగంలోపొందుపరిచినట్లుగా అందరికీ సంక్షేమ పథకాలు అందాలని, స్థానిక సంస్థలకు విధులు నిధులు చెందాలాంటే, క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులు ఉంటేనే గ్రామీణ,పట్టణ పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం మూలంగా అభివృద్ధి కుంటుపడిపోయిందని, కేంద్రం నుంచి వచ్చే నిధులు రావడంలేదని తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వెంకటరెడ్డి సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పరిపాలన కొనసాగిస్తూ ఆపరేషన్ కగార్ పేరుతో ఎంతోమంది అమాయకమైన ఆదివాసీలను, ప్రజల కోసం పనిచేసే మావోయిస్టులను హతమారుస్తుందని, మావోయిస్టులతో చర్చలు జరపాలని ఇప్పటికే అనేకసార్లు వారు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా క్రూరంగా వ్యవహరిస్తుందని, మేధావులను, ప్రశ్నించే గొంతులను నొక్కి పెడుతుందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలోపార్టీని,ప్రజాసంఘాలను, బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి జిల్లా పరిషత్ సభ్యుల వరకు అలాగే పట్టణ,నగర ప్రాంతాల్లో కౌన్సిలర్,కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేయాలని అందుకు తగిన కార్యాచరణ ఇప్పటినుండేరూపొందించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎంతోమంది నిరుపేదలు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వెంకటస్వామి కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి,కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, అందె స్వామి,గూడెం లక్ష్మి , కసిరెడ్డి సురేందర్ రెడ్డి,టేకుమల్ల సమ్మయ్య,బత్తుల బాబు,నాగెల్లి లక్ష్మారెడ్డి,పిట్టల సమ్మయ్య, కిన్నెర మల్లవ్వ తో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు

# విలేకరిపై బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు పై సీపీఎం పార్టీ జరిపిన అత్యాయత్నం

- ప్రశ్నించిన వారిని చంపించడమేనా సీపీఎం పార్టీ విధానమా బెదిరింపులకు భయపడే పార్టీ
- బీ ఎస్ పీ నాయకత్వం కాదు
- దాడికి పాల్పడిన వారరిపై చర్ల మండల పోలీసు శాఖ కఠినమైన చర్యలు తీసుకోవాలి
- బీఎస్పీ సీనియర్ నాయకులు కొండా చరణ్









**చర్ల జులై 4(తెలంగాణ పత్రిక) :**చర్ల మండల సీనియర్ జర్నలిస్టు సూర్య రిపోర్టర్ బొబ్బిళ్ళపాటి రవికిరణ్ పై బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు కొండా చరణ్, చెన్నం మోహన్ లపై, సీపీఎం పార్టీ నాయకులు చేసిన అత్యాయత్నంని ఖండించాలని బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు కొండా చరణ్ అన్నారు. సీపీఎం పార్టీ నాయకత్వంలో ప్రభుత్వ భూములు ఆక్రమించడం అమాయకులకు అమ్మడం చేస్తున్నారని ఈ విషయాన్ని బట్టబయలు చేసిన బహుజన సమాజ్ పార్టీ నాయకత్వంపై వార్త రాసిన సూర్య విలేకరి బొబ్బిలపాటి కిరణ్ పై శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు బహుజన సమాజ్ పార్టీ ఆఫీసుకి సీపీఎం పార్టీ నాయకత్వం 100 మందిని తీసుకొని వచ్చి చంపే ప్రయత్నం చేశారని, ఇది అత్యంత దారుణమైన చర్యని అన్నారు. ప్రశ్నిస్తే చంపడమేనా సీపీఎం పార్టీ నీతి సిద్ధాంతం అని ప్రశ్నించారు. తప్పు మీరు చేసి నిజాలు రాసిన విలేకరులని, ప్రశ్నించిన ఇతర పార్టీ నాయకులను చంపేస్తారా అంటూ నిలదీశారు. గుడి భూములు కబ్జా చేయటం, గుట్ట భూములు కబ్జా చేయటం మండలంలోని ప్రభుత్వ భూములు కబ్జా చేసుకొని మీ నాయకులు సొమ్ము చేసుకోవటమేనా మీ పార్టీ మీకు నేర్పిస్తున్న సిద్ధాంతం అని మండిపడ్డారు. మహిళలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడమేనా మీ విప్లవ రాజకీయాలంటే అని ప్రశ్నించారు. పేదలకు దక్కవలసినటువంటి ప్రభుత్వ భూమిని సిపిఎం పార్టీ నాయకులు, పట్టాలు లేని వాళ్ళు కూడా పంచుకోటమేనా మీరు ప్రజలకు చేసే న్యాయమన్నారు. అమాయక ప్రజల్ని రెచ్చగొట్టి ఉసుగొల్పి మర్డర్ కేసుల్లో ఇరికించటమేనా మీ పని అని అన్నారు. బీఎస్పీ సిపిఐ పార్టీలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని నాడు సీపీఎం వాళ్ళు పత్రిక ప్రకటనలు ఇచ్చారు. నేడు అదే భూమిలో సిపిఐ బీఎస్పీ పార్టీ చెప్పింది నిజమని రెవిన్యూ వాళ్లు ఆ భూమిలో హెచ్చరిక బోర్డులు పెట్టారు. ఇప్పుడు సిపిఐ బిఎస్పీ చెప్పింది నిజమా లేక సిపిఎం పార్టీ నాయకులైన మీరు చెప్పింది నిజమా అని ప్రశ్నించారు. కల్లబొల్లి కబుర్లు చెబుతూ అమాయక ప్రజల్ని మోసం చేయొచ్చు గాని చట్టాన్ని మోసం చేయలేరని అన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసామని అత్య చేయడానికి పార్టీ ఆఫీసులోకి చొరబడి ప్రయత్నించిన ప్రతి ఒక్కరిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని పోలీసు వారిని విన్నవించారు. లేనియెడల న్యాయ పోరాటానికి రాజ్యాంగబద్ధంగా ఎంత దూరమైనా వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు గోగికార్ లక్ష్మణ్, సామల ప్రవీణ్, చెన్నం మోహన్, గుర్రాల విజయ్ కుమార్, పర్షిక త్రిమూర్తులు, కొండా కౌశిక్, ములకల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే శంకుస్థాపన ల కొత్త డ్రామా

- పోడు వ్యవసాయం చేసుకుంటున్నా గిరిజన ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాదారులకు కరెంటు కనెక్షన్ ఇవ్వాలిలి
- మండలం లో 14 బీటీ రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయించాలిలి
- కొండ లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ రిసార్ట్స్ సెంటర్ పనులను వెంటనే ప్రారంభించాలి
- ఒక్క రోడ్డు నిధులు ల్యాప్స్ అయినా భాద్యత ఎమ్మెల్యేదే
- గ్రామాలలో మహిళా సంఘాల భవనాల నిర్మాణ పనులను ప్రారంభించాలి
- గ్రామాల్లో బీటీ రోడ్ల పనులు ప్రారంభం అయ్యే వరకు గ్రామ ప్రజలకు మద్దతుగా ఉంటాం
- విలేకర్ల సమావేశంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా. బానోతు సారంగపాని



**నల్లబెల్లి జులై 04 తెలంగాణ పత్రిక :**నల్లబెల్లిలో బిఆర్ ఎస్ బిఆర్ ఎస్ మండల పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా. బి. సారంగ పాణి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో గత ప్రభుత్వ హయాం లో 14 బీటి రోడ్లు మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి ఆయా కాంట్రాక్టర్లను పిలిచి ఆ పనులు పూర్తి అయ్యే విధంగా చూడవలసిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే దని తెలియ జేశారు,అదేవిధంగా కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ పనులను ప్రారంభించి మండల ప్రజలకు అందుబాటులోకి రిసెర్చ్ సెంటర్ సేవలను తీసుకురావాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే మీద ఉందని గుర్తు చేశారు, అదేవిధంగా ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు భవనాలను మంజూరు చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీసుకొచ్చిన మహిళా భవనాల పనులకు వెంటనే శంకుస్థాపనలు చేయాలని టి
బిఆర్ఎస్ మండల పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము,
గత ప్రభుత్వంలో గిరిజన పోడు రైతులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు ఇచ్చి ఏడు కోట్ల 20 లక్షల రూపాయలు వారి కరెంటు శాంక్షన్ తీసుకొచ్చిన నిధులను వెంటనే సద్వినియోగం చేసుకొని గిరిజన రైతులకు కరెంటు సదుపాయం కల్పించవలసిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే మీద ఉందనేది గుర్తు చేశారు,నల్లబెల్లి మండల హెడ్ క్వార్టర్ కు డివైడర్ తో పాటు సెంట్రల్ లైటింగ్ పనులకు మంజూరు తీసుకొచ్చిన తర్వాత ఇప్పటివరకు ఆ పనులను ప్రారంభించక పోవడం దురదృష్టకరమని తెలియజేశారు, ఈ సమావేశంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ , మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ , క్లస్టర్ ఇంచార్జీలు ఇంగ్లీ శివాజీ , మామిళ్ల మోహన్ రెడ్డి ,
నాన్న బోయిన రాజారాం యాదవ్ ,ఊరటి అమరేందర్ పాండవుల రాంబాబు , భూస సదయ్య ,నాగెల్లి శ్రీనివాస్ , గందు శ్రీధర్ , పోడేటి ప్రకాష్ , వెనక తల్ల రవీందర్ పత్రిక సమావేశంలో పాల్గొన్నారు..

# ప్రభుత్వ విద్యార్థుల మానసిక ఆందోళనల గురించి అధ్యాపకుల శిక్షణ కార్యక్రమం



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 04:** వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు. విద్యార్థుల కౌన్సిలర్ గా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అపాయింట్ అయిన అధ్యాపకులకు, తేదీ 3 జూలై 2025 నుండి, 4 జులై 2025 వరకు, అధ్యాపకులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ కళాశాల చదివే విద్యార్థుల మానసిక ఆందోళనలు భయము ఒత్తిడి సూసైడ్, చట్టాల పై అవగాహన గురించి శిక్షణ కార్యక్రమం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల భవనం హైదరాబాదులో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో మొదటి రోజు కన్హ శాంతి వనం రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల మానసిక ఆందోళన, భయము, తొలగించటానికి హార్ట్ ఫుల్ నెస్ ఎక్స్పీరియన్స్ లైఫ్ ప్రోటీన్షియల్ వారి ఆధ్వర్యంలో మొదటి రోజు వివరించారు. రెండవ రోజు హ్యూమన్ ట్రాఫికింగ్ పై డ్రగ్ మాఫియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.కృష్ణయ్య, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటకృష్ణ, ప్రవీణ్ కుమార్, బీరయ్య, యాదగిరి, వెంకటేష్ కురుమూర్తి, సునీల్ కుమార్, కల్పన, సువర్ణ, సాజిదా బేగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ బహిరంగ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**కోనరావుపేట జులై 4 (తెలంగాణ పత్రిక):** జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి నేతలతో ఎల్బీ స్టేడియంలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఇట్టి సభకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్థాయి నేతలను ఉద్దేశించి మాట్లాడనున్నారని పాష తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య డైరెక్టర్లు అజీమ్ పాషా, అప్పాల నాగభూషణం, మందాల లింబయ్య, ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,నాయకులు నాలుక సత్యం,కర్రోళ్ళ భాస్కర్, పెంతల శ్రీనివాస్, బందేల సదానందం ,పల్లె రవీందర్ రెడ్డి,వంగపల్లి దేవరాజు,శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడిగా పిడమర్తి గాంధీ





**కోదాడ : జూలై 04 (తెలంగాణ పత్రిక) :**కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ ఏబీఎన్ పిడమర్తి గాంధీ ఎన్నికయ్యారు. పట్టణంలోని వాగ్దేవి కళాశాలలో శుక్రవారం మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గాంధీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఏబీఎన్ గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సహకరించిన మీడియా పెద్దలకు కృతజ్ఞతలు తెలియపరిచారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి వద్దకు చేర్చి పరిష్కారం అయ్యేలా చొరవ చూపిస్తానని అన్నారు. అందరిని సమన్వయ పరిచి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. రిపోర్టర్లు పూర్ణచందర్రావు, కుడుముల సైదులు, చింతలపాటి సురేష్, వెంకటనారాయణ, గంధం రాము, తోటపల్లి నాగరాజు, శ్రీకాంత్, లక్ష్మణ్, మధు, గోపాలకృష్ణ, చంద్రశేఖర్, పడిశాల నాగరాజు, మార్కాపుడి సంపత్, వాసు, నజీర్, సత్యరాజు, రామారావు, సునీల్, బుచ్చి రాములు, సతీష్, వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన

**– లబ్ధిదారుల ఇంటికే నేరుగా సీఎంఅర్ఎఫ్ చెక్కులు**

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 04) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో ఈరోజు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు సీఎంఅర్ఎఫ్ చెక్కు లబ్ధిదారులైన కళ్యాణం భారతమ్మ, కుటుంబ సభ్యులకు నలభై ఐదు వేల రూపాయల (45000) చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఒంటెల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి, సంధి శ్రీనివాస్ రెడ్డి, కొంకటి మధుకర్, ఒంటెల లక్ష్మరెడ్డి,గోపు బాపు రెడ్డి, లక్ష్మన్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు



**కోరుట్ల,తెలంగాణ పత్రిక ప్రతినిధి జూలై4 :**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జన్మదిన సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని ఏసుకొని గుట్ట లో గల ప్రభుత్వ పాథమిక పాఠశాలలోనీ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి , పాఠశాలలో చదివినటువంటి విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు... ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ మరియు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సింగరావు నిండు నూరేళ్ళు ఆరోగ్యం, ఆనందం, ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని,వారు చేసే సేవా పయనం మరింత ప్రజల గుండెల్లో నిలిచిపోవాలని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతూ, అత్యున్నత హోదా పొందాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ, మండల యూత్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు అక్షయ్ , ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు

## సమాజ సంస్కారానికే పురాణాలు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరిశర్మ




**కోరుట్ల తెలంగాణ పత్రిక ప్రతినిధి, జూలై 4 :**వేదవ్యాస మహర్షి జాతికి అందించిన అష్టాదశ పురాణాలన్నీ సమాజ సంస్కారం కోసమేనని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన అష్టాదశ మహా పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా 3వ కార్యక్రమం 'శ్రీ నారద మహా పురాణం' శుక్రవారం కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో ప్రారంభమైంది. సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, నిర్వహణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్ మొదట గురువందన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సమితి సాంస్కృతిక కార్యదర్శి పిన్నంశెట్టి భానుమూర్తి స్వాగతోపన్యాసం చేశారు. ప్రవచనంలో భాగంగా వ్యాసుల వారు రచించిన అష్టాదశ మహా పురాణాలు మానవ శరీరంలోని అంగాలతో సమానమని మహేశ్వర శర్మ వివరించారు. నారదుల వారి కోసం చెప్పబడింది నారద పురాణమని, నవవిధ భక్తులు, భక్తుల యొక్క గుణగణాలు ఈ నారద పురాణంలో చెప్పడం జరిగిందన్నారు. భారత దేశం గొప్పతనాన్ని, సనాతన ధర్మ ప్రభావాన్ని, గృహస్థాశ్రమ సంప్రదాయాల్ని నారద పురాణంలో వ్యాస భగవానులు చక్కగా వివరించారని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వొటారి చిన్న రాజన్న, శక్కరి వెంకటేశ్వర్, భోగ శ్రీధర్, రుద్ర సుధాకర్, వొడ్నాల రామారావు, వనపర్తి చంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

- ఎం సిపిఐ (యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్



**పెద్ద గూడూరు/ కొత్తగూడా/ గంగారం:- జులై 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా,జులై 9న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, ఈరోజు గూడూరు మండల కేంద్రంలో, ఎం సి పి ఐ (యు ), సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ, పార్టీల సమావేశం అయ్యారు. ముందుగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు పాషా మైలారం షిగాచి పరిశ్రమల్లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన కార్మికుల మృతికి, రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎం సిపిఐ (యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నూకల ఉపేందర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 వేలు ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికులకు భద్రత కల్పించాలని, తదితర డిమాండ్లను అమలు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మెకు కమ్యూనిస్టు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని, తప్పనిసరిగా జులై నెల 9న జరిగే నిరసన కార్యక్రమాల్లో గూడూరు మండల కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలు, రైతులు, కూలీలు గ్రామ పంచాయతీ కార్మికులు, అమాలి కార్మికులు, అంగన్వాడి ఆశా వర్కర్ తదితర రంగాల కార్మికులు,
ప్రజలు సమ్మెలో పాల్గొని, సమ్మెను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ( యు) సిపిఎంఎల్ మాస్ లైన్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఈసం రామయ్య, గుండగాని సత్తయ్య, కటకం బుచ్చిరామయ్య, ఎర్రబెల్లి రాజు, పెద్దకాసు కొమరుమల్లు, వీరెల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జోగు రామన్న జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్



**జాధవ్ తెలంగాణ పత్రిక తేదీ 4/7/2025 శుక్రవారం జులై జిల్లా అదిలాబాద్ వార్త :**గౌరవ మాజీ మంత్రి వర్యులు, ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ జోగు రామన్న జన్మదిన సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్ టి యు భవన్లో నిర్వహించిన జన్మదిన వేడుకలకు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ బోథ్ నియోజకవర్గ నాయకులతో కలిసి భారీ కాన్వాయ్ తో హాజరయ్యారు. ఈ సందర్భంగా జోగు రామన్న కి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన అభిమానులకు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సర్టిఫికేట్లను అందజేశారు. జోగు రామన్న ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రజా సేవలో నిమగ్నమవ్వాలని కోరుకున్నారు. రానున్న స్థానిక సంస్థలు మనవేనని ఆదిలాబాద్ జిల్లా నుంచి కేసీఆర్ గకి కానుకగా స్థానిక సంస్థల నాయకత్వాన్ని అందిద్దామని అన్నారు. వీరి వెంట బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సిలబస్ గా పెద్దింటి ఉద్యమనవల




**సిరిసిల్ల టౌన్ జూలై 4 (తెలంగాణ పత్రిక) :**రాష్ట్రంలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల్లో ఎమ్మే రెండవ సంవత్సరం విద్యార్థులకు పాఠ్యాంశముగా ప్రముఖ రచయిత పెద్దింటి అశోక్ కుమార్ రాసిన లాంగ్ మార్చ్ నవల ఎంపికయింది. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో రాసిన ఈ లాంగ్ మార్చ్ నవలను అధ్యయనం చేయనున్నారు. ఇప్పటికే ఈ నవల ఉస్మానియా యూనివర్సిటీలో సిలబస్ గా ఉంది. దీనితోపాటు నల్గొండలోని నాగార్జున కళాశాల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం మానవ సంబంధాలపై పెద్దింటి రాసిన ప్రముఖ నవల జిగిరి పాఠ్యాంశంగా పెడుతున్నారు. ఈ నవల 12 భాషల్లోకి అనువాదమై వివిధ కళాశాలల్లో సిలబస్ గా ఉంది. ఈ రెండు నవలలు త్వరలో సినిమాలుగా రానున్నాయి. తెలంగాణ మట్టి జీవితాలను కథలుగా నవలలుగా నాటకాలుగా సినిమాలుగా ఆవిష్కరిస్తున్న పెద్దింటి అశోక్ కుమార్ సిరిసిల్ల పట్టణంలో రాజీవ్ నగర్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు

## జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద 50 వాహనాల సీజ్ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 4:**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి రఘు చందర్ సూచనల మేరకు జగిత్యాల పట్టణంలో నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద 50 వాహనాలను సీజ్ చేస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, నూతన నెంబర్ ప్లేట్లనే బిగిస్తూ,ఇకముందు నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ పేర్కొన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి

- మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి



**శివంపేట/తెలంగాణ పత్రిక 04 :** ఈరోజు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సీఐటీయూ శివ్వంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే వారి యొక్క అకౌంట్ లో వేయాలని శివ్వంపేట ఎంపీడీఓ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికులు గత మూడు నెలల నుండి పెండింగ్ వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు అమలుచేయలేదు గ్రామపంచాయతీ కార్మికుల ఖాతాల్లో ప్రభుత్వం ఒకటవ తేదీ వారి అకౌంట్ లో వేతనాలు వేస్తామని కార్మికులకు అనేకసార్లు ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది కానీ వారి ఖాతాల్లో ఇప్పటివరకు నయా పైసా కూడా ఇవ్వలేదు ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులచే అనేక పనులు మల్టీపర్పస్ విధానం తీసుకొచ్చిన తర్వాత గ్రామాలలో అనేక పనులు చేయిస్తూ ఉంటుంది తప్ప వారి ఖాతాలో డబ్బులు జమ చేసే దాంట్లో విఫలమైందని ఆయన అన్నారు. కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాల తక్షణమే వారి ఖాతాల్లో జమ చేస్తామని ఎంపీడీఓ ,ఎంపీఓ గార్లు హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వీరి యొక్క న్యాయమైన డిమాండ్లు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి జీవో నెంబర్ 51 సవరించి జివో ను అమలు చేయాలి వీరి యొక్క డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి శంకర్, బిక్షపతి ,స్వామి, చంద్రయ్య, శ్రీకాంత్, ఆగమయ్య, నర్సింలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ పోలీస్ డ్యూటీమీట్ లో పథకాలు సాధించిన వనపర్తి జిల్లా పోలీసులు

- అభినందించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్
- జోగులాంబ జోనల్ పరిధిలో జరిగిన పోలీస్ డ్యూటీమీట్'లో
- వనపర్తి జిల్లాకు 4 బంగారు, 4 రజత 5 కాంస్య మొత్తం 13 పతకాలు సాధించారు




**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జూలై 04:** నాగర్ కర్నూల్ జిల్లాలో రెండు రోజులు నిర్వహించిన జోగులాంబ జోన్ – 7 జోనల్ పోలీసు డ్యూటీ మీట్లో వనపర్తి జిల్లా నుండి పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందికి జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ పథకాల అందజేసి అభినందించారు. అదే విధంగా వచ్చే నెలలో రాష్ట్రస్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొని మరిన్ని పథకాలు జోగులాంబ జోన్ -7కు తమతమ జిల్లాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. వనపర్తి సీఐ,కృష్ణయ్య ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో బంగారు పతకం, ఫింగర్ ప్రింట్స్ విభాగంలో రజత పతకం సాధించారు. వనపర్తి షీ టీం ఎస్సై, అంజద్ ఫోటోగ్రఫీ విభాగంలో బంగారు పతకము, హ్యాండ్లింగ్ లిఫ్టింగ్ ప్యాకింగ్ విభాగంలో రజత పథకం సాధించారు. గోపాల్ పేట్ ఎస్సై, నరేష్ సైంటిఫిక్ ఇన్వెసిగేషన్ విభాగంలో రజిత సాదించారు. చిన్నంబావి ఎస్సై జగన్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ క్రిమినల్స్



విభాగంలో వనపర్తి రూరల్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, క్రైమ్ సీన్ అబ్జర్వేషన్ విభాగంలో బంగారు పతకం. సైంటిఫిక్ ఇన్వెసిగేషన్ విభాగంలో పథకం సాదించారు. వనపర్తి టౌన్ కానిస్టేబుల్ రాజశేఖర్ కు సైంటిఫిక్ ఇన్వెసిగేషన్ విభాగంలో బంగారు పతకం, క్రైమ్ సీన్ అబ్జర్వేషన్ విభాగంలో రజత పథకం సాధించారు. పురేందర్ గౌడ్, రమేష్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, బాంబు డిస్పోజల్ టీం విభాగంలో కాంస్య పథకం సాధించారు. రవీందర్, గంగాధరు ఏ ఆర్ కానిస్టేబుల్స్ యాక్సిస్ కంట్రోల్ విభాగంలో కాంస్య పథకం సాధించారు. శేఖర్ ఏఆర్ కానిస్టేబుల్ డాగ్ స్క్వాడ్ విభాగంలో కాంస్య పథకం సాధించారు. జోనల్ పోలీసు డ్యూటీ మీట్ లో పథకాలు సాధించిన పోలీసు అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అభినందించి రాష్ట్రస్థాయిలో వరంగల్లో నిర్వహించే పోలీసు డ్యూటీ మీట్ లో పాల్గొని మరిన్ని పథకాలు సాధించి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ అన్నారు.

## ఓటరు జాబితాలో బిఎల్ఓల పాత్ర ఎంతో ముఖ్యం

- జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 04 (తెలంగాణ పత్రిక):**ఓటరు జాబితాలో నమోదు ప్రక్రియలో బిఎల్ఓల పాత్ర ఎంతో ముఖ్యమని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నారాయణరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల బూత్ అధికారుల జాతీయ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాను పొందుపరచడంలో బిఎల్ఓల పాత్ర చాలా ఉంటదని అన్నారు. ఓటర్ల వివరాలను సేకరించేటప్పుడు ఓటర్ పేరు, లింగం, వయస్సు, తండ్రి పేరు, ఇంటి చిరునామా తదితర వివరాలను జాగ్రత్తగా సేకరించి నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఓటరు జాబితాలో సవరణకు మార్పు, చేర్పుల వివరాలను జాగ్రత్తగా సేకరించి పొందుపరచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమ ంలో మాస్టర్ ట్రైనీ అధికారులు చెప్పే అంశాలను పూర్తిగా అర్థం చేసుకోవాలని బిఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట తహ శీల్దారు మాధవి, మాస్టర్ ట్రైనీలు, మండల ంలోని బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ కు చైనా హెచ్చరిక



**చైనా:**టిబెట్ ఆధ్యాత్మిక నాయకుడు దలైలామా వారసత్వం ఇప్పుడు భారత్, చైనాల మధ్య మరోసారి తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. దలైలామా వారసుడి ఎంపిక హక్కు పూర్తిగా ఆయనకే లేదా ఆయన ఆధ్యాత్మిక సంస్థకే ఉందని భారత్ ఇటీవల స్పష్టమైన ప్రకటన చేయడంతో చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత్ ఈ విషయంలో జోక్యం చేసుకోకూడదని బీజింగ్ పరోక్షంగా హెచ్చరించింది.-చైనా వ్యూహం: దలైలామా వారసత్వంపై పట్టు కోల్పోకూడదుగత కొన్ని దశాబ్దాలుగా టిబెట్పై తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే క్రమంలో దలైలామా వారసత్వంపై తన నియంత్రణ ఉండాలని చైనా మొండిగా వాదిస్తోంది. ఇది కేవలం ఆధ్యాత్మిక అంశం కాకుండా, భూభాగ అధికారం, సాంస్కృతిక రాజకీయాలతో ముడిపడి ఉంది. చైనా విదేశాంగ శాఖ చేసిన తాజా వ్యాఖ్యలు "దలైలామా వారసుడిని ఆమోదించే హక్కు చైనాకే ఉందని" ఈ విషయాన్ని మరింత స్పష్టం చేస్తున్నాయి.

## కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- బీజేపీ కుట్రలకు ప్రజాస్వామ్యమే బలైపోతుంది తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి
- ఎల్బీ స్టేడియం సభ కోసం షాద్‌నగర్ కాంగ్రెస్ నేతృత్వంలో భారీ కన్వాయ్
- 600 వాహనాలు 3000 మంది కార్యకర్తలతో శక్తి ప్రదర్శన






**షాద్‌నగర్, జూలై 1 (తెలంగాణ పత్రిక):**ఈ దేశంలో సామాజిక న్యాయం జరగాలంటే, అట్టడుగు వర్గాలకు వాస్తవికంగా సంక్షేమ ఫలాలు అందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నేపథ్యంలో షాద్‌నగర్ నియోజకవర్గం నుండి 600 వాహనాల్లో 3000 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ భారీ కన్వాయ్‌తో తరలి వెళ్లింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని రూపుమాపే కుట్రలో భాగంగా దేశవ్యాప్తంగా జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను నిర్వహించాం. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను తొలగించే ప్రమాదం ఉంది. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడాలంటే బీజేపీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది," అని ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం బీజేపీ పాలనలో దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళలు భద్రత లేకుండా జీవిస్తున్నారు. బీజేపీ చేతుల్లో ప్రజాస్వామ్యం కలవరపడుతోంది. ప్రజలకు వాస్తవాలు చెప్పి చైతన్యవంతం చేయడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా తీసుకుంది. ఈ ఎల్బీ స్టేడియం సభ ప్రజల్లో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది," అని విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. "నియోజకవర్గం మొత్తం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రద్ధగా, సమన్వయంతో కార్యకర్తలను తరలించటం గర్వకారణమని" పేర్కొన్నారు. ఈ భారీ కన్వాయ్‌లో షాద్‌నగర్ నియోజకవర్గంలోని 6 మండలాలు, 2 మున్సిపాలిటీల నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, మహిళా విభాగాలు, ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. ప్రతి వాహనాన్ని ప్రత్యేకంగా నిర్వహించి సభకు చక్కటి సమీకరణను సిద్ధం చేసిన విధానం పార్టీ శక్తిని చాటిచెప్పింది. ఎల్బీ స్టేడియం సభలో పాల్గొనడం ద్వారా దేశవ్యాప్తంగా సామాజిక న్యాయానికి మద్దతుగా కాంగ్రెస్ పునరుజ్జీవనానికి ఇది నాంది అవుతుందన్న ఆశాభావం నేతలలో కనిపించింది. సభ విజయవంతం కోసం కృషి చేసిన మీడియా ప్రతినిధులకు, కార్యకర్తలకు, నాయకత్వానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అటవీ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా :- ప్రతినిధి జులై 4 తెలంగాణ పత్రిక :** జిల్లాలోని మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాల ప్రజలకు రవాణా, మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అటవీ, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. మొత్తం 16 రహదారి ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించగా, అందులో 9 ప్రాజెక్టులకు అటవీ అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన 7 ప్రాజెక్టుల విషయంపై డాక్యుమెంటేషన్, నివేదికలు పూర్తి చేయాల్సిన కారణంగా పరిశీలనను వాయిదా వేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ చట్టాలను పాటిస్తూ గ్రామాల మధ్య రహదారి కనెక్టివిటీ, విద్యుత్, ఆరోగ్య సేవలు వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రాజెక్టులు చేపట్టే ముందు పరివేశ్ పోర్టల్ ద్వారా అటవీ అనుమతులకు సంబంధిత శకలాలు దరఖాస్తు చేయాలని, అవసరమైన మ్యాపులు, డీపీఆర్‌లు సమగ్రంగా సమర్పించాలని సూచించారు. అలాగే కడెం మండలం మైసంపెట్ గ్రామాన్ని పునరావాస గ్రామంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి మని ప్యాకేజ్, అటవీ హక్కుల చట్టం కింద సాగు భూములకు పట్టాలు అందించే ప్రక్రియను ప్రారంభించామని పేర్కొన్నారు. పునరావాస గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అటవీ అధికారులు నాగిని భాను, రేవంత్ చంద్ర, ఆర్డీవో రత్న కల్యాణి, ఆర్ అండ్ బీ ఈఈ నర్సయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ సాలియ నాయక్, గిరిజన సంక్షేమ అధికారి అంబాజి, ఏడీ ఎస్ఎల్ఆర్ సుదర్శన్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.